

సూర్య నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

శుక్రవారం 13-03-2026 పేజీలు: 8




- ముగింపు వేళ బిల్లుల వేటలో ప్రజాప్రతినిధులు - నేడు ఆఖరి స్టాండింగ్ కమిటీ సమావేశంలో - అజెండాలో 193 అంశాలు.. ఇందులో 150 బిల్లులవే..

# జీవీఎంసీలో చివరి దందా!



6వ పేజీలో

# ప్రజల ప్రాణ రక్షణే ప్రభుత్వ లక్ష్యం..

2 లో



● బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి ● పోలీసు,రవాణాశాఖ సమన్వయంతో చర్యలు ● జాతీయ సగటుతో పోలిస్తే ఏపీ మెరుగుపడాలి ● మహిళలపై నేరాల్లో జీరో టాలరెన్స్ ● గృహహింస కేసుల్లోనూ కఠిన చర్యలు తీసుకోవాలి ● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం...

3వ పేజీలో

➤ అక్రమ గ్యాస్ నిల్వలపై అధికారుల దాడులు ➤ తనిఖీల్లో 34 ఎల్‌పీజీ సిలిండర్లు స్వాధీనం ➤ గ్యాస్ దందాపై కఠిన చర్యలు ప్రారంభం ➤ బ్లాక్ మార్కెట్‌కు అడ్డుకట్ట, రంగంలోకి అధికారులు ➤ అధిక రేట్లకు అమ్మితే కఠిన చర్యలు.. జిల్లా కలెక్టర్

# గ్రేటర్‌లో అధికారుల పాలన షురూ!

- జీవీఎంసీలో ముగియనున్న పాలకవర్గ కాలం - ఇక ప్రత్యేక అధికారి చేతికి విశాఖ పగ్గాలు - ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్‌కు బాధ్యతలు - అధికారులదే పెత్తనం - అభివృద్ధిపై ప్రభావం.. సవాళ్లు



2వ పేజీలో

3వ పేజీలో



- రిసార్ట్‌లి - పర్యాటక శాఖ - మోడర్న్ మస్తీ సంస్థ మధ్య ఒప్పందం

విశాఖసిటీ, మార్చి 12, మేజర్‌న్యూస్: విశాఖపట్నంలో భారీ అమ్యూజ్‌మెంట్ పార్క్ మరియు రిసార్ట్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ముందడుగు వేసింది.

# 100 కోట్లతో అమ్యూజ్‌మెంట్ పార్కు

# గ్రేటర్‌లో అధికారుల పాలన షురూ..!

**- జీవీఎంసీలో ముగియనున్న పాలకవర్గ కాలం - ఇక ప్రత్యేక అధికారి చేతికి**

**విశాఖ పగ్గాలు - ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్‌కు బాధ్యతలు**

విశాఖపట్నం, మేజర్‌న్యూస్: విశాఖపట్నం మహానగర పాలక సంస్థ (జీవీఎంసీ) చరిత్రలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమవుతోంది. గత ఐదేళ్లుగా కొనసాగిన పాలకవర్గం పదవీ కాలం ఈ నెల 17వ తేదీతో అధికారికంగా ముగియనుంది. దీంతో నగర పరిపాలన బాధ్యతలు పూర్తిగా అధికారుల చేతుల్లోకి వెళ్లనున్నాయి. ప్రజాప్రతినిధుల హడావుడి, కౌన్సిల్ సమావేశాల హోరు, రాజకీయ ఒత్తిళ్ల నుంచి అధికారులకు తాత్కాలికంగా విముక్తి లభించనుంది. మేయర్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్ల స్థానంలో ప్రత్యేక అధికారి (స్పెషల్ ఆఫీసర్) నియామకం ప్రక్రియ ఇప్పటికే జరిగిపోయింది. జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్‌ను ప్రత్యేకఅధికారిగా ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనివల్ల నిర్ణయాల అమలులో వేగం పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, ప్రజల గొంతుక వినిపించే వేదికలు మరుగవుతాయనే చర్చ నగరంలో మొదలైంది.

**- ఎన్నికల ప్రస్థానం.. మేయర్ పీఠం దక్కించుకున్న వైనం**

జీవీఎంసీలో సుదీర్ఘ విరామం తర్వాత 2021 మార్చిలో ఎన్నికలు జరిగాయి. అంతకుముందు సుమారు తొమ్మిదేళ్ల పాటు విశాఖ నగరం అధికారుల పాలనలోనే ఉంది. కోర్టు కేసులు, వార్డుల విభజన ప్రక్రియలో జాప్యం కారణంగా ఎన్నికలు వాయిదా పడుతూ వచ్చాయి. చివరకు జరిగిన ఎన్నికల్లో అప్పటి అధికార పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించి మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. ఆ సమయంలో విపక్షాలు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ, స్వతంత్రులు ఇతర చిన్న పార్టీల మద్దతుతో పాలకవర్గం కొలువుదీరింది. విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించిన నేపథ్యంలో ఈ పాలకవర్గంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. నగర అభివృద్ధి పథకాలు, మౌలిక సదుపాయాల కల్పనపై పెద్ద ఎత్తున చర్చలు జరిగాయి.

**- కూటమి రాజకీయాలు.. మారిన సమీకరణాలు**

రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారడంతో జీవీఎంసీలోనూ ఊహించని పరిణామాలు చోటుచేసుకున్నాయి. 2024 ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కార్పొరేషన్ గమనం ఒక్కసారిగా మారిపోయింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు కూటమి పార్టీల వైపు మొగ్గు చూపారు. ఈ క్రమంలోనే మేయర్ సీటు విషయంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. చివరకు అనూహ్య రీతిలో కూటమి వర్గం మేయర్ పీఠాన్ని తమ హస్తగతం చేసుకుంది. బలాబలాలు తారుమారవ్వడం, అంతర్గత అసమ్మతులు భగ్గుమనడం వంటి సంఘటనలతో గత ఏడాది కాలంగా జీవీఎంసీ రాజకీయాలు నిత్యం వార్తల్లో నిలుస్తూ వచ్చాయి. ఈ పరిణామాలు అభివృద్ధి పనుల కంటే రాజకీయ ఆధిపత్య పోరుకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చాయనే విమర్శలు వ్యక్తమయ్యాయి.

**- అధికారులదే పెత్తనం**

మరోసారి ప్రత్యేక అధికారి పాలన రాబోతుండటంతో పాత జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయి. 2012 ఫిబ్రవరి నుంచి 2021 మార్చి వరకు జీవీఎంసీలో సుదీర్ఘ కాలం అధికారుల పాలనే సాగింది. అప్పట్లో నగర కమిషనర్, జిల్లా కలెక్టర్ సమన్వయంతోనే అన్ని నిర్ణయాలు తీసుకునేవారు. ఇప్పుడు మళ్ళీ అదే పరిస్థితి తలెత్తనుంది. పాలకవర్గం లేకపోవడం వల్ల అధికారులకు రాజకీయ తలనొప్పులు తగ్గుతాయి. వార్డు స్థాయిలో పనుల కోసం కార్పొరేటర్ల ఒత్తిడి ఉండదు. సాధారణంగా కౌన్సిల్ సమావేశాల్లో తీర్మానాలు ఆమోదం పొందడం, నిధుల కేటాయింపుపై చర్చలు జరగడం వంటివి ప్రక్రియను ఆలస్యం చేస్తుంటాయి. ఇప్పుడు ఆ అడ్డంకులు తొలగిపోవడంతో పరిపాలనలో నేరుగా నిర్ణయాలు తీసుకునే వీలుంటుంది. నిర్ణయాధికారం పూర్తిగా ఉన్నతాధికారుల చేతుల్లో ఉండటంతో పథకాల అమలు వేగవంతం కానుంది.

**- అభివృద్ధిపై ప్రభావం.. సవాళ్లు**

ప్రజాప్రతినిధులు లేని సమయంలో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం సవాలుగా మారుతుంది. కార్పొరేటర్లు తమ వార్డుల్లోని వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల మరమ్మతులపై నిత్యం పర్యవేక్షణ చేసేవారు. అధికారుల పాలనలో ప్రజలు తమ ఫిర్యాదులను పరిష్కరించుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి ఉంటుంది. ప్రభుత్వం నియమించే స్పెషల్ ఆఫీసర్ బడ్జెట్ కేటాయింపులు, కీలక ప్రాజెక్టుల నిర్వహణను చూసుకుంటారు. అయితే, బస్తీ స్థాయిలో ప్రజలతో నేరుగా సంబంధం ఉండే వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉంది. గతంలో తొమ్మిదేళ్ల పాటు సాగిన అధికారుల పాలనలో నగరం కొంత అభివృద్ధి చెందినప్పటికీ, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగిందనే వాదనలు ఉన్నాయి. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో కొత్త పాలకవర్గం వచ్చే వరకు విశాఖ భవిష్యత్తు అధికారుల ప్రణాళికల మీదే ఆధారపడి ఉంటుంది.

---

# ప్రజల ప్రాణ రక్షణే ప్రభుత్వ లక్ష్యం..

**- 6వ జిల్లా కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న కలెక్టర్ హరింద్ర ప్రసాద్, సీపీ శంఖబత్రబాగ్చి - రోడ్డు ప్రమాదాల తగ్గింపుపై సీఎం ఫోకస్ - డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు - బ్రీత్ అనలైజర్లు, స్పీడ్ గన్ల కొనుగోలుకు ?44 కోట్లు - బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి - పోలీసు,రవాణాశాఖ సమన్వయంతో చర్యలు - జాతీయ సగటుతో పోలిస్తే ఏపీ మెరుగుపడాలి - మహిళలపై నేరాల్లో జీరో టాలరెన్స్ - గృహహింస కేసుల్లోనూ కఠిన చర్యలు తీసుకోవాలి - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)**



రాష్ట్రంలో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉండాలని, ప్రజల ప్రాణ రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలో జరిగిన జిల్లా కలెక్టర్లు హరేంద్ర ప్రసాద్,పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి 6వ జిల్లా కలెక్టర్ల సదస్సులో పాల్గొన్నారు. ఈసమావేశంలో ముఖ్యమంత్రి శాంతిభద్రతల అంశంపై కీలక దిశానిర్దేశం చేశారు. నిబంధనల అమలులో ఎలాంటి రాజీ పడకుండా కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రతి ప్రాణం విలువైనదని, ప్రమాదాల కారణంగా అనవసరంగా ప్రాణాలు కోల్పోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసు శాఖ, రవాణాశాఖ పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఇప్పటికే అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను ఇతర జిల్లాల్లో కూడా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో ఎవరినీ ఉపేక్షించకుండా కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. రహదారులపై నిఘాను మరింత బలోపేతం చేయాలని, అందుకోసం అవసరమైన ఆధునిక పరికరాలను సమకూర్చుతామని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు వేగ నియంత్రణ కోసం బ్రీత్ అనలైజర్లు, స్పీడ్ గన్లు కొనుగోలు చేయడానికి రూ.44 కోట్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. జాతీయ సగటుతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల విషయంలో ఆంధ్రప్రదేశ్ మరింత మెరుగ్గా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి అంశాలను నియంత్రించేందుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రంలోని ప్రమాదకర రహదారి ప్రాంతాలైన బ్లాక్ స్పాట్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా అనకాపల్లి, విశాఖపట్నం తదితర జిల్లాల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్లను జిల్లా కలెక్టర్లు,పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, స్వయంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణలో స్పష్టమైన ఫలితాలు కనిపించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో కూడా ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మహిళలపై నేరాల్లో జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలని, నిందితులకు చట్టం పట్ల భయం కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటీవలి కొన్ని ఘటనలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎస్పీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా మహిళలపై గృహహింస కేసుల్లో కూడా నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో మహిళలు భయంలేకుండా జీవించే వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మహిళల భద్రత వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తేనే రాష్ట్రంలో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## వార్డులలో పారిశుద్ధ్యం మెరుగుపరచండి

**- వ్యర్థాలు రోడ్లపై వేస్తే జరిమానా విధించండి - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



విశాఖపట్నం, మేజర్‌న్యూస్: వార్డులో పారిశుధ్యం నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా అధికారులు పర్యవేక్షణ ఉండాలని, వ్యర్థాలను రోడ్లపై వాణిజ్య సముదాయాలు వద్ద బహిరంగంగా పడవేసినట్లయితే జరి మన విధించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జివిఎంసి ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తూర్పు జోన్ పరిధిలోని 20 వ వార్డు పెదవాల్తేరు విశాఖ ఐ హాస్పిటల్ , సమీప ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టి వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించాలని , వ్యర్థాలను వ్యాపారస్తులు రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో , కాలువలలో పడవేస్తున్నారని వారికి వెంటనే జరి మన విధించాలని కమిషనర్ ప్రజారోగ్యాధికారులను ఆదేశించారు. వ్యర్థాలు తరలించే కమర్షియల్ వాహనాలు ప్రతి దుకాణం వద్ద వ్యర్థాలు సేకరించే విధంగా చర్యలు చేపట్టాలని, విశాఖ ఐ హాస్పిటల్ వద్ద ఉన్న బింక్లిట్ ఔట్ లెట్, సమీప దుకాణం వద్ద వ్యర్థాల తోపాటు పలు రకాల ప్లాస్టిక్ కేట్లు అస్తవ్యస్తంగా ఉండడం గమనించి,బింక్లిట్ ఔట్ లెట్ కు 10 వేల రూపాయలు జరిమానా ,అలాగే ఎదురుగా ఉన్న పాన్ షాపు యొక్క వ్యర్థాలు ప్లాస్టిక్ గ్లాసులు, సీసాలు ఉండడం గమనించి ఆ దుకాణానికి 5 వేలు రూపాయలు జరిమాన ను విధించాలని అధికారులను ఆదేశించారు. వార్డులలో పారిశుధ్య కార్మికులు, క్లాప్ వాహనాలు నిర్ణీత సమయానికి కేటాయించిన ప్రాంతాల్లో ఉండాలని, పిన్ పాయింట్ వారీగా పారిశుధ్య కార్మికులు, క్లాప్ వాహనాలను సర్దుబాటు చేసి వార్డులలో వ్యర్థాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్మికుల హాజరు పట్టిని పరిశీలించి ఎంత మంది కార్మికులకు విధుల్లో పనిచేస్తున్నారని ఆరా తీశారు. ఈ పర్యటనలో 20వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు శానిటేషన్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం..

**విశాఖ సిటీ, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లాలో గృహ వినియోగానికి ఉద్దేశించిన ఎల్‌పీజీ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేసి బ్లాక్ మార్కెట్‌లో విక్రయించే వారిపై అధికారులు కఠిన చర్యలు ప్రారంభించారు. జిల్లాలో నిర్వహించిన తనిఖీల్లో 34 గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ మరియు కమర్షియల్ టాక్స్ అధికారుల బృందాలు జిల్లాలో పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించాయి. గృహ వినియోగానికి కేటాయించిన ఎల్‌పీజీ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్టు గుర్తించారు. ఈ నేపథ్యంలో వెంటనే చర్యలు తీసుకుని సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ చర్యలు జుంంవత్ఋఖుశ్రీ జశీఎఎశీసత్అవం చాష్ 1955 ప్రకారం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గృహ వినియోగానికి మాత్రమే కేటాయించిన ఎల్‌పీజీ సిలిండర్లను వ్యాపార అవసరాలకు ఉపయోగించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా గృహ వినియోగానికి కేటాయించిన గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని తెలిపారు. ప్రస్తుతం దేశంలో అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ సరఫరాపై ఒత్తిడి ఉన్నందున, సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం వల్ల సాధారణ వినియోగదారులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. అందువల్ల గ్యాస్ సిలిండర్లను నియమాలకు అనుగుణంగా మాత్రమే వినియోగించాలని ప్రజలను కోరారు. అక్రమంగా గ్యాస్ నిల్వలు, బ్లాక్ మార్కెట్ విక్రయాలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఆయిల్ కంపెనీల హెల్ప్‌లైన్ నంబర్లను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. హెల్ప్‌లైన్ నంబర్లు హిందూస్తాన్ పెట్రోలియం 18002333555 భారత్ పెట్రోలియం : 1800224344 ఇండియాన్ ఆయిల్ కార్పొరేషన్ : 18002333555 జిల్లా కంట్రోల్ రూమ్ : 0891-2590102 అక్రమ గ్యాస్ నిల్వలు, బ్లాక్



మార్కెట్ విక్రయాలపై సమాచారం అందిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు స్పష్టం చేశారు. జిల్లాలో ఇలాంటి తనిఖీలు మరింత కట్టుదిట్టంగా కొనసాగుతాయని వెల్లడించారు.

# సరకు రవాణాలో చరిత్ర సృష్టి పోర్టు..

**- 345 రోజుల్లో 85.07 ఎంఎంటీ సరకు రవాణా - 92 ఏళ్ల చరిత్రలో కొత్త రికార్డు - ఈ ఏడాది లక్ష్యం 90 ఎంఎంటీ**

**- వచ్చే ఆర్థిక సంవత్సరానికి 100 ఎంఎంటీ టార్గెట - పోర్టు అథారిటీ ఛైర్మన్ అంగముత్తు**



**విశాఖ సిటీ, మేజర్‌న్యూస్:** దేశంలోని ప్రముఖ నౌకాశ్రయాలలో ఒకటైన విశాఖపట్నం పోర్టు ఆథార్టీ (వీపీఏ) సరకు రవాణాలో చరిత్ర సృష్టించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేవలం 345 రోజుల్లోనే 85.07 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎంఎంటి) సరకు నిర్వహణ చేసి పోర్టు చరిత్రలోనే అత్యధిక కార్గో హ్యాండ్లింగ్‌ను నమోదు చేసింది. 92 సంవత్సరాల విశాఖ పోర్టు చరిత్రలో ఇదే అత్యధిక సరకు రవాణాగా నిలవడం విశేషం. ఈ విజయంతో తూర్పు తీరంలోని ప్రధాన నౌకాశ్రయంగా విశాఖ పోర్టు మరోసారి తన ప్రతిభను చాటుకుంది. వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు కీలక ద్వారంగా ఉన్న విశాఖ పోర్టు ఇటీవలి కాలంలో కార్గో నిర్వహణలో వేగం పెంచుతూ ముందుకు సాగుతోంది. ఆధునిక సాంకేతిక సదుపాయాలు, సమర్ధవంతమైన నిర్వహణ, వేగవంతమైన లోడింగ్-అన్‌లోడింగ్ వ్యవస్థలతో పోర్టు కార్యకలాపాలు మరింత వేగంగా సాగుతున్నాయి. దీంతో సరకు రవాణాలో ప్రతి ఏడాది కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పోర్టుకు 90 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకు నిర్వహణ లక్ష్యంను నిర్దేశించారు. ఇప్పటికే 85.07 ఎంఎంటీ సరకు నిర్వహణ సాధించడం వల్ల మిగిలిన రోజుల్లో లక్ష్యాన్ని సులభంగా చేరుకునే అవకాశాలు ఉన్నాయని పోర్టు అధికారులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా పోర్టు అథారిటీ ఛైర్మన్ అంగముత్తు మాట్లాడుతూ, పోర్టు సాధించిన ఈ ఘనత వెనుక అధికారులు, ఉద్యోగులు, కార్మికులు మరియు వ్యాపార వర్గాల సమిష్టి కృషి ఉందన్నారు. పోర్టులో ఆధునిక సదుపాయాలను విస్తరించడంతో పాటు కార్యకలాపాలను వేగవంతం చేయడానికి పలు చర్యలు తీసుకున్నామని తెలిపారు. దీంతో కార్గో నిర్వహణలో గణనీయమైన పురోగతి సాధ్యమైందని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 90 ఎంఎంటీ లక్ష్యాన్ని సాధిస్తామనే పూర్తి విశ్వాసం ఉందని ఆయన చెప్పారు. అంతేకాకుండా రానున్న 2026--27 ఆర్థిక సంవత్సరంలో 100 ఎంఎంటీ సరకు నిర్వహణ లక్ష్యాన్ని కూడా విజయవంతంగా సాధించగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విశాఖ పోర్టు దేశీయ,అంతర్జాతీయ వాణిజ్యంలో కీలక కేంద్రంగా ఎదుగుతోంది. ఇనుము ఖనిజం, బొగ్గు, ఎరువులు,పెట్రోలియం ఉత్పత్తులు,కంటైనర్ కార్గో వంటి పలు రకాల సరుకుల రవాణాలో ఈ పోర్టు ప్రధాన పాత్ర పోషిస్తోంది. తూర్పు తీరంలోని పారిశ్రామిక ప్రాంతాలకు విశాఖ పోర్టు ప్రధాన నౌకాశ్రయంగా నిలుస్తోంది. ఇటీవల పోర్టులో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ఆధునిక యంత్రాల వినియోగం, డిజిటల్ నిర్వహణ వ్యవస్థలు, టెర్మినల్ విస్తరణ వంటి చర్యలతో సరకు నిర్వహణ సామర్థ్యం గణనీయంగా పెరిగింది. ఈ చర్యల ఫలితంగానే తక్కువ రోజుల్లో భారీ పరిమాణంలో సరకు నిర్వహణ సాధ్యమైందని అధికారులు చెబుతున్నారు. వాణిజ్య వర్గాలు కూడా విశాఖ పోర్టు సాధించిన ఈ రికార్డుపై హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పోర్టులో వేగవంతమైన సేవలు అందించడం వల్ల ఎగుమతి-దిగుమతి కార్యకలాపాలు మరింత సులభమవుతున్నాయని వారు పేర్కొన్నారు. దీనివల్ల పారిశ్రామిక రంగానికి కూడా ఊతం లభిస్తుందని భావిస్తున్నారు. విశాఖ పోర్టు సాధించిన ఈ రికార్డు కేవలం ఒక గణాంకం మాత్రమే కాకుండా దేశ ఆర్థికాభివృద్ధిలో పోర్టుల పాత్ర ఎంత కీలకమో చూపించే ఉదాహరణగా నిలుస్తోంది. రానున్న రోజుల్లో మరింత ఆధునికీకరణతో విశాఖ పోర్టు దేశంలోనే అత్యంత రద్దీగా ఉన్న నౌకాశ్రయాలలో ఒకటిగా అవతరించే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

# విశాఖలో రూ.100 కోట్ల అమ్యూజ్‌మెంట్ పార్క్

**విశాఖసిటీ, మార్చి 12, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం లో భారీ అమ్యూజ్‌మెంట్ పార్క్ మరియు రిసార్ట్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ముందడుగు వేసింది. సుమారు రూ.100 కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయడానికి మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ముంబయి లో జరిగిన ఐఏఏపిఐ ఎక్సపో 2026 సందర్భంగా పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో కుదిరింది. ముఖ్యమంత్రి ఎన్ . చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్--2047'లో భాగంగా రాష్ట్రంలో వినోద రంగాన్ని ప్రోత్సహించే దిశగా ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు మంత్రి తెలిపారు.ాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో అమ్యూజ్‌మెంట్ పార్క్‌తో పాటు 100 గదుల విలాసవంతమైన రిసార్ట్ నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 300 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కలుగనున్నాయని తెలిపారు. కొత్త ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024--2029 కింద పెట్టుబడిదారులకు 25% పెట్టుబడి సబ్సిడీ, విద్యుత్ టారిఫ్ రాయితీలు, 100% నెట్ ఎస్ జి ఎస్ టి రీయింబర్స్‌మెంట్ వంటి ప్రోత్సాహకాలు అందించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

# గీతంలో మహిళా దినోత్సవం

**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 12, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో గురువారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముఖ్యఉద్దేశ్యం "గివ్ టు గెయిన్ మహిళల సమానత్వం, అవకాశాలు మరియు మహిళలు తమ ప్రతిభను నిరూపించుకునేలా అన్ని రంగాల్లో ప్రోత్సాహం ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం కోసం మహిళలకు గౌరవం, భద్రత మరియు అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళా సాధికారకతపై వివిధ రంగాలకు చెందిన నిపుణులతో చర్చాకార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో పాటు మహిళల చేతి వృత్తుల ప్రదర్శనను నిర్వహించారు. విద్యార్థినులు పలు సాంస్కృతిక ప్రదర్శనలతో



ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, ఆరోహన్ ట్రైబల్ సొసైటీ స్థాపకరాలు శ్రీమతి సురేఖ పట్నాయక్, గాయత్రి నారీకోణ బ్రెస్ట్ ఫీడింగ్ సపోర్ట్ ప్లాట్‌ఫామ్ స్థాపకురాలు గాయత్రి కనుమూరి, గీతం మహిళా సాధికారిక విభాగం ఛైర్ పర్సన్ డాక్టర్ తులసి మాధురి, కన్వీనర్ డాక్టర్ సుధారాజగోపాల్, గీతంలోని వివిధ విభాగాలకు చెందిన మహిళలు, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


**మహా విశాఖ నగర పాలక సంస్థ**

**రహదారి అభివృద్ధి ప్రణాళిక పై పౌరుల అభ్యంతరాలు సూచనలు**

**Rc.No.2/2025/G1/ACP1** **Dt: 12-03-2026**

కమీషనర్, మహావిశాఖ నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారు సర్వే.సం. 161, తాళ్ళవలస జంక్షన్ రోడ్ నుండి సర్వే. సం.8, నేరెళ్లవలస (బీచ్ రోడ్) వరకు ప్రతిపాదిత రహదారి వెడల్పును 80'-00" గా రోడ్డు అభివృద్ధి ప్రణాళికను G.O. Ms. No.136, MA&UD, dt. 08-11-2021 ప్రకారం ఆమోదించారు. ఇందుపై ఈ క్రింది ఉదహరించిన స్థలము సదరు మాస్టర్ ప్లాన్ రోడ్డులో ఉన్నందున మరియు రోడ్డు అనుసంధానం నిమిత్తం సేకరించవలసి యున్నది అందుపై సదరు స్థల యజమానులకు G.O.Ms. No. 119, dated 28-03-2017 మరియు దానిపై చేసిన సవరణల ప్రకారం టి.డి.ఆర్ మంజూరు చేయవలసియున్నది.

| S.No. | Name of the applicant | Survey Number | Extent affected in Sq. Mtrs. | Extent of TDR Proposed in Sq. Mtrs. |
|---|---|---|---|---|
| 1 | Karri Venkata Krishna Reddy S/o. Karri Venkata Reddy | Sy No. 65/1 p of Kothavalasa Village | 2650.691 | 10602.764 |
| 2 | Verupanda Bhadravathi W/o. Krishna Murthy, | Sy No.87/1 p of Kothavalasa Village | 187.935 | 751.74 |
| 3 | Allam Rama krishna, S/o. Allam Ugra Narasimha Murty | Sy No. 90/4 p of Kothavalasa Village | 255.955 | 1023.82 |
| 4 | Dr. Shireen Rehman Shaik W/o. Shaik Abdul Rahman | Sy No.90/3A p of Kothavalasa Village | 659.416 | 2637.664 |

కావున ప్రభుత్వము వారు నూతనముగా సడలించిన నిబంధన ప్రకారము పైన తెలిపిన రోడ్డు వెడల్పు చేయుటలో కోల్పోయిన నిర్వాసితులకు టి.డి.ఆర్. ఇచ్చు విషయమై ఏవైనా అభ్యంతరములు/సూచనలు ఉన్నయెడల జి.వి.యం.సి ద్వారా ఈ నోటిఫికేషన్ వెలువడిన తేది నుండి 15 రోజుల లోపు జి.వి.యం.సి. వారికి తెలియజేయవలెను. అభ్యంతరములు/సూచనలు మొదలగునవి లేని యెడల పై అభ్యర్థికి టి.డి.ఆర్. ఇచ్చువిషయమై నిబంధనల ప్రకారము ఆమోదము తెలుపబడునని తెలియజేయడమైనది.

కమీషనర్
జి.వి.యం.సి.




## ఎం.వి.ఆర్ తీర్థయాత్ర బస్సుల పునఃప్రారంభోత్సవం



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 12, మేజర్‌న్యూస్:** ప్రజా సేవలో ఎప్పుడూ ముందుండే ఎంవిఆర్ భక్తుల సౌకర్యార్థం తీర్థయాత్ర బస్సులను మరలా పునఃప్రారంభించారు. ఈ మేరకు గురువారం స్థానిక నర్సింగరావుపేటలో గల ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయం వద్ద. భక్తులతో తీర్థయాత్రకు బయలుదేరిన ప్రత్యేక బస్సులను ఎం.వి.ఆర్ సతీమణి సూర్య కుమారి-కుమారుడు రాజేష్ బాబు లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేసి యాత్ర సాఫల్యంగా సాగాలని ఆకాంక్షించారు. భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు: తీర్థయాత్రకు వెళ్లే భక్తుల కోసం ప్రయాణ సమయంలో టిఫిన్, స్నాక్స్, భోజనం మరియు తాగునీటి వంటి ఏర్పాట్లు కూడా చేసినట్లు వారు తెలిపారు. భక్తులు సౌకర్యంగా, సంతోషంగా యాత్ర పూర్తి చేసుకునేలా అన్ని విధాలా ఏర్పాట్లు చేయడం ప్రత్యేకంగా నిలిచిందనే చెప్పవచ్చు. ఎంవిఆర్ సేవలను కొనియాడిన భక్తులు తీర్థయాత్ర బస్సులు మరలా ప్రారంభం కావడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంవిఆర్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన సేవలు అభినందనీయం అని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గైపూరి రాజు తో పాటు గాలి శ్రీను,, ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల

**- జిల్లాలో 2,42,536 మంది రైతులకు వర్తింపు - జిల్లా వ్యాప్తంగా రూ.134.27 కోట్లు రైతుల ఖాతాల్లో జమ : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 12, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం కింద జిల్లావ్యాప్తంగా రూ.134.27 కోట్ల నిధులు 2,42,536 మంది రైతుల ఖాతాల్లో నేడు జమ కానున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ గురువారం ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గంలోని 22,202 లబ్ధిదారులకు రూ.12.30 కోట్లు, చోడవరం నియోజకవర్గంలోని 51,269 లబ్ధిదారులకు రూ. 28.38 కోట్లు, వడ్డది మాడుగుల నియోజకవర్గంలోని 45,604 లబ్ధిదారులకు రూ.25,25 కోట్లు, నర్సీపట్నం నియోజకవర్గంలోని 35,147 లబ్ధిదారులకు రూ. 19.69 కోట్లు, పాయకరావుపేట నియోజకవర్గంలోని 39,302 లబ్ధిదారులకు రూ. 21.67 కోట్లు, పెందుర్తి నియోజకవర్గంలోని 15,364 లబ్ధిదారులకు రూ.8.54 కోట్లు, యలమంచిలి నియోజకవర్గంలోని 33, 648 లబ్ధిదారులకు రూ. 18.45 కోట్లు వెరసి జిల్లాలో మొత్తం 2,42,536 లబ్ధిదారులకు రూ. 134.27 కోట్లు 3వ విడత అన్నదాత సుఖీభవ, 22వ విడత కిసాన్ నిధులు విడుదల కానున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. అన్నదాత సుఖీభవ నిధుల విడుదలకు సంబంధించిన జిల్లా స్థాయి కార్యక్రమం స్థానిక అనకాపల్లి పట్టణం గుండాల వీధి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన (ఆర్ ఎ ఆర్ ఎస్ ) కేంద్రంలో నేడు శుక్రవారం మధ్యాహ్నం 3 గంట కు జరుగుతుందని. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, స్థానిక అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొంటారని కలెక్టర్ ప్రకటన లో పేర్కొన్నారు.

## నర్సీపట్నం ఖ్యాతిని దశదిశలా చాటేలా సృష్టి క్షేత్రం

**- పెద్ద చెరువు వద్ద 108 అడుగుల శివపార్వతుల విగ్రహ నిర్మాణం...చింతకాయల విజయ్**





**నర్సీపట్నం, మార్చి 12, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో "సృష్టి క్షేత్రం" పేరిట ఏర్పాటు చేస్తున్న 108 అడుగుల శివపార్వతుల విగ్రహ నిర్మాణం ఎంతో చారిత్రాత్మకమైనదని, ఈ ప్రాజెక్టు పూర్తయితే నర్సీపట్నం ఖ్యాతి దేశ నలుమూలలా వ్యాపిస్తుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఉద్ఘాటించారు. స్థానికంగా జరిగిన భూమిపూజ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నీటిలో పద్మం ఆకారంలో నిర్మించే వంతెనపై శివపార్వతులు కొలువై ఉండేలా ఈ అద్భుత ఘట్టానికి రూపకల్పన చేశామన్నారు. ఈ బృహత్తర ప్రాజెక్టును కేరళకు చెందిన ప్రముఖ శిల్పి దేవా దత్, వంతెన నిర్మాణాన్ని ఇంజనీర్ గౌతమ్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు తెలిపారు. శిల్పి దేవా దత్ తన 23 ఏళ్ల వయసులోనే త్రివేండ్రం సమీపంలోని అజ్మల్ అనే ప్రాంతంలో సముద్రం నేపథ్యంలో 58 అడుగుల శివ విగ్రహాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని, ఆ ప్రాంతానికి ప్రతిరోజూ 45 వేల మందికి పైగా భక్తులు వస్తుంటారని విజయ్ గుర్తుచేశారు. ఆ శిల్పికి శివుని పట్ల ఉన్న అపార భక్తితోనే ఇటువంటి అద్భుతాలు సృష్టించగలుగుతున్నారని ఆయన కొనియాడారు. దేవా దత్‌ను బలిఘట్టం బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయానికి తీసుకువెళ్లినప్పుడు, అక్కడి చోళరాజుల కాలం నాటి పురాతన శివలింగాన్ని చూసి ఆయన ఎంతో ఆశ్చర్యపోయారని విజయ్ వివరించారు. ఈ చెరువు చుట్టూ ఉన్న కొండలు, నీరు, గాలి, భూమిని చూసిన శిల్పి, ఇక్కడ అగ్ని పుట్టాలని, అప్పుడే ఇది నిజమైన "సృష్టి క్షేత్రం" అవుతుందని భావించి 108 అడుగుల శివపార్వతుల విగ్రహ నిర్మాణానికి ఇక్కడే స్థలాన్ని ఖరారు చేశారని పేర్కొన్నారు. వందల ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నిలిచిపోయేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దుతున్నామని, ఇది తన తండ్రి చింతకాయల అయ్యన్నపాత్రుడి కల అని ఆయన స్పష్టం చేశారు. విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి దేశంలోని ప్రముఖ నాయకులను ఆహ్వానించి, ఈ ఘట్టాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ పుణ్యకార్యం కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా జరుగుతోందని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలసి ఈ సృష్టి క్షేత్ర నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజయ్ పిలుపునిచ్చారు. భక్తులు ఎవరైనా ఇతర పుణ్యక్షేత్రాలను సందర్శించినప్పుడు, అక్కడి నుంచి గుప్పెడు మట్టిని తీసుకువచ్చి ఇక్కడ వేయడం ద్వారా ఈ ప్రాంతాన్ని మరింత పవిత్రంగా మార్చాలని ఆయన కోరారు. దేవుడి సన్నిధిలో ఎలాంటి అపవిత్ర కార్యాలకు తావులేకుండా రోడ్డు మార్గం నుంచి విగ్రహం వరకు అత్యంత పవిత్రతను కాపాడాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తామని విజయ్ హెచ్చరించారు.

## వేధిస్తున్న గ్యాస్ సిలిండర్ల కొరత

**- బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్న పట్టించుకోని సంబంధిత శాఖల అధికారులు - వంటగ్యాస్ కొరత తీవ్రతరం అవకుండా అధికారులు మేలుకోవాలంటూ ప్రజల విజ్ఞాపన**



అనకాపల్లి ప్రతినిధి, మార్చి 12, మేజర్ న్యూస్: జిల్లాలో గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకుల తీరుతో గృహ వినియోగదారుల, వాణిజ్య సిలిండర్ల కొరత తీవ్రతరంగా కనిపిస్తోంది. గ్యాస్ సిలిండర్ ల కృత్రిమ కొరత సృష్టించి కొందరు బ్లాక్ మార్కెట్లో అధిక రేట్లకు గ్యాస్ సిలిండర్లు అమ్ముతున్న సంబంధిత శాఖల అధికారులు మాత్రం తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లాలో పట్టణ ప్రాంతాలైన అనకాపల్లి ,నర్సీపట్నం, యల మంచలి, తదితర చోట్ల గృహ అవసర, వాణిజ్య గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్లో పలుచోట్ల అమ్మకాలు జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం కనీసం వాటి వైపు కన్నెత్తి చూడటం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ వాడకం తక్కువగా ఉన్నప్పటికీ అంతర్జాతీయ గ్యాస్ సరఫరా కొడతా ఆధారంగా త్వరలో మన దగ్గర కూడా గ్యాస్ కొరత రానందని తెలియడంతో గ్రామీణ ప్రాంత వినియోగదారులు కూడా గ్యాస్ సిలిండర్ లను బుక్ చేస్తున్నారు .గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలు తమ ఫోన్ లను ఆఫ్ చేసి తమకు అనుకూలంగా ఉన్నవారికి గ్యాస్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇండియన్ గ్యాస్ హెచ్.పీ గ్యాస్ భారత్ గ్యాస్ అధికారిక బుకింగ్ నెంబర్లు కూడా పనిచేయడం లేదని పడవూరు వినియోగదారులు అంటున్నారు. గ్యాస్ బుకింగ్ సక్రమంగా జరిగే విధంగా చూడాల్సిన సంబంధిత అధికారులు గ్యాస్ ఏజెన్సీ సంస్థలు పట్టించుకోవడం లేదు. కనీసం పౌరసరఫరాల శాఖ అధికారులు ఆయన జిల్లాలో గ్యాస్ పరిస్థితులను ప్రజలకు వివరించలేకపోతున్నారు. అంతర్జాతీయంగా ఏర్పడిన గ్యాస్ కొరత అనకాపల్లి జిల్లాలో కనిపిస్తున్నది లేనిది కనీసం చెప్పే అధికారులే లేకుండా పోయారు. దీంతో ప్రజలు గ్యాస్ సిలిండర్ల కోసం ఏజెన్సీలకు పరుగులు పెడుతున్నారు. ఇక వాణిజ్య అవసర గ్యాస్ సిలిండర్ లకు గత రెండు రోజులుగా తీవ్రమైన కొరత ఏర్పడడంతో అనేకచోట్ల కట్టెల పొయ్యిలు మరల దర్శనమిస్తున్నాయి. జిల్లాలో పారిశ్రామికవాడలో ఆహార పదార్థాలు అందించేవారు ఇప్పటికే గ్యాస్ కొరత ఏర్పడడంతో కట్టెల పొయ్యిలను ఉపయోగించుకుని వంటలు చేస్తున్నారు హోటల్స్ కూడా మూతపడే అవకాశం ఉంది. గృహ అవసరాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్ లను జిల్లాలో పలుచోట్ల వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్న పట్టించుకోని అధికారులు తీరుతో గృహ వినియోగదారుల గ్యాస్ సిలిండర్లు కూడా భారీగా కొరత ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు జిల్లాలో గృహ అవసరాలకు ఉపయోగపడే వంట గ్యాస్ కొరత లేకుండా అర్హులకు సకాలంలో సిలిండర్లు అందించేందుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. వినియోగదారులు బుక్ చేసిన గ్యాస్ సక్రమంగా పంపిణీ అవుతుంది లేనిది అధికారులు పర్యవేక్షణ చేసి బ్లాక్ మార్కెట్లో అరికడితే జిల్లాలో గ్యాస్ కొడితే ఉండదని పలువురు అంటున్నారు. బ్లాక్ మార్కెట్లో గ్యాస్ సిలిండర్లు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటే వినియోగదారులకు మేలు చేసిన వారు అవుతారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు జిల్లాలో గ్యాస్ కంపెనీ తీరుపై ప్రత్యక్షంగా పరిశీలన చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది.




# బాడంగిలో పది ఎకరాలు చెరుకు తోట దగ్ధం





**బాడంగి, మార్చి 12 (మేజర్ న్యూస్) :** బాడంగి గ్రామంలోని జగనన్న కాలనీ సమీపంలో గురువారం మధ్యాహ్నం సుమారుగా మూడు గంటల సమయంలో ఆకస్మికంగా జరిగిన అగ్నిప్రమాదంలో బాడంగి గ్రామానికి చెందిన బలిజి రమణ ఎల్ శ్రీరాములు, గునుపూరు సింహాచలం, తాన్న రామారావు, మహేష్, అంబటి తవిటి నాయుడు, రామారావు, చింతల సింహాచలం కు చెందిన సుమారుగా పది ఎకరాలు మొక్క చెరుకు, మరియు వమ్ము చెరుకు తోటలు దగ్ధమై రైతులకు భారీ నష్టం వాటిల్లింది. పొలాల్లో ఎండిన చెరుకు ఆకులు అధికంగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించి పంటను పూర్తిగా కబళించాయి అగ్నిమాపక సిబ్బంది మంటలను సకాలంలో అదుపు చేసినట్లు అగ్నిమాపక అధికారి రామ సూర్యరావు తెలిపారుఈ ఘటనలో రైతులకు సుమారు రూ.3 లక్షలు ఆస్తి నష్టం సంభవించినట్లు స్థానిక రైతులు, గ్రామస్తులు తెలిపారు.

బాడంగి ఆర్ఐ జగదాంబ, వీఆర్వో రెడ్డి వెంకటరమణ సంఘటనా స్థలం పరిశీలించారు ఈ అగ్ని ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై అధికారులు విచారణ చేపడుతున్నారు.ఈ ఘటనతో పంట కోల్పోయిన రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు.

# సాంకేతిక విద్యలో యువత ముందుకు రావాలి

– మాజీ మంత్రి, అవంతి కళాశాల అధినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు – అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాజికల్ అకాడమీలో వార్షికోత్సవ వేడుకలు







**భోగాపురం, మార్చి 12 (మేజర్ న్యూస్) :** ప్రస్తుత విద్యా విధానంలో చదువుతోపాటు సాంకేతిక విప్లవం దూసుకుపోతుందని విద్యార్థులు అన్ని రంగాల్లోనే కూడా ప్రతిభ చూపినట్లయితే భవిష్యత్తు ప్రజ్వరిల్లుతుందని మాజీ మంత్రి, అవంతి ఇంజనీరింగ్ కళాశాల అధినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం రావాడ అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజీ అకాడమీలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిశ్రమలశాఖ మేనేజర్ ఎంవి కరుణాకర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకి పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం నుండి ప్రోత్సాహం కలుగుతుందని, మంచి ఆలోచనాత్మకమైన ఆలోచనలు ఉన్నట్లయితే, దానిని సార్ధకత చేకూర్చుకోవాలని కోరారు. ప్రభుత్వ మహిళా పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మురళీ కృష్ణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో పాలిటెక్నికల్ కోర్సులు చేయడం వల్ల చాలా ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. విద్యార్థులు లేటెస్ట్ టెక్నాలజీని వినియోగించు కోవాలని సూచించారు. కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. క్రీడా విభాగాల్లో రాణించే వారికి మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ ప్రెసిడెంట్ ఎం.జ్ఞానేశ్వరి, జేఎన్టీయూ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. రాజేశ్వరరావు, అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజికల్ అకాడమీ ప్రిన్సిపల్ డాక్టర్ బి మోహన్ రెడ్డి, అవంతి పాలిటెక్నికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ కే.హేమ, అవంతి ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ కే.భాస్కరరావు, అవంతి కళాశాల ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్, ఎవో జి.అశోక్ కుమార్ వివిధ విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, పాల్గొన్నారు.

# కోట్ల ఇలాకాలో మరో రోడ్డుకు శంకుస్థాపన

**పూసపాటిరేగ, మార్చి 12, మేజర్ న్యూస్ :** మాధవమ్మ నిధులతో కొవ్వాడలో మరో భారీ సిసి రోడ్డుకు జనసేన నాయకుడు, కొవ్వాడ సర్పంచు కోట్ల రఘు, శ్రీకారం చుట్టారు. ఇప్పటికే పంచాయతీకి రెండు కోట్ల మేర ఎమ్మెల్యే లోకం నాగ మాధవి నిధులు మంజూరు చేయగా తాజాగా గ్రామంలో ఉన్న ప్రధాన వీధి నుంచి 600 మీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి కూటమి నాయకులతో కలిసి రఘు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ భారీ రోడ్డుతో పాటు కాలువ కూడా అదే స్థాయిలో భారీగా ఉండటంతో రూ.20 లక్షలు మాధవ్ అమ్మ నిధులతో నిర్మిస్తోండగా, మరో 15 లక్షలు తన సొంత సొమ్మును వెచ్చించి అండర్ రోడ్డుతో పాటు కాలువను మరింత సుందిరీకరించే విధంగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు పనులు చేపడుతున్నట్లు కూటమి నాయకులతో కలిసి కోట్ల రఘు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరిసి నాయుడు, కూటమి నాయకులు సత్యం నాయుడు, సీతమ్మ నాయుడు, అప్పలనాయుడు అప్పలనాయుడు, రామకృష్ణ, తాత, త్రినాధ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరంలో 88 మందికి పరీక్షలు



**చీపురుపల్లి మార్చి 12 (మేజర్ న్యూస్) :** మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు, రామలింగాపురం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి పి ఆర్ ఓ నాగరాజు, సిబ్బంది పర్యవేక్షణలో శుక్రవారం జరిగిన నేత్ర వైద్య పరీక్షలకు మంచి స్పందన లభించింది. వైద్య శిబిరంలో 88 మంది పరీక్షలు చేయించుకోగా వారిలో 22 మందిని ఆపరేషన్ కొరకు, 56 మంది కళ్ళజోడు కొరకు ఎంపిక చేయబడ్డారు. ఆపరేషన్ కొరకు ఎంపికైన వారిని పుష్పగిరి ఆసుపత్రి విజయనగరం తరలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇప్పిలి నరసమ్మ, రాము, మానవీయత స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి రామ్మూర్తి నాయుడు పాల్గొన్నారు.

# హోటళ్లపై విజిలెన్స్ దాడులు

– నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్ల పట్టివేత



**భోగాపురం, మార్చి 12 (మేజర్ న్యూస్) :** భోగాపురం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హోటల్లలో వినియోగిస్తున్న గృహ వాడుక సిలిండర్లపై విజిలెన్స్ రెవిన్యూ ఆకస్మిక దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా సవరవిల్లి గ్రామంలో మణికంఠ బేకరీ దుకాణంలో 13 సిలిండర్లతో పాటు, భోగాపురం అపర్ణ హోటల్లో మూడు గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు భోగాపురం రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి వేణుగోపాలకృష్ణ తెలిపారు. సిరెంటులను పట్టుకోవడంతోపాటు సంబంధిత వ్యక్తులపై 6ఘ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో దాడులు కొనసాగిస్తామని ఎవరైనా వాణిజ్య అవసరాలకు గృహవాదిక సిలిండర్లను వినియోగిస్తే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిఐ సింహాచలం, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహారం పంపిణీ



**రామభద్రపురం మేజర్ న్యూస్ 12 మార్చి :** జగర్తలతోనే హెచ్ఐవి నియంత్రణ చేయవచ్చని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు అన్నారు. పౌష్టికాహారం లేక హెచ్ఐవితో బాధపడుతున్న 23 మంది బాధితులకు కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం రామభద్రపురంలో పౌష్టికాహారాన్ని బియ్యం నూనె,పప్పు, చోళ్ళు పిండి గోధుమ రవ్వ, శనగలు, బెల్లం వేరుశెనగలు,మినపప్పు మొదలగునవి పంపిణీ చేశారు ముందుగా అవగాహనకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్డ్ వర్కర్ సరోజిని లక్ష్మీ, లాబీటెక్నిషిన్ సోమేశ్వర రావుల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జీవీఎంసీలో 'చివరి' దందా

**- ముగింపు వేళ బిల్లుల వేటలో ప్రజాప్రతినిధులు - నేడు ఆఖరి స్టాండింగ్ కమిటీ సమావేశంలో - అజెండాలో 193 అంశాలు.. ఇందులో 150 బిల్లులవే..**

విశాఖపట్నం, మేజర్ న్యూస్ : విశాఖపట్నం మహానగర పాలక సంస్థ రాజకీయాల్లో ఇప్పుడు ఒకటే చర్చ సాగుతోంది. ఐదేళ్ల పాటు సాగిన ప్రజాపాలన ఈ నెల 17వ తేదీతో తెరపడనుండటంతో, పదవీ కాలం ముగిసేలోపు వీలైనంత మేర లబ్ధి పొందాలనే తపన కొందరు నాయకుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. పదవి పోతే పవర్ పోతుందనే భయంతో, ఆఖరి గంటల్లో కోట్లాది రూపాయల నిధులకు సంబంధించిన ఫైళ్లను ఆమోదించుకోవడానికి రంగం సిద్ధమైంది. ముఖ్యంగా శుక్రవారం జరగనున్న చివరి స్థాయి సంఘ (స్టాండింగ్ కమిటీ) సమావేశం దీనికి వేదిక కాబోతోంది. ప్రజా ప్రయోజనాల కంటే సొంత ప్రయోజనాలే పరమావధిగా సాగుతున్న ఈ పరిణామాలు ఇప్పుడు నగరంలో హాట్ టాపిక్‌గా మారాయి. 193 అంశాలతో భారీ అజెండా.. అంతా 'బిల్లుల' మయం మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన జరగనున్న ఈ చివరి స్టాండింగ్ కమిటీ సమావేశం కోసం అధికారులు ఒక భారీ అజెండాను రూపొందించారు. మొత్తం 193 అంశాలను ఈ సమావేశంలో చర్చకు పెట్టబోతుండగా, అందులో దాదాపు 150 అంశాలు కేవలం కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపులకు సంబంధించినవే కావడం గమనార్హం. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఒకేసారి ఇన్ని బిల్లుల ఫైళ్లు కదలడం వెనుక పెద్ద ఎత్తున వ్యూహం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గత ఐదేళ్లలో నిబంధనలకు విరుద్ధమని పక్కన పెట్టినవి, నాణ్యత లోపించిందని తిరస్కరించిన పనులకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ఇప్పుడు అజెండాలో చేరడం అధికారుల పనితీరును ప్రశ్నార్థకం చేస్తోంది.

**- ఐదు శాతం కమీషన్..**

రూపాయి బిల్లు క్లియర్ కావాలన్నా ఇప్పుడు పర్సంటేజీలే కీలకంగా మారాయని సమాచారం. 50 లక్షల రూపాయల లోపు విలువైన పనులకు ఆమోదం తెలిపే అధికారం స్టాండింగ్ కమిటీకి ఉండటంతో, దీనిని కొందరు నేతలు ఆదాయ వనరుగా మార్చుకున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఈ ఆఖరి సమావేశంలో ఆమోదించడానికి కాంట్రాక్టర్ల నుంచి 5 శాతం మేర కమీషన్లు డిమాండ్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు ముందస్తు ఒప్పందాలు కుదిరిన ఫైళ్లనే అజెండాలో చేర్చారని, డబ్బులు అందని ఫైళ్లను ఇప్పటికీ పక్కనే ఉంచారని కార్పొరేషన్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పదవి నుంచి దిగిపోయే ముందు అందినంత సొమ్ము చేసుకోవాలనే ఆత్రుత స్పష్టంగా కనిపిస్తోంది. జీవీఎంసీలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు మొత్తం వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతున్నాయి. పదవి వీడే ముందు 'చివరి అవకాశం'గా భావించి చేస్తున్న ఈ ప్రయత్నాలు నగరాభివృద్ధి కంటే వ్యక్తిగత జేబులు నింపుకోవడానికేననేది బహిరంగ రహస్యం.

# గణేష్ నగర్ లో యువకుడు ఆత్మహత్య




**మధురవాడ, మార్చ్ 12, మేజర్‌న్యూస్:** మధురవాడలో శివశక్తినగర్ రోడ్డు లోని గణేష్ నగర్ లో ఒక యువకుడు బలవన్మరణానికి పాల్పడి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. చింతపల్లి మండలం జి కే వీధికి చెందిన తాడి ప్రవీణ్ కుమార్ (27) గురువారం ఆత్మహత్య కు పాల్పడనట్లు పీఎంపాలెం పోలీసులు గుర్తించారు. మృతుడు గత ఆరేళ్లుగా మధురవాడలో సంతోషి అనే మహిళతో సహజీవనం కొనసాగిస్తున్నాడు. జీవీఎంసీ వద్ద రాత్రి పూట సెక్యూరిటీ విధులు నిర్వహిస్తూ పగలు కూలి పనులు చేస్తూ ఉంటాడు. సాయంత్రం తన నివాసంలో ఎవరూ లేని సమయంలో ప్రవీణ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పీ.ఎం.పాలెం సిఐ జి.బాలకృష్ణ ఆదేశాలతో ఎస్ఐ. జి సంతోష్, పీఎంపాలెం పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృత దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం కేజీహెచ్ ఆసుపత్రి కి తరలించారు. అనంతరం ప్రవీణ్ తో సహజీవనం ఉంటున్న సంతోషి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ట్రాఫిక్ సోల్జర్ ..

**- గత ఏడాది గాజువాకలో ప్రారంభం - సత్ఫలితాలు ఇస్తున్న కొత్త ప్రయత్నం - ఇతర ప్రాంతాలకు విస్తరణకు చర్యలు - యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలి - ట్రాఫిక్ సమస్యలకు వినూత్న పరిష్కారం - నగర ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మరో అడుగు - ప్రజల సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ - సేవా భావంతో యువతకు అవకాశం**

**(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)**








విశాఖలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నట్లు విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. ఇందుకోసం గత ఏడాది గాజువాక ట్రాఫిక్ సిఐ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సోల్జర్ యూనిట్ సత్ఫలితాలు ఇస్తుందని పేర్కొన్నారు. ఈ యూనిట్లో యువతను తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విశాఖ జిల్లాలోని అలాగే నగరంలోని ఇతర ప్రాంతాలలో ఈ యూనిట్ లను ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. విశాఖలో పెరుగుతున్న జనాభా కారణంగా వాహనాల సంఖ్య అంతకంతకు పెరుగుతూ ఉందని చెప్పారు. ఈ కారణంగా ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరుగుతుందని తెలిపారు. రద్దీగా ఉండే జంక్షన్ ల తో పాటు ఇతర ప్రాంతాలు సైతం ట్రాఫిక్ రద్దీలో చిక్కుకుంటున్నాయని పేర్కొన్నారు. సరిపడా పోలీస్ సిబ్బంది లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు చేపడుతున్న చర్యలు ఫలితాలు ఇస్తున్నప్పటికీ కూడా మళ్లీ పరిస్థితి మొదటికి వస్తుందని అన్నారు. అయితే గాజువాకలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సోల్జర్ యూనిట్ పనితనం చక్కటి ఫలితాలు ఇచ్చిందని స్పష్టం చేశారు. ఇప్పుడు ఈ మోడల్ అన్ని జిల్లాలకు విస్తరిస్తే చాలా ప్రయోజనం ఉంటుందని తెలిపారు. అయితే ప్రస్తుతం విశాఖలో దృష్టి సారించినట్లు తెలిపారు. పూర్ణ మార్కెట్, జగదాంబ జంక్షన్, ఆర్ టి సి కాంప్లెక్స్, మద్దిలపాలెం, హనుమంత జంక్షన్, కార్ షెడ్ వంటి ప్రాంతాలతో పాటు నగరంలోని ఇతర ప్రాంతాలలో నేడు ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని చెప్పారు. కిలోమీటర్ మేర ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందని అన్నారు. ట్రాఫిక్ సమస్యల వల్ల వాహనదారులకు కానీ లేదా పాదచారులకు కానీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రమాదాలు జరగకుండా ప్రణాళిక బద్ధంగా అన్ని చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే ట్రాఫిక్ సోల్జర్ యూనిట్ ఇక అన్ని ప్రాంతాలలో విస్తరిస్తామని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులు చేస్తున్న ప్రయత్నాలకు పూర్తిగా సహకరించాలని కోరారు. తమకు సంబంధం లేనట్లుగా, తమది కాదు అన్నట్లుగా వ్యవహరించకుండా, పూర్తిస్థాయిలో విశాఖ పోలీసులకు ప్రజల సహకరించి ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు సహకరించాలని అన్నారు. ఈ యూనిట్లో చేరేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అయితే ఈ యూనిట్లో మైనర్లను తీసుకోవడం జరగదు అన్నారు. విశాఖ ప్రజలు కూడా విజ్ఞతతో ఆలోచించి, ట్రాఫిక్ రద్దీ లేకుండా ఉండే విధంగా తమ వంతు సహకారాన్ని అందించాలని అభ్యర్థించారు.

# అనంతగిరి శిఖరంపై ఆధ్యాత్మిక వేడుకల సందడి

**- 14న రాజగోపుర ప్రతిష్ఠ... - భక్తులకు ప్రత్యేక దర్శనావకాశం - అనంతగిరిలో వెంకటేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవాలు ప్రారంభం - మేఘాల హోటల్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడి**



**డాబాగార్డెన్స్, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా గంట్యాడ మండలం ఎగువ కొండపర్తి ప్రాంతంలో వైకుంఠ శిఖరంపై నిర్మితమైన అనంత వేంకటేశ్వర స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవాలు గురువారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమైనట్లు ఆలయ ధర్మకర్తలు చిల్లా శ్రీనివాస్ రెడ్డి, పీవీఆర్ సురేష్ తెలిపారు. విశాఖలోని హోటల్ మేఘాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సముద్ర మట్టానికి సుమారు 3333 అడుగుల ఎత్తులో అనంతగిరి వైకుంఠ శిఖరంపై ఈ ఆలయాన్ని నిర్మించామని చెప్పారు. ఆలయ నిర్మాణ వ్యవస్థాపక ధర్మకర్తలుగా కర్రి సముద్రారెడ్డి (సాగర్), శ్రీవిద్య దంపతులు వ్యవహరిస్తున్నారని వివరించారు. ఆగమ శిల్పశాస్త్ర నిపుణుడు చామర్తి బాలభాస్కరన్ స్థపతి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం జరుగుతుండగా, 2022 ఏప్రిల్ 7న చామర్తి శ్రీధరాచార్య స్వామి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనానుభూతిని కలిగించేలా ఈ పుణ్యక్షేత్రాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. తాటిపూడి జలాశయం సమీపంలోని అనంతగిరి శిఖరంపై నిర్మాణమవుతున్న ఈ ఆలయానికి చేరుకునే మార్గం అరకు మార్గంలోని కాశీపట్నం నుంచి 36 మలుపులు, సుమారు 18 కిలోమీటర్ల ఘాట్ రోడ్డో తిరుమల మార్గాన్ని తలపించే విధంగా ఉంటుందని వివరించారు. ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలు ఈ నెల శనివారం వరకు కొనసాగనున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 14న ఉదయం 9:06 గంటలకు ప్రధాన రాజగోపుర ప్రతిష్ఠ, పన్నిద్రాళ్వార్ రామానుజ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గురువారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించామని తెలిపారు. 14న ఉదయం 6 గంటలకు గర్తన్యాసం, శాంతి హోమాలు నిర్వహించి, అనంతరం ఉదయం 9 గంటల 6 నిమిషాలకు రాజగోపుర కలశ యంత్ర ప్రతిష్ఠ, విగ్రహావిష్కరణ, పూర్ణాహుతి, చక్రస్నానం, ద్వారప్రవేశం కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు వెంకటేశ్వర స్వామివారి శాంతి కళ్యాణం నిర్వహించి, ప్రముఖులకు సత్కార కార్యక్రమాలు కూడా చేపడతామని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.




# అతి త్వరలో ఆరు వరుసల జాతీయ రహదారి

**- నితిన్ గడ్కారితో భేటి అయిన రామ్మోహన్ నాయుడు. - - నరసన్నపేట టు ఇచ్చాపురం ఆరువసరాల జాతీయ రహదారి ఆవశ్యకతను వివరించిన రామ్మోహన్ నాయుడు. - నవభారత్ కూడలిలో ఫ్లై ఓవర్, అండర్ పాస్ వంతెన అవసరాన్ని వివరించిన సిక్కోలు ఎంపి. - కళింగపట్నం - శ్రీకాకుళం - పార్వతీపురం, గార - అలికాం - బత్తిలి రహదారులను జాతీయ రహదారులుగా మార్చాలని వినతి. - హామీ ఇచ్చిన కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కారి. - తన శాఖకు నివేదిక సిద్ధం చెయ్యాలని ఆదేశాలు. - పాతపట్నం నీలమణి దుర్గ ఫ్లై ఓవర్ డిజైన్ మార్పులకు అంగీకరించినందుకు కృతజ్ఞత తెలిపిన రామ్మోహన్ నాయుడు.**



**శ్రీకాకుళం జిల్లా, మార్చి 12, మేజర్‌న్యూస్** : కేంద్ర రోడ్డు రవాణా, మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారిని అయన కార్యాలయంలో గురువారం నాడు కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు భేటి అయ్యారు. పార్లమెంట్ రెండవ విడత బడ్జెట్ సమావేశాల తీరుపై ఇరువురు మంత్రులు కాసేపు చర్చించుకున్నారు. అనంతరం శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులను నితిన్ గడ్కారి దృష్టిలో రామ్మోహన్ నాయుడు ఉంచారు. ఇందులో ప్రధానంగా.. జాతీయ రహదారి - 16లోని నరసన్నపేట నుండి ఇచ్చాపురం వరకు సుమారు వంద కిలోమీటర్ల రహదారిని ఆరు వరుసలు చెయ్యాల్సిందిగా కోరారు. జిల్లాలో మూలపేట పోర్టు శరవేగంగా నిర్మాణం అవుతుండటంకి తోడు.. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పట్టణాలు సైతం అభివృద్ధి చెందుతున్న తరుణంలో, భవిష్యత్ అవసరాలకు, ట్రాఫిక్ నియంత్రణకు ఆరు వరుసల జాతీయ రహధాని అత్యంత అవశ్యం అని పరిస్థితులను రామ్మోహన్ నాయుడు వివరించారు. నరసన్నపేట నుండి ఇచ్చాపురం వరకు ఉన్న ఫ్లై ఓవర్లు అన్ని ఇప్పటికే ఆరువరుసలుగా ఉండటంతో.. కేవలం రహదారులను విస్తరణ చేస్తే సరిపోతుందని తెలిపారు. అదేవిధంగా శ్రీకాకుళం నగరంలోని నవభారత్ కూడలి వద్ద ఫ్లై ఓవర్ లేదా అండర్ పాస్ వంతెన నిర్మాణం గురించి నితిన్ గడ్కారి తో ప్రత్యేకంగా చర్చించారు. శ్రీకాకుళం నగరానికి సంబంధించి జాతీయ రహదారి గతంలో నవభారత్ కూడలి నుండి ప్రారంభమై.. నగరం మధ్యలో నుండి వెళ్లేదని.. కాని నగరానికి వెలుపల అన్ని వసతులతో జాతీయ రహదారి విస్తరణ జరిగిన తరువాత.. ప్రధాన కూడలిగా ఉన్న నవభారత్ జంక్షన్ లో ఎలాంటి అండర్ పాస్ కానీ, ఫ్లై ఓవర్ కాని నిర్మాణం జరగకపోవడం వల్ల స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అప్రమత్తంగా ఉన్నా ప్రమాదాలు సైతం జరుగుతూ ఉన్నాయని.. ఈ నేపథ్యంలో జాతీయ రహదారిలో నవభారత్ కూడలి ఉన్న కి.మీ.నెం.609o600 వద్ద ఫ్లైఓవర్ లేదా వాహన అండర్‌పాస్ ను త్వరితగతిన ఏర్పాటు చెయ్యాలని నితిన్ గడ్కారిని కోరారు. వినతి పత్రాన్ని అందించారు. అలాగే రాష్ట్ర రహదారులుగా ఉన్న కళింగపట్నం - శ్రీకాకుళం - పార్వతీపురం 145 కిలోమీటర్లు , గార - అలికాం - బత్తిలి 118 కిలోమీటర్ల లైన్లను జాతీయ రహదారులుగా మార్చాలని రామ్మోహన్ నాయుడు కోరారు. పాతపట్నం నీలమణి దుర్గ ఆలయం వద్ద నిర్మితమవుతున్న ఫ్లై ఓవర్ వద్ద సాధారణంగా ఉండే ఫ్లై ఓవర్ ఆకృతి గా కాకుండా.. ఆలయం అందరికి కనబడే విధంగా పిల్లర్ తరహా ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగే విధంగా డిజైన్ లో మార్పుకు అంగీకరించినందుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రులు ఇరువురు జిల్లా పరిస్థితులు, అవసరాలపై సుదీర్ఘంగా చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో రహదారుల ప్రాధాన్యత ఎంతో ఉంటుంది అని నమ్మే ఎన్డియే సర్కారు.. తప్పక ఈ ప్రాజెక్ట్ లను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తన శాఖ సిబ్బందికి సంబంధిత ప్రాజెక్టులపై క్షేత్ర స్థాయి పరిస్థితులతో కూడిన నివేదికను సిద్ధం చెయ్యాలని నితిన్ గడ్కారి ఆదేశించారు. నితిన్ గడ్కారి హామీతో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే.. మరింత వేగంగా వృద్దివైపు బలమైన అడుగులు వేయ్యొచ్చని స్పష్టం చేశారు.

## నరసన్నపేటలో వైకాపా ఆవిర్భావ వేడుకల-





**నరసన్నపేట, మార్చి 12, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నరసన్నపేట లో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు ధర్మాన కృష్ణదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు. జై జగన్ నినాదాల మధ్య వైఎస్ఆర్ జంక్షన్‌కు చేరుకున్న ధర్మాన కృష్ణదాస్, అక్కడ ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి వెన్నంటి ఉన్న కార్యకర్తలందరికీ ఈ సందర్భంగా ధర్మాన కృష్ణదాస్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి లోకి భారీగా చేరికలు

## నరసన్నపేటలో కూటమికి గట్టి ఎదురు దెబ్బ



**నరసన్నపేట, మార్చి 12, మేజర్‌న్యూస్** :వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేళ నరసన్నపేట నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారాయి. కూటమి ప్రభుత్వం పై విసుగు చెంది వైస్సార్ పార్టీకి ఆకర్షితులై కూటమికి చెందిన భారీ సంఖ్యలో నేతలు, కార్యకర్తలు వైస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. కూటమికి షాక్.. వంద మంది కార్యకర్తల చేరికటీడీపీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డేపు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల పాపారావు ఆధ్వర్యంలో పోలాకి మండలం కొత్తరేవు గ్రామానికి చెందిన సుమారు 100 మంది టీడీపీ, జనసేన కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ మాజీ ఉప ముఖ్యమంత్రి, వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ , యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. క్షేత్రస్థాయిలో పార్టీకి లభిస్తున్న ఆదరణకు ఈ చేరికలే నిదర్శనమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, మిత్తన శ్రీనివాస్, అడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాలరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

-స్వర్గీయ బొడ్డెపల్లి రాజగోపాల్ రావు గారి జయంతి సందర్భంగా వారి సేవలను స్మరిస్తూ ఘన నివాళులు అర్పిస్తున్నాను



**శ్రీకాకుళం, మార్చి 12 మేజర్‌న్యూస్** : బొడ్డేపల్లి రాజగోపాలరావు అంటే ఒక వ్యక్తి కాదు.. ఒక వ్యవస్థ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాజగోపాలరావు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఆరు సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై జిల్లా ఖ్యాతిని ఢిల్లీలో ఇనుమడింపజేసిన వ్యక్తని ప్రశంసించారు. శ్రీకాకుళం జిల్లాకు వంశధార ప్రాజెక్టును తీసుకురావడంలో ముఖ్యభూమిక పోషించినట్లు కొనియాడారు. ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లా సమగ్ర అభివృద్ధి చేయడంలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. అదే స్ఫూర్తితో నేడు అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.

# ఎంపీ కృషితో..

## -పాతపట్నంలో రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ కు హాల్ట్



**పాతపట్నం ,మార్చి 12, మేజర్ న్యూస్:**కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషితో.. పాతపట్నంలో రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ కు హాల్ట్ కలిగింది. గత కొన్ని సంవత్సరాలుగా పాత ´పట్నంలో రాజరాణి ఎక్స్ప్రెస్ కు హాల్ట్ కల్పించాలని ఎంతోమంది కోరినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పాతపట్నం టిడిపి నాయకుడు సైలాడ సతీష్ ఆయన దృష్టిలో పెట్టడంతో ఎంపీ రామ్మోహన్ నాయుడు పాతపట్నంలో హాల్ట్ కోసం రైల్వే మంత్రితో చాలా సార్లు మాట్లాడి ఎట్టకేలకు పాతపట్నంలో రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ కు హాల్ట్ సాధించారు. పాతపట్నంలో హాల్ట్ లేకపోవడంవలన గంగువాడ లేదా పర్లాకిమిడి వెళ్లి ఎక్కేవారు ఇప్పుడు ఆ సమస్య లేకుండా పాతపట్నంలోనే ఎక్కి ప్రయాణం చేసేలా చేసిన ఎంపీ రామ్మోహన్ నాయుడుకు పాతపట్నం మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.




## మక్కువ పిహెచ్‌సిలో హెచ్‌పివి వ్యాక్సిన్ ప్రారంభం



**మక్కువ, మార్చి 13, (మేజర్ న్యూస్) :** మండల కేంద్రమైన మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం హెచ్‌పివి వ్యాక్సిన్ వేసే కార్యక్రమం ప్రారంభించారు. ఈ మేరకు పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ శివాజీ నాయుడు , డాక్టర్ సాయి తేజ బాలికలకు వ్యాక్సిన్ వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలు లోపు వయస్సు కలిగిన ప్రతీ బాలికలు తప్పనిసరిగా హెచ్ పి వి వ్యాక్సిను వేయించుకోవాలని వారు కోరారు. ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల గర్భాశయ ముఖ క్యాన్సర్ నుంచి ముందు జాగ్రత్తగా రక్షణగా ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ, ఏ సరోజిని , స్టాఫ్ నర్స్, ఫార్మాసిస్ట్, ఏ ఎన్ ఎంతో పాటు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ కార్యక్రమం రాష్ట్రం అంతట ఒక పండుగలా జరుగుతుంది

### – ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** జనసేన సభ్యత్వం కార్యక్రమం రాష్ట్రం అంతటా పండగ లాగా జరుగుతుందని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలకొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారుగా 8000 సభ్యత్వాలు జరిగాయని, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకుతీసుకెళ్తున్న జనసేన సాధక్ లకు, కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు తెలియజేశారు. 400 రూపాయలతో సభ్యత్వం పొందితే రానున్న రోజుల్లో పార్టీ నుండి చేపట్టబోయే కార్యక్రమాలలో ప్రాధాన్యత ఉంటుందని, అలానే ప్రమాద బీమా కింద 5 లక్షల రూపాయలు కార్యకర్త కుటుంబానికి భరోసా కలుగుతుందన్నారు. పాలకొండ నియోజకవర్గంలో సుమారుగా 35 లక్షల రూపాయల సాయం జనసేన కార్యకర్తల కుటుంబాలకు అందించాం అన్నారు. మార్చి 17 వరకు జరిగే జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందరూ కూడా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు.

## ఎండల తీవ్రత పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### – అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దు – ప్రజలకు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి విజ్ఞప్తి



**పార్వతీపురం,మార్చి 12 : మేజర్ న్యూస్ :** జిల్లాలో వేసవి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దని, వడగాల్పుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా చిన్నారులు, పశువుల సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారుల సంరక్షణలో భాగంగా అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పిల్లలకు ధారాళంగా సురక్షితమైన తాగునీటిని నిరంతరం అందించాలని సూచించారు. గదులు చల్లగా, తగినంత గాలి వెలుతురు వచ్చేలా చూడాలన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉండే సమయాల్లో పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ బయట తిరగనివ్వకూడదని చెప్పారు. చిన్నారులకు తాజా పండ్లు, మజ్జిగ, ఓ.ఆర్.ఎస్ వంటి ద్రవపదార్థాలు అందజేయాలని, వదులుగా ఉండే కాటన్ బట్టలు మాత్రమే వేసేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ప్రతి కేంద్రంలోనూ అత్యవసర ప్రథమ చికిత్స సామగ్రిని అందుబాటులో ఉంచాలని అన్నారు. అలాగే పశువులు కూడా వేసవిలో వడదెబ్బకు గురై మరణించే అవకాశం ఉన్నందున పశుపోషకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పశువులను కేవలం ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే మేతకు బయటకు తీసుకెళ్లాలన్నారు. పశువులను ఎండ తగలకుండా షెడ్లలో లేదా దట్టమైన చెట్ల నీడలో ఉంచాలని, షెడ్ల చుట్టూ తడి గొనె సంచులు కట్టడం లేదా ఫ్యాన్లు/ఫాగర్స్ ఏర్పాటు చేసి లోపల వాతావరణం చల్లగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు.

ప్రతి పశువుకు రోజుకు సుమారు 60-70 లీటర్ల పరిశుభ్రమైన చల్లని తాగునీరు అందుబాటులో ఉంచాలని, పచ్చిగడ్డితో పాటు ఖనిజ లవణాల మిశ్రమాన్ని అందించడం ద్వారా వడదెబ్బ నుంచి రక్షించవచ్చని పేర్కొన్నారు. పశువులకు ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే దగ్గరలోని పశువైద్యశాలను లేదా రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## గ్యాస్ కొరత లేదు ఆందోళన చెందవద్దు

### – అసత్య ప్రచారాలు నమ్మొద్దు : మండల తహసీల్దార్ డి.రవి



**పాచిపెంట, మార్చి 12, మేజర్ న్యూస్ :** గ్యాస్ కొరత లేదని అసత్య ప్రచారాలు నమ్మవద్దని అలాగే ప్రజలు ఎవ్వరు కూడా ఆందోళన చందనవసరం లేదని మండల తాసిల్దార్ డి రవి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో డి రవి మాట్లాడుతూ ఇరాన్ -అమెరికా, ఇజ్రాయిల్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా భారతదేశంలో గ్యాస్ కొరత ఏర్పడిందని సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను మండల ప్రజలు నమ్మవద్దని అన్నారు. గురువారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వినియోగదారులు ఆందోళనకు గురికా వద్దన్నారు. వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా ఎల్పిజి గ్యాస్ నిలవలు ఉన్నట్లు తెలిపారు. ఆయన గ్యాస్ గోడౌన్ తనిఖీ నిర్వహించారు. సరిపడ గ్యాస్ నిలవలు ఉన్నాయని ఆయన తెలియజేశారు. ఒకవేళ గ్యాస్ కొరత ఏర్పడితే వినియోగదారులు జిల్లా కంట్రోల్ రూమ్ కు కాల్ చేసి సమస్యను తెలియజేస్తే పరిష్కార మార్గం చూపిస్తారని ఆయన తెలిపారు. కంట్రోల్ రూం నెంబర్ 7013060665 తెలియజేశారు. అవసరమైన వ్యక్తులు పై నెంబర్కు కాల్ చేస్తే గ్యాస్ కొరత లేకుండా చూస్తారని తెలిపారు. ఒకవేళ ఎవరైనా అధిక ధరకు విక్రయించినట్లయితే పై నెంబర్కు కాల్ చేసి ఫిర్యాదు చేస్తే 24 గంటలలోపు పరిష్కారం చేస్తూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అయిన తెలియజేశారు. అందువలన గ్యాస్ కొరత లేదని ప్రజలు తెలుసుకోవాలని ఆయన అన్నారు.

## గ్యాస్‌కి ఆందోళనవసరం లేదు

### – తహసీల్దార్ రాధాకృష్ణమూర్తి



**పాలకొండ (మేజర్ న్యూస్) :** గ్యాస్ కోసం ఎవరో ఆందోళన చేయవలసిన అవసరం లేదని తహసీల్దార్ రాధాకృష్ణమూర్తి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ ని ఆయన తనిఖీ చేశారు అక్కడున్న వినియోగదారులతో మాట్లాడి ఎవరో గ్యాస్ కోసం ఆందోళన చదవవలసిన అవసరం లేదన్నారు బుక్ చేసుకున్న వారందరికీ గ్యాస్ సకాలంలో వస్తుందన్నారు గ్యాస్ అధిక ధరకు విక్రయిస్తున్నారా అను వివరాలు ఆరా తీశారు అలాంటిదేమీ లేదని వినియోగదారులు చెప్పారు గ్యాస్ బుకింగ్ చేసుకున్న వారందరికీ సకాలంలో అందించాలని ఏజెన్సీ సిబ్బందిని ఆదేశించారు సంక్షేమ వసుగృహాలకు, హోటల్కు అలాగే ప్రజలు వినియోగానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఏమైనా గ్యాస్‌కి సంబంధించి సమస్యలు ఉంటే పార్వతిపురం జిల్లా సివిల్ సప్లై అధికారులు కంట్రోల్ రూమ్7013060655 తెలియపరచాలన్నారు.

## గాదెలవలసలో డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమ నిర్వహణ

### ఎస్సై హేమలతకు ఘనంగా సత్కరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



**సీతానగరం మార్చి 12 మేజర్ న్యూస్ :** మత్తుపదార్థాల వైపు విద్యార్థులు వెళ్లవద్దని ఎస్ఐ హేమలత తెలిపారు. గురువారంనాడు మండలంలోని గాదెలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీతానగరం పోలీసులు నిర్వహించారు. డ్రగ్స్ వాడితే శరీరం మరియు మెదడు దెబ్బతిని ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. ఒకసారి డ్రగ్స్ కు అలవాటు పడితే మానడం చాలా కష్టమన్నారు. డ్రగ్స్ వాడే కుటుంబంలో గొడవలు, ఆర్థిక సమస్యలు వస్తాయన్నారు. డ్రగ్స్ వాడటం అమ్మడం భారతదేశంలో నేరమన్నారు.డ్రగ్స్ వాడితే చదువు, ఉద్యోగం, జీవితం అన్నీ నాశనమవుతాయన్నారు. యువత సన్మార్గంలో ప్రయాణించి ఇటువంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ కు నో చెప్పండి-ఆరోగ్యానికి యెస్ చెప్పండి,డ్రగ్స్ కాదు, మంచి జీవితం కావాలీ,యువత శక్తి దేశ భవిష్యత్తు -- డ్రగ్స్ దూరం పెట్టండి, డ్రగ్స్ లేకుండా జీవితం సంతోషంగా ఉంటుందన్నా సందేశాలను వివరించారు. విద్యార్థిని విద్యార్థులు ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మూడడ్ల శంకరరావు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని డ్రగ్స్ వద్దు బ్రో అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీతానారం ఎస్సై హేమలతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరరావు, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా సత్కరించారు.

## చరిత్ర తిరగరాసేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

**– భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ**



**భోగాపురం, మార్చి 12, మేజర్ న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి పరిపాలన ఎన్నో కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందని, అదే బాటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన కూడా కొనసాగడం అభినందనీయమని వైకాపా భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భోగాపురంలో వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు సుందర హరీష్, బైరెడ్డి ఎర్రప్పలనారాయణ, పోలిపల్లి సర్పంచ్ కర్రోతు వెంకటరమణ, కౌలువాడ సర్పంచ్ ప్రతినిధి కొత్తయ్య రెడ్డి, రామచంద్రపేట సర్పంచ్ ప్రతినిధి రమణ, ముంజేరు సర్పంచ్ పూడి నూకరాజు, సవరవల్లి ఎంపీటీసీ పట్నా తాతయ్యలు, శీరపు గురునాథరెడ్డి, దాట్ల శ్రీనివాసరాజు, పతివాడ రామకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రను తిరగరాసే శక్తి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే



**బాడంగి, మార్చి 12 (మేజర్ న్యూస్) :** దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి చేపట్టిన ప్రజాహిత పరిపాలన కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందని, అదే ప్రజా సంక్షేమ మార్గంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలన కూడా గతంలో కొనసాగింది అని బాడంగి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై. శివప్రసాద్, జడ్పీటీసీ పెద్దింటి రామారావు పేర్కొన్నారు.గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాడంగి పట్టణంలోని యూనియన్ బ్యాంక్ సమీపంలో ఉన్న డా. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు వైఎస్సార్, మరియు వైకాపా పార్టీ అందించిన ప్రజా సంక్షేమ పాలనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గుణుపూరు లక్ష్మణ, యందవ బంగారు రాజు, తెంటు మధుసూదనరావు, మరిపి శంకర్రావు, తెంటు రామినాయుడు, గొర్లి శంకర్రావు, బి. రమేష్ గొల్లాది సర్పంచ్ ప్రతినిధి శంకర్రావు తదితర తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మెట్టమ్మ తల్లి ప్రతిష్ట

**బొబ్బిలి మండలం ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంభంగి**



**బొబ్బిలి, మార్చి 12 (మేజర్ న్యూస్) :** మండలంలోని మెట్టవలస గ్రామంలో శ్రీశ్రీశ్రీ మెట్టమ్మ తల్లి ప్రతిష్ట ఉత్సవాల ఆహ్వానం మేరకు మాజీ శాసనసభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరయ్యారు. తఈ కార్యక్రమంలో ఆయన వెంట బొబ్బిలి మండల వైఎస్సార్సీపి పార్టీ అధ్యక్షులు తమ్మిరెడ్డి దామోదర్, అడ్వకేట్ రూంకాన ప్రసాద్ బొబ్బిలి మండల వైస్ ఎంపీపీ అరసాడ శంకర్రావు గారు, మరియు మెట్టవలస గ్రామ సర్పంచ్ పువ్వల మాధవరావు, మాజీ సర్పంచ్ పువ్వల నర్సింగ్ రావు, ఎక్స్ ఎంపిటిసి మీసాల శ్రీను, మెట్టవలస గ్రామ వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, శ్రీనివాసు, కృష్ణమూర్తి, సత్య రావు, తవుడు, చందు,మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సర్వేనెంబరు 52లో ఇళ్లకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

## నెల్లిమర్ల నగరపంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశంలో కౌన్సిలర్లు డిమాండ్



**నెల్లిమర్ల, మార్చి 12, (మేజర్ న్యూస్) :** సర్వేనెంబరు 52లో ఇళ్ల లబ్ధిదారులకు రెవెన్యూ శాఖ పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కౌన్సిలర్లు కోరారు. నెల్లిమర్ల నగరపంచాయతీ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ బంగారు సరోజిని అధ్యక్షతన గురువారం వాడీవేడిగా సాగింది. పట్టణ అభివృద్ధి, హౌసింగ్, రెవెన్యూ అంశాలపై కౌన్సిలర్లు తమ గళాన్ని వినిపించారు. ముఖ్యంగా సర్వే నంబరు 52లో ఇళ్ల నిర్మాణాలకు పొజిషన్ సర్టిఫికెట్ల మంజూరు అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది. హౌసింగ్ మరియు పొజిషన్ సర్టిఫికెట్లు, హౌసింగ్ అంశంపై జరిగిన చర్చలో భాగంగా అధికారులు మాట్లాడుతూ.. నగరపంచాయతీ పరిధిలో మొత్తం 298 ఇళ్లు మంజూరయ్యాయని, అయితే అందులో కేవలం 140 ఇళ్లకు మాత్రమే పొజిషన్ సర్టిఫికెట్లు అందాయని వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లెంక హైమావతి మాట్లాడుతూ, గత ప్రభుత్వాల హయాంలో సర్వే నంబరు 52లో మంజూరైన ఇళ్లకు రెవెన్యూ అధికారులు పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం పూరిపాకలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ సముద్రపు రామారావు మాట్లాడుతూ, జరజాపుపేట బీసీ కాలనీలో గతంలో కనకల నారాయణరావు దానం చేసిన స్థలానికి కూడా రెవెన్యూ అధికారులు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని సభ దృష్టికి తెచ్చారు.

**టిడ్కో ఇళ్లపై స్పష్టత :** ఏపీ టిడ్కో జేఈ వెంకటరమణ సమావేశంలో పాల్గొని కీలక విషయాలు వెల్లడించారు ఏప్రిల్ నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించకపోతే ప్రభుత్వం కాంట్రాక్టును రద్దు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే పూర్తయిన ఇళ్లను ఉగాది పర్వదినం నాటికి ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోందని చెప్పారు. డబ్బులు చెల్లించి, ఇళ్లు మంజూరు కాని పక్షంలో ఆ మొత్తాన్ని ప్రభుత్వం బాధితులకు వాపసు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. వీఎంఆర్‌డీఏ నిధులను ఒకే కాలనీకి ఎక్కువగా కేటాయించడంపై కౌన్సిలర్ హైమావతి అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్ని కాలనీలకు సమానంగా నిధులు కేటాయించాలని కోరారు. నగరపంచాయతీలో ఆశీలు వసూలు చేస్తున్న ఆదాయం కంటే, వసూలు చేసే సిబ్బందికి ఇచ్చే జీతాలే ఎక్కువగా ఉంటున్నాయని కౌన్సిలర్లు ఎత్తిచూపారు. ఆశీలు పాట (టెండర్) తగ్గించి వేస్తేనే నగరపంచాయతీకి నికర ఆదాయం వస్తుందని సూచించారు. ఔట్ సోర్సింగ్ పోస్టులపై కీలక తీర్మానం చేశారు. నగరపంచాయతీలో ఖాళీగా ఉన్న 10 ఔట్ సోర్సింగ్ పోస్టులను 20కి పెంచాలని కౌన్సిల్ తీర్మానించింది. ఈ పోస్టుల్లో చేరే వారికి సగం జీతం కేటాయించి, ఒక్కో కౌన్సిలర్‌కు ఒక పోస్టు చొప్పున కేటాయించాలని సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో కమిషనర్ ఎస్. జనార్ధనరావు, వైస్ చైర్మన్ కారుకొండ వెంకట కృష్ణారావు, ఇతర అధికారులు మరియు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## జరజాపుపేటలో ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం



**నెల్లిమర్ల, మార్చి 12, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక వైసిపి శ్రేణులు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని పార్టీ పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. నగరపంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో పాటు, కౌన్సిలర్లు, కార్యకర్తలు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సముద్రపు రామారావు మాట్లాడుతూ దివంగత నేత వైఎస్సార్ ఆశయ సాధనే లక్ష్యంగా, ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ పార్టీని స్థాపించారని గుర్తు చేశారు.

రాష్ట్రంలో కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాయంటే అది కేవలం జగనన్న వల్లే సాధ్యమైందని కొనియాడారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ వేడుకల్లో కౌన్సిలర్ తుమ్ము భారతి, నాయకులు మన్యపురి మోహన్, నల్లి శ్రీనివాసరావు, నల్లి శివ, తుమ్ము నారాయణమూర్తి పాల్గొన్నారు.

## స్వర్ణ గ్రామ కార్యాలయాలను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి, ఎంపీడీవో



**బాడంగి, మార్చి 12 (మేజర్ న్యూస్) :** మండలంలోని బాడంగి, భీమవరం, గజరాయనివలస స్వర్ణ గ్రామ కార్యాలయాలను గురువారం ప్రత్యేక అధికారి ఎం. కిరణ్ కుమార్ మరియు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ కలిసి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో నిర్వహణ, రికార్డుల పరిరక్షణ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రతి స్వర్ణ గ్రామ కార్యాలయంలో 10 రకాల రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఇకపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో ప్రతి నెల స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. అలాగే సిబ్బంది అందరూ సకాలంలో కార్యాలయాలకు హాజరుకావాలని ఆదేశించారు. హౌస్ ట్యాక్స్ వసూళ్లు, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, బంగారు కుటుంబాలు మరియు ఈ-కేవైసీ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున గ్రామాల్లో తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పశుసంపద, పక్షులు మరియు ఇతర జీవులకు కూడా తాగునీటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో స్వర్ణ గ్రామ కార్యాలయాల సిబ్బందికి సూచించారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**చీపురుపల్లి మార్చి 12 మేజర్ న్యూస్ :** వేతనదారులు పనిచేసే చోట వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చీపురుపల్లి కార్మిక శాఖ సహాయ అధికారి ఎన్ విజయశ్రీ కోరారు. స్థానిక విలేకరులతో ఆమె శుక్రవారం మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ వేతనదారులతో సమావేశమయ్యామని తెలిపారు. పెరుగుతున్న ఎండలు కారణంగా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎండలు కారణంగా పనిచేసే చోట తాగునీరు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే ఎండ



తగలకుండా తెల్లనివస్త్రం తలపై వేసుకొని పని చేయడం శ్రేయస్కరమన్నారు.

# బొబ్బిలిలో గడపగడపకు భారత కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమానికి ప్రజాదరణ



**బొబ్బిలి, మార్చి 12: మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరింత బలపడడం ద్వారానే తమ సమస్యలు పరిష్కరించబడతాయని గడపగడపకు సిపిఐ కార్యక్రమంలో ప్రజలే చెబుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. గురువారం పట్టణం స్వామి వారి వీధి నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు గడపగడపకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విరాళాల సేకరణ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ ఆధ్వర్యంలో చేపట్టారు. నేడు దేశములో రాష్ట్రంలో పాలకులు ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పేద మధ్యతరగతి దళిత ఆదివాసీలు గిరిజనులు జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. గడపగడపకు సిపిఐ కార్యక్రమంలో ప్రభుత్వ వ్యతిరేకత కనబడుతుందని అన్నారు.

అన్ని వర్గాల ప్రజలు సమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అండగా ఉండాలని కోరారు. పేద మధ్యతరగతి ప్రజలు ఇంటి స్థలాలు లేక ఇంటి అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం నుండి గాని సంబంధిత అధికారులు ఉండగానే స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఇంటి స్థలాల కోసం ఈ నెల 24న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఈ ఆందోళన కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న,పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి తాడంగి ఎండు దోర, తదితరులు పాల్గొన్నారు.

# అనధికార మద్యం షాపులపై నిరంతరం దాడులు : ఎక్సైజ్ సిఐ వెంకటరావు



**నెల్లిమర్ల, మార్చి 12, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధి నెల్లిమర్ల, గుర్ల మండలాలలోని గ్రామాలలో పైఅధికారుల ఆదేశాల మేరకు అనధికార మద్యం షాపులపై నిరంతరం దాడులు నిర్వ హిస్తున్నామని సిఐ వెంకటరావు వెల్లడించారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. నేరాల అదుపులో భాగంగా అన్నివేళలా గస్తీ నిర్వహస్తున్నామని తరచుగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఈ క్రమంలో సేషన్ పరిధిలో నేటివరకు 96 అనధికార మద్యం విక్రయాలపై కేసులు నమోదు చేసి 96 మంది వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. అలాగే 156.78. లీటర్ల మద్యంను, 9.75 లీటర్ల బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

అలాగే 15 నాటు సారా కేసులను నమోదు చేసి 19 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలియజేశారు. అలాగే 10650 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని చెప్పారు. స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ నేరాలకు సంబంధించి వాటిలో భాగస్వాములైన వ్యక్తులపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అనధికార మద్యం విక్రయాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# అక్రమ రవాణా పర్మిట్లు రద్దు చేయాలి



**బొబ్బిలి, మార్చి 12: మేజర్ న్యూస్ :** బొబ్బిలి డివిజన్ లో పశువుల అక్రమ రవాణా, గో వధలు ఎక్కువగా జరుగుతున్నందున రవాణాధారులకు ఇచ్చే పర్మిట్లు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "జీవ బంధు" లోగిశ రామకృష్ణ అన్నారు. ఈ మేరకు గురువారం బొబ్బిలి పశు సంవర్ధక శాఖ ఇంచార్జ్ డిప్యూటీ డైరెక్టర్ విష్ణు ను కలిసి వినతి పత్రశీ సమర్పించారు. అంతేకాకుండా జిల్లా జంతు సంక్షేమ సంఘానికి నోడల్ ఆఫీసర్ గా ఎన్నికైనందున గో సంరక్షణ సమాఖ్య తరపున ఆయనకు పుష్పగుర్చం ఇచ్చి అభినందించారు. అలాగే గో సంరక్షణ సమాఖ్య రూపొందించిన గో మాత చిత్రపటంతో కూడిన క్యాలెండర్ ను ఆయన చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లోగిశ రామకృష్ణ మాట్లాడుతూ, బొబ్బిలి, పార్వతీపురం పరిసర ప్రాంతాల నుండి రాత్రి పగలు అని తేడా లేకుండా పశువుల అక్రమ రవాణా జోరుగా సాగుతుంది అని, పశు వైద్యాధికారులు ధ్రువీకరించారని దొంగ సర్టిఫికెట్లతో పశువుల అక్రమ రవాణా చేస్తున్నారని , అలాగే పశువులను చంపి వాటి మాంసాన్ని అక్రమ రవాణా చేస్తున్నారని , దీన్ని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని బొబ్బిలి డి ఎస్ పి కు, పార్వతీపురం డి ఎస్ పి కు లేఖలు రాయాలి అన్నారు. అనంతరం గో మాత చిత్రపటంతో కూడిన మూడువేల క్యాలెండర్లను బొబ్బిలి డివిజన్ లో పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కెవి ఆర్ సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నీలాపు దేవి, జిల్లా కార్యదర్శి బి సంధ్యారాణి, జిల్లా కార్యవర్గ సభ్యులు సాహిని రేణుక పట్నాయక్, కొప్పిలి నీతూ, పొన్నకాయల రామలక్ష్మి, గొంప రాజు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల కాలంగా ప్రజల ఆశీర్వదించడంతో కోట్ల బహుమానం

## 1700 మందికి జనసేన సభ్యత్వాలకు కోట్ల ఆర్థిక సహకారం



**పూసపాటిరేగ, మార్చి 12, మేజర్ న్యూస్ :** గత పది ఏళ్లగా కొవ్వాడ పంచాయతీకి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో తనదైన ముద్ర వేసుకున్న జనసేన నాయకుడు, సర్పంచ్ కోట్ల రఘు తాజాగా మరో భార్య ఆర్థిక కార్యక్రమానికి గురువారం శ్రీకారం చుట్టారు. జనసేన పార్టీ నాయకుడిగా ఉన్న కోట్ల రఘు తన పంచాయతీలో ఎనలేని అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న కోట్ల రఘు తనపై ఉంచిన అభిమానానికి, పదేళ్ల కాలంగా సర్పంచ్ గా పూర్తిస్థాయి సంపూర్ణ సహకారం అందించినందుకు గాను జనసేన పార్టీ తరఫున పంచాయితీలో ఉన్న 1700 మందికి ఓటరుకు రూ.400 లు చొప్పున సభ్యత్వాన్ని తానే భరించే విధంగా రఘు తన భుజస్కందాలపై వేసుకున్నారు. ఇప్పటికే ఎవరు కష్టకాలంలో చనిపోయిన, ప్రమాదానికి గురైన తన సొంత సొమ్మును వెచ్చించి పంచాయతీలో ఉన్న వారికి ఆర్థిక భరోసా కల్పిస్తుండగా, తాజాగా జనసేన తరఫున బీమా ఉంటుందన్న భరోసాతో ప్రతి ఒక్కరికి సభ్యత్వాన్ని నమోదు చేసే విధంగా ఆర్థిక భారం కూడా తానే భరించి ప్రజలకు తగిన భరోసా కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా మొత్తం ఓటర్లందరికి రూ.7 లక్షల వరకు ఉంటుందని పూర్తిస్థాయిలో అందరికీ సభ్యత్వ నమోదు చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని ఈ సందర్భంగా జనసేన నాయకుడు కోట్ల రఘు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచ గ్లకోమా నివారణ వారోత్సవ అవగాహన ర్యాలీ

**40 సంవత్సరాలు పైబడినవారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి డా.గోపాలకృష్ణ**



**కొత్తవలస మార్చి 12 మేజర్ న్యూస్ :** ప్రపంచ గ్లకోమా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్లకోమా నివారణ వారోత్సవ అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. మధుమేహగ్రస్తులు, రక్తపోటు ఉన్నవారు రెగ్యులర్‌గా కంటి పరీక్షలు చేయించుకొని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థి దశ నుండి మంచి ఆహారపు అలవాట్లు, జీవన శైలి మార్చుకోవాలని, ముఖ్యంగా అతిగా సెల్ ఫోన్ వాడకం, టివిలను ఎక్కువ చూడడం వల్ల కంటి చూపు పోయే ముప్పు పొంచి ఉందని తెలిపారు. తాజా ఆకుపచ్చని కూరగాయలు క్యారెట్, బొప్పాయి, గుమ్మడి, మునగాకు వంటి ఆహారపదార్థాలు తీసుకోవాలని తెలిపారు. పి.హెచ్.సి. పరిధిలో ఎవ్వరికైనా కంటి సమస్యలు, కేటరాక్ట్, కను గుడ్డు పై పొరలు ఉన్నా ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఈశ్వరరావు అందుబాటులో ఉంటారని తనిఖీలు చేయించుకోవాలని తెలిపారు. కంటి చూపును కాపాడుకోండి – గ్లకోమా పరీక్షలు చేయించుకోండి, ఎర్లీ డిటెక్షన్–సేవ్స్ విజన్. దృష్టిని నిశ్శబ్దంగా దొంగిలించేది గ్లకోమా–ముందు జాగ్రత్త ముఖ్యం.కార్యక్రమంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఈశ్వరరావు,ఈ.ఓ. నరసింహారావు, పి. హెచ్. ఎన్. జగదాంబ, హెచ్ . వి.పద్మావతి,యూ,డి. సి సురేష్ కుమార్,హెచ్.ఎస్.ఈశ్వరరావు, ఫార్మసీ ఆఫీసర్ ఆశ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఎల్.టి.సంతోష్, ఎమ్.ఎల్.హెచ్.పి.లు, ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# అనధికార మద్యం షాపులపై నిరంతరం దాడులు

**– ఎక్సైజ్ సిఐ వెంకటరావు**



**నెల్లిమర్ల, మార్చి 12, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధి నెల్లిమర్ల, గుర్ల మండలాలలోని గ్రామాలలో పైఅధికారుల ఆదేశాల మేరకు అనధికార మద్యం షాపులపై నిరంతరం దాడులు నిర్వ హిస్తున్నామని సిఐ వెంకటరావు వెల్లడించారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. నేరాల అదుపులో భాగంగా అన్నివేళలా గస్తీ నిర్వహస్తున్నామని తరచుగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో సేషన్ పరిధిలో నేటివరకు 96 అనధికార మద్యం విక్రయాలపై కేసులు నమోదు చేసి 96 మంది వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. అలాగే 156.78. లీటర్ల మద్యంను, 9.75 లీటర్ల బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. 15 నాటు సారా కేసులను నమోదు చేసి 19 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలియజేశారు. అలాగే 10650 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని చెప్పారు. స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ నేరాలకు సంబంధించి వాటిలో భాగస్వాములైన వ్యక్తులపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అనధికార మద్యం విక్రయాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంలో 88 మందికి పరీక్షలు



**చీపురుపల్లి మార్చి 12 (మేజర్ న్యూస్) :** మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు, రామలింగాపురం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి పి ఆర్ ఓ నాగరాజు, సిబ్బంది పర్యవేక్షణలో శుక్రవారం జరిగిన నేత్ర వైద్య పరీక్షలకు మంచి స్పందన లభించింది. వైద్య శిబిరంలో 88 మంది పరీక్షలు చేయించుకోగా వారిలో 22 మందిని ఆపరేషన్ కొరకు, 56 మంది కళ్ళజోడు కొరకు ఎంపిక చేయబడ్డారు. ఆపరేషన్ కొరకు ఎంపికైన వారిని పుష్పగిరి ఆసుపత్రి విజయనగరం తరలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇప్పిలి నరసమ్మ, రాము, మానవీయత స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి రామ్మూర్తి నాయుడు పాల్గొన్నారు.

## లారీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి



రామభద్రపురం, మార్చి 12 (.మేజర్ న్యూస్.మండల కేంద్రంలో బుధవారం జరిగిన బస్సు, లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందినట్లు ఎస్ఐ వెలమల ప్రసాదరావు తెలిపారు. బలిజిపేట మండలం బర్లి గ్రామానికి చెందిన ఇజ్జాడ గౌరీశ్వరి (60) విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందిందని తెలిపారు. అలాగే ఈ ప్రమాదంలో మరో 8 మంది విజయనగరం ఆసుపత్రిలోనూ, మరొకరు కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆయన తెలిపారు.

## అధికారులూ...తస్మాన్. జాగ్రత్త..!

### మండలంలో సంచరిస్తున్న నకిలీ విలేకర్లు..!

**తెర్లాం మార్చి 12 (మేజర్ న్యూస్) :** మండలంలో పలు పత్రికలు పేర్లు చెప్పి సంచరిస్తున్న.. నకిలీ విలేకర్లు వస్తున్నారు.. అధికారులూ..కాస్త అప్రమత్తంగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు.. కొందరు..నకిలీ ఐ. డి.కార్డులు చూపించి యాడ్లల్ కావాలని ..మాకు సహకరి చాలని..లేకపోతే.. మీ సంగతి తెల్చుకుంటామని..బెదిరింపులు చేస్తున్నట్టు. తెలుస్తోంది.. అలాగే సభలు సమావేశాలు .జరుగుతున్న సమయంలో.. హరవుతూ కలెక్షన్ ప్రాంభిస్తున్నట్టు గా.తెలుస్తోంది..మేం.. పది మంది మి..మీరు ఏదైనా.. ఇచ్చినట్ట అయితే.. ఇవ్వండి..మేం.. పంచుకుంటాం.. అంటూ చలాయిస్తున్నట్టు.కూడా..తెలియ వస్తోంది.. ఒకవేళ..నకిలీ విలేకర్లు అడిగినప్పుడు.. పది మందో..నలుగురూ..అనేటప్పుడు వారిని పేర్లు అడగండి.. అడిగి.. అప్పుడు యాడ్లు ఇవాలని పలువురు అధికారులను కోరుతున్నారు.అందుకు అధికారులు.. ఈ విషయంలో. ఆలోచించి.. నిర్ణయాలు. తీసుకుంటే..మంచిదని మరి కొందరు.సూచిస్తున్నారు.

## నేడు అన్నదాత సుఖీభవ

### ఎమ్మెల్యే బేబినాయన చేతులు మీదుగా మూడవ విడత నిధులు పంపిణీ



**బొబ్బిలి, మార్చి 12: మేజర్ న్యూస్** : బొబ్బిలి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం అన్నదాత సుఖీ భవ మూడవ విడత నిధులు పంపిణీ ఎమ్మెల్యే బేబినాయన చేతులు మీదుగా పంపిణీ జరుగుతుంది.ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా కోరారు.

## ఘనంగా వైఎస్ఆర్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

### – పాల్గొన్న వైఎస్సార్ శ్రేణులు



**బొబ్బిలి, మార్చి 12: మేజర్ న్యూస్** : బొబ్బిలి నియోజకవర్గం బొబ్బిలి హెడ్ క్వార్టర్ లో గురువారం 16వ సంవత్సరం లోకి అడుగుపెడు తున్న శుభ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ మాజీ శాసనసభ్యులు. ఇంచార్జ్ శ్రీ శంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు వారి సోదరులు విజయనగరం జిల్లా వైఎస్ ఆర్సిపి పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీ శంబంగి వేణుగోపాల నాయుడు పాల్గొన్నారు.బొబ్బిలి నియోజకవర్గం పట్టణ మండల నాయకులు పెద్దలు ప్రెసిడెంట్లు జడ్పిటిసిలు ఎంపిటిసిలు కౌన్సిలర్లు ఇన్చార్జీలు కార్యకర్తలు సోషల్ మీడియా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేపీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా రాములమ్మ



**గుర్ల, మార్చ్ 12 (మేజర్ న్యూస్) :** బిజెపి గుర్ల మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా మజ్జి రాములమ్మ నియామకమయ్యారు.గురువారం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయశీ లో జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ సమక్షంలో రాములమ్మ పదవీ భాద్యత స్వీకరించారు.గూడెం గ్రామానికి చెందిన ఆమె నియామకమవడంతో గ్రామంతో పాటు మండలంలో పార్టీ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజేష్ వర్మ మాట్లాడుతూ బిజెపి పార్టీ లక్ష్యాలను,అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.మండలంలో ఉన్న నాయకులు,కార్యకర్తలశీదరిని కలుపుకొని ప్రజాసేవకు అంకితమవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో విజయనగరం జిల్లా బీజేపీ జిల్లా కార్యాలయశీ లో జిల్లా అధ్యక్షుడు రాజేష్వర్మ గారి సమక్షంలో గుర్లమండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా మజ్జి రాములమ్మ పదవీ భాద్యత స్వీకరించారు....ఇ కార్యక్రమములో జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజేష్ వర్మ గారు,దీపూ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని గారు,చీపురుపల్లి నియోజక వర్గ సమన్వ్య కర్త కొండపల్లి శ్రీనివాసరావు,గుర్ల మండల బిజెపి అధ్యక్షుడు పోలిపల్లి కనకరాజు పాల్గొన్నరు ప్రధానమంత్రి నరేంద్ర మోధీ ఆంధ్రప్రదేశ్ ని కూడా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో కూటమి నాయకత్వంలో బిజెపి నడుస్తూ అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలోబీజేపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని ,చీపురుపల్లి నియోజక వర్గ సమన్వ్య కర్త కొండపల్లి శ్రీనివాసరావు,గుర్ల మండల బిజెపి అధ్యక్షుడు పోలిపల్లి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేస్తా

### – నియోజవర్గ పరిశీలకులు కే.భాగ్యలక్ష్మి



**కొత్తవలస మార్చి 12 (మేజర్ న్యూస్) :** వైసిపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా నేతలు,కార్యకర్తలు కృషి చేయాలని శృంగవరపుకోట నియోజకవర్గ పరిశీలకులు పాడేరు మాజీ ఎమ్మెల్యే కొత్త గుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ స్థాపించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ కార్యాలయంలో జెండా ఎగరేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కడు బండి కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలను నాయకులను పేరుపేరునా పిలిచి పరిశీలకులకు పరిచయం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శృంగవరపుకోట నియోజకవర్గం లో పూర్తిస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామని రానున్న రోజుల్లో వైయస్సార్ పార్టీ అధికారం రావడం ఖాయమని వైయస్సార్ పార్టీ కి పూర్వవైభవం వచ్చే విధంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు , నియోజకవర్గ పరిశీలకులు మాట్లాడుతూ మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా పని చేయాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించినట్లయితే 2029 లో శృంగవరపుకోట నియోజకవర్గం లో వైసీపీ జెండా రెపరెపలాడుతుందని ఆమె అన్నారు ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలను నాయకులను కోరారుఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఎంపీపీ లు , జడ్పీటీసీ లు,మండల పార్టీ అధ్యక్షలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## అన్న దాతలకు పెట్టు సహాయం చేయాలను కోవడం పీఎం మోదీ గొప్ప తనం : సీనియర్ నాయకులు సూర్య రావు



**లక్క వరపు కోట మార్చి 12 (మేజర్ న్యూస్) :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికే కాకుండా ప్రపంచానికి అన్నం పెడుతున్న అన్నదాతల పెట్టుబడి సాయం కోసం పీఎం కిసాన్ అనే పథకాన్ని తీసుకువచ్చారని బి జెపి పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి సూర్య రావు అన్నారు గురువారం ఎల్ కోట లో విలేకరుల తో మాట్లాడుతూ శ్రీ ఈ పథకం ద్వారా రేపు అస్సాంలోని గుహతిలో 22వ విడతగా 19 వేల కోట్ల రూపాయలు 9.32 కోట్ల మంది రైతుల ఖాతాలో 2000 చొప్పున జమ చేయనున్నారని అలాగే రాష్ట్రంలో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ మరియు భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ మూడో విడత 2086 కోట్లు రాష్ట్రంలో ఉన్న 46.8 లక్షల రైతుల ఖాతాలలో పెట్టుబడి సాయం కింద శుక్రవారం ప్రతి రైతు ఖాతాలో 4000 రూపాయలు జమ చేయడం జరుగుతుందని దేశంలో ఉన్న అన్నదాతల తరఫున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కి ఎస్.కోట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డి సూర్యారావు ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ముగిసిన శ్రీ భద్ర మహంఖాళీ అమ్మ వారి తీర్థం



**లక్క వరపు కోట మార్చి 12 (మేజర్ న్యూస్) :** ఎల్ కోట మండల కేంద్రం లోని బి సి కాలనీ లో గల గ్రామ దేవత శ్రీ భద్ర మహంకాలి అమ్మ వారి 42 తీర్థ మహోత్సవం ఘనంగా గురువారం నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా నిర్వహించిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు గవర కోర్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ చేతులు మీదగా ప్రదానం చేశారు ఈ సందర్బంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు గ్రామస్థులు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారిని దర్శించు కున్నారు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు టీడీపీ ముఖ్య నాయకులు అమ్మ వారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

# రావుపల్లిలో విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

**– గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ వెల్లడి – ఆశయ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం**
**– తనిఖీలు నిర్వహించిన కంటి వైద్య నిపుణులు శ్రీనివాసరావు**






**గరుగుబిల్లి, మార్చి 12, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలో పార్వతీపురం మన్యం జిల్లా అందత్వ నివారణ సంస్థ సౌజన్యంతో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులచే ఆశయ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరము విజయవంత మయ్యింది. గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు గ్రామంలోని శ్రీసత్య సాయి బాబా మందిరం వద్ద నిర్వ హించిన ఉచిత కంటి వైద్య శిబిర ముకు మంచి స్పందన లభించింది. ఉచిత కంటి వైద్య శిబిరంలో రావు పల్లి గ్రామంతో పాటు పెద్దూరు కొత్తపల్లి,కొత్తూరు గ్రామాల నుంచి తనిఖీలు నిమిత్తం వచ్చే దాదాపు 64 మందికి శంకర్ ఫౌండే షన్ కంటి ఆసుపత్రికి చెందిన కంటి వైద్య నిపు ణులు డాక్టర్ గంగాధర్ , గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంటి వైద్య నిపుణులు టి.శ్రీనివాసరావులు కంటి వైద్య శిబిరంలో తనిఖీలు నిర్వహించారు.

ఈ కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్ లకు గుర్తించిన 41 మందికి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ లు నిమిత్తం తీసుకువెళ్లడం జరుగు తుందని గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) పేర్కొన్నారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ మాట్లాడుతూ ఆశయ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంకు మంచి స్పందన లభిం చిందని పేర్కొన్నారు.ఈకార్యక్రమం లో ఆశయ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు చుక్క జగన్ ,పళ్లెం భార్గవ్ రామ్, క్యాంపు సూపర్వైజర్ సిహెచ్ వెంకటరమణ, కుసిరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వైకాపా అధ్యక్షులు పరీక్షిత్ రాజు – వైఎస్ విగ్రహంకు పూల మాలలు వేసి నివాళులర్పించిన పరీక్షిత్ రాజు**
**– జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు,కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు**



**గరుగుబిల్లి, మార్చి12 (మేజర్ న్యూస్) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఉమ్మడి విజయనగరం పార్వతిపురం మన్యం జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు,మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో నిర్వహించిన వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవ కార్య క్రమంకు ముఖ్యఅతిథిగా పార్వతీ పురం మన్యం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్ర హంకు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజుతో పాటు ఉమ్మడి విజయ నగరం, పార్వతిపురం మన్యం జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అదే విధంగా మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించా రు.పెద్దూరు గ్రామంలో ఉప సర్పంచ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెర్లి ఎల్లమునాయుడు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసంద ర్భంగా కేక్ కట్ చేశారు.ఈకార్యక్ర మంలో తోటపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల శంకర్రావు, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి మాధవరావునాయుడు, అంబటి గౌరునాయుడు, ముదిలి గౌరునాయుడు, నేరడుబిల్లి జనార్ధననాయుడు,మార్కొండ వాసుదేవరావు, పల్ల హేమసుం దర్రావు, మిరియాల సింహాచలం నాయుడు, అశోక్ బ్రహ్మ, అక్కేన వెంకటనాయుడు,గరుగుబిల్లి పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు బొబ్బిలి వెంకటదామోదరరావు, మర్రాపు శ్రీనివాసరావు ,మర్రాపు కృష్ణ,గుంట్రెడ్డి చంద్రశేఖరరావు, బొత్స తాతబాబునాయుడు, అంబటి శ్రీనివాసరావు ,ఉరిటి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా రాములమ్మ

**గుర్ల,మార్చ్ 12 (మేజర్ న్యూస్) :** బిజెపి గుర్ల మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా మజ్జి రాములమ్మ నియామకమయ్యారు.గురువారం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయశీ లో జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ సమక్షంలో రాములమ్మ పదవీ భాధ్యత స్వీకరించారు. గూడెం గ్రామానికి చెందిన ఆమె నియామకమవడంతో గ్రామంతో పాటు మండలంలో పార్టీ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజేష్ వర్మ మాట్లాడుతూ బిజెపి పార్టీ లక్ష్యాలను,అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మండలంలో ఉన్న నాయకులు,కార్యకర్తలశీదరిని కలుపుకొని ప్రజాసేవకు అంకితమవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో విజయనగరం జిల్లా బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రాజేష్వర్మ సమక్షంలో గుర్లమండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా మజ్జి రాములమ్మ పదవీ భాధ్యత స్వీకరిం చారు. ఇ కార్యక్రమములో జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజేష్ వర్మ, దీపూ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, చీపురుపల్లి నియోజక వర్గ సమన్వ్య కర్త కొండపల్లి శ్రీనివాసరావు, గుర్ల మండల బిజెపి అధ్యక్షుడు పోలిపల్లి కనకరాజు పాల్గొన్నరు ప్రధానమంత్రి నరేంద్ర మోధీ ఆంధ్రప్రదేశ్ ని కూడా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో కూటమి నాయకత్వంలో బిజెపి నడుస్తూ అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలోబీజేపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని ,చీపురుపల్లి నియోజక వర్గ సమన్వ్య కర్త కొండపల్లి శ్రీనివాసరావు,గుర్ల మండల బిజెపి అధ్యక్షుడు పోలిపల్లి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



ఏపీఎస్ ఆర్టీసీ బస్సులలో పదవ తరగతి పరీక్షలు వేళ్లే

# విద్యార్థులకు ఉచిత ప్రయాణం

**– డిపో మేనేజర్ బిఎస్ఎన్ మూర్తి**



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మార్చి 16వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటవ తేదీ వరకు జరుగు 10వ తరగతి పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు, పల్లె వెలుగు బస్సుల్లోనూ, ఎక్ప్రెస్ బస్సు లోను వారి నివాస ప్రాంతాల నుండి పరీక్ష కేంద్రాల వరకు హాల్ టికెట్, చూపిస్తే( బస్సు పాస్ లేకుండా అయినా), ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయవచ్చునని స్థానిక డిపో మేనేజరు బిఎస్ఎన్ మూర్తి గారు, అసిస్టెంట్ మేనేజర్ యు. రమేష్ గారు, ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ యొక్క సదవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించకో వలసినదిగా ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు.

## ప్రొహిబిషన్&ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహన వేలం



**సీతానగరం మార్చి 12 మేజర్ న్యూస్ :** నేడు డిప్యూటీ కమీషనర్ విజయనగరం వారి ఆదేశాలను అనుసరించి పార్వతీపురం అసిస్టెంట్ ప్రొహిబిషన్&ఎక్సైజ్ సూపరిం టెండెంట్ వారి ఆధ్వర్యంలో సీతానగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి ఒక పాత కేసులో పట్టుబడిన ఒక ఆటోను సీతానగరం ప్రొహిబిషన్& ఎక్సైజ్ స్టేషన్ ఆవరణంలో సాయంత్రం నాలుగు గంటలకు వేలం వేయు చున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొవాలని ఆమె కోరారు వివరాలకు నేరుగా తన కార్యాలయంకు వచ్చి సంప్రదించవచ్చని ఆమె తెలియజేశారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



**పాలకొండ (మేజర్ న్యూస్) :** షాలేమ్ మిషన్ చర్చి వారు ఉచిత కంటి వైద్య శిబిరం శంకర్ ఫౌండేషన్ వారి సహాయ సహకారాలతో వడమ కాలనీలో ఏర్పాటు చేశారు.సుమారుగా 100 మందికి పైగా కంటి సమస్యలతో ఉన్నవారు వచ్చి వైద్య సహాయాన్ని పొందారు. 20 మంది ఆపరేషన్ కొరకు వైజాగ్ శంకర్ ఫౌండేషన్ కు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాలేమ్ మిషన్ పాస్టర్ జి జాన్ పాల్ ఁ సంఘ సభ్యులు అలాగే శంకర్ ఫౌండేషన్ డాక్టర్స్ మరియు స్టాఫ్ పాల్గొన్నారు.పాస్టర్ జాన్ పాల్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రతి మనిషిని ప్రేమించమని, ప్రతి మనిషికి సహాయం చేయాలనీ చెప్పారు.

## ఘనంగా వైయస్ఆర్ సీపీ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ పార్టీ శ్రేణులుతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ శాసనమండలి సభ్యులు, పాలకొండ నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ పార్టీ పరిశీలకులు పాలవలస విక్రాంత్ బాబు మరియు పాలకొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, పాలకొండ నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ పార్టీ సమన్వయకర్త విశ్వాసరాయి కళావతి కార్గిల్ జంక్షన్ వద్ద ఉన్న దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారి విగ్రహంకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించి వైయస్ఆర్ సీపీ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీరితో పాటు పాలకొండ నియోజకవర్గంకు చెందిన వైయస్ఆర్ సీపీ పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో ఉన్న పార్టీ అనుభంద విభాగ కమిటీల అధ్యక్షులు, పార్టీ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బాలికలకు ఉచితంగా హెచ్‌పివి టీకా కార్యక్రమం ప్రారంభం

– వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ – డాక్టర్ తిరుమలప్రసాద్ ఆధ్వర్యంలో బాలికలకు టీకాలు

– పిహెచ్‌సి పరిధిలో ఉన్న బాలికలకు టీకా కార్యక్రమం – వైద్య సిబ్బందికి సూచనలు సలహాలు అందజేత..డాక్టర్ తిరుమల ప్రసాద్



**గరుగుబిల్లి, మార్చి 12 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్‌తో పాటు నివారించ దగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరిక ట్టేందుకు హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ కార్యక్రమమును గురు వారం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో బాలికలకు టీకాను వేశారు.

అనంతరం వైద్యాధి కారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో హెచ్‌పివి టీకా కార్యక్రమంను గత నెల 28వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించగా, రాష్ట్ర స్థాయిలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించడం జరిగిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 14 సంవత్సరాల బాలికలకు ప్రస్తుతం టీకా వేసే కార్యక్రమమును ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు.క్యాన్సర్ కు కారణమయ్యే హెచ్‌పివి టైప్ 16, 18తో పాటు టైప్ 6 ,11 రకాల నుంచి రక్షణ కల్పిస్తుందని వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడించారు. ప్రభుత్వం నిర్వహించే సార్వజనీన టీకాల కార్యక్రమంలో భాగంగా కాకుండా ఇందుకోసం ప్రత్యేక వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ వ్యాక్సిన్ క్యాన్సర్ కణాలను నివారిస్తుందని తద్వారా క్యాన్సర్ బారిన పడకుండా రక్షించ వచ్చని వైద్యాధి కారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ పేర్కొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 14 సంవత్స రాల బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్‌ను వేయడం జరుగుతుందని డాక్టర్ తిరుమలప్రసాద్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ ఎన్ జగదీశ్వరి, హెల్త్ విజిటర్ చింతాడ ఉదయకుమారి, కంటి వైద్య నిపుణులు టి.శ్రీనివాస రావు, ఫార్మాసిస్టు దాసరి మృత్యుం జయరావు, ల్యాబ్ టెక్నీషియన్ పొన్నగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి : బొత్స అనూష



**గుర్ల మార్చ్12 (మేజర్ న్యూస్) :** వైసిపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా నేతలు,కార్యకర్తలు కృషి చేయాలని బొత్స అనూష పేర్కొన్నారు.గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ స్థాపించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ కార్యాలయంలో జెండా ఎగరేశారు.ఈ సందర్భంగా విపక్ష నేత బొత్స సత్యనారాయణ కుమార్తె అనూష మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలతో పార్టీ స్థాపించారని అదే స్ఫూర్తి తో పార్టీని నడిపిస్తూ రాష్ట్ర ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయం అన్నారు. మళ్లీ అధికారశీలోకి రాగానే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.రానున్న రోజుల్లో వైయస్సార్ పార్టీ అధికారం రావడం ఖాయమని ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత ఆయన తీసుకుంటారని కొనియాడారు. నేడు రాష్ట్రంలో కూటమిపాలన ఇచ్చిన హామీలు నెరవేర్చలేక విఫలమయిందన్నారు. ఎక్కడ చూసినా భయం ఎరుగులే తప్ప అభివృద్ధి జాడ లేదన్నారు. వైయస్సార్ పార్టీ కి పూర్వవైభవం వచ్చే విధంగా గ్రామాలలో నాయకులు సైనికుల్లా పని చేయాలని కోరారు.వైసీపీ కి ఓటు బ్యాంకు బాగానే ఉందని, స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కెవి సూర్యనారాయణ రాజు ,చీపురుపల్లి నియోజకవర్గం పరిశీలకులు పేడాద రమణి ,మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు ,జడ్పీటీసీ శిర అప్పలనాయుడు, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు బెల్లాన బంగారు నాయుడు ,బోళ్ల సుబ్రహ్మణ్యం,వరదా ఈశ్వరరావు,రాష్ట్ర ఆర్టిఐ వింగ్ కార్యదర్శి కెంగువ మధుసూదన్ రావు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు,జమ్ము స్వామి నాయుడు,అట్టాడ రామకృష్ణ, రెడ్డి అప్పల నరసయ్య, వెంపటాపు సూర్యనారాయణ, తదితర సర్పంచులు, వైస్ సర్పంచులు, ఎంపీటీసీలు,వివిధ విభాగాలలో ఉన్న నాయకులు,సోషల్ మీడియా సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంతులతో చింతలపేట ఆనందపురం రోడ్డు సర్పంచ్ కి అభినందనలు తెలిపిన ఆయా గ్రామ ప్రజలు



గుర్ల, మార్చ్ 12మేజర్ న్యూస్: మండలంలో చింతలపేట ఆనందపురం రోడ్డు రాత్రి వేళల్లోనేడు విద్యుత్ కాంతులతో వెలిగిపోతూ దర్శనమిస్తుంది. నాడు చీకటి భయంతో ఉన్న ఆ రహదారి నేడు విద్యుత్ కాంతితో విరజిల్లితూ దర్శనమిస్తుంది. ఇదంతా చింతలపేట గ్రామ సర్పంచ్ పతివాడ భాస్కరరావు కృషి ఫలితమే అని ఆయా గ్రామ ప్రజలు చెబుతున్నారు. పరిపాలన అందరూ అందరూ అందిస్తారు కొంతమంది కొత్తగా ఆలోచిస్తారు అలాంటి వారిలో భాస్కరరావు చెప్పుకోవచ్చు.ఎన్నో ఏళ్లుగా ఆయా గ్రామ ప్రజలు చీకటితో ఇబ్బంది పడే పరిస్థితి ఉండేది ప్రస్తుతం ఆ రోడ్డుగుండా విద్యుత్ స్తంభాలు వేయడంతో మార్గం సులువు అయింది. ముఖ్యంగా నిరంతరం వ్యవసాయం చేస్తూ పంటలు, కూరగాయలు పండించే రైతులకు ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉండేవి.

మూడు గ్రామాలైన చింతలపేట కోట గంద్రేడు మధుర గ్రామం పెద మజ్జి పేట,ఆనందపురం గ్రామాలు మూడు కూత వేటు దూరంలో ఉంటాయి.అక్కడ రైతులు రాత్రి పగలు తేడా లేకుండా పంటలు పండిస్తుంటారు. రాత్రి వేళల్లో గాఢాంధకార చీకటితో ఉండేది నేడు ఆ పరిస్థితి భిన్నంగా విద్యుత్ కాంతులతో వెలుగుతూ దర్శనమిస్తుంది. దీంతో చింతల పేరట సర్పంచ్ భాస్కరరావుకు ఆయా గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# రావివలస పిహెచ్‌సిలో హెచ్‌పివి టీకా కార్యక్రమం ప్రారంభం



**గరుగుబిల్లి, మార్చి 12 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని రావివలస గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం హెచ్‌పివి టీకా కార్యక్రమమును ప్రారంభించారు.ఈ సందర్భంగా హెచ్‌పివి టీకా కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ కె.కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రావివలస ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు ముదిలిబాబు విజయవాంకుసం, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కే కార్తీక్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల్లోని 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్‌పివి టీకాను వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంకు ప్రజా ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ టీకాను వైద్యాధికారి పర్యవేక్షణలో వేయడం జరుగుతుందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఈవో ఎస్ ఎస్ ప్రకాశరావు, హెచ్ వి సన్యాసమ్మ, హెల్త్ అసిస్టెంట్ గుంట్రెడ్డి సురేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు చౌక్కాపు దామోదర నాయుడు, గంట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బక్కుపేట సర్పంచ్ తల్లి మృతిపట్ల పలువురు నేతలు సంతాపం



**సీతానగరం మార్చి 12 (మేజర్ న్యూస్) :** మండలంలోని బక్కుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ గొట్టాపు అప్పారావు తల్లి గొట్టాపు నరసమ్మ (95) గురువారం మధ్యాహ్నం మృతిచెందారు. ఆమెమృతిపట్ల ఎమ్మెల్యే విజయ్ చంద్ర, కొప్పుల వెలమ రాష్ట్ర డైరెక్టర్ గొట్టాపు వెంకటనాయుడు, టీడీపీనేతలు పెంట సత్యం నాయుడు, రౌతు వేణుగోపాల నాయుడు, మండలంలోని సర్పంచులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తామరఖండి సచివాలయం సిబ్బంది, పలువురు అధికారులు ప్రగాఢసంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ఏపీ ఎన్జీవోల నూతన కార్యవర్గం ఎన్నిక



**చీపురుపల్లి మార్చి 12 (మేజర్ న్యూస్) :** ఏపీ ఎన్జీవోల నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశమందిరంలో ఎంపిడిఓ ఇప్పలవలస సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. నూతన కార్యవర్గం ఎన్నికలో తాలూకా ఎన్జీవో అధ్యక్షుడిగా లెంక అప్పల నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శి ఎం అప్పలనాయుడు, కో చైర్మన్ లుగా ఎం రఘునాథరాజు, ఎం అప్పలస్వామి, కంది గోపి, ఎం అచ్చం నాయుడులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా లెంక అప్పల నాయుడు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం బకాయి పడ్డ ఆర్థిక బకాయిల విడుదలపై సమష్టి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాలు, ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అన్నదాతా సుఖీభవన-పీఎం కిసాన్ కింద రూ.4.33 కోట్లు మంజూరు

**– మండల వ్యవసాయాధికారి అమరా శివ**



**రామభద్రపురం, మార్చి 12(మేజర్ న్యూస్ ) :** మండలంలో మూడవ విడత అన్నదాతా సుఖీభవ-ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం కింద రూ.4.33 కోట్లు 7వేల 282 మంది రైతు క న్టుంబాలకు మంజూరైనట్టు మండల వ్యవసాయాధికారి అమరా శివ తెలిపారు. రానున్న ఖరీఫ్ సీజన్లో భాగంగా వ్యవసాయ మదుపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేసిందని, దీంతో ఈ ఏడాది ఒక్కక్క రైతు కుటుంబానికి రూ. 20వేలు అందించినట్టు ఆయన తెలిపారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



**రామభద్రపురం, మార్చి 12 (మేజర్ న్యూస్) :** మండల వైసీపీ కార్యాలయంలో గురువారం వైఎస్ ఆర్ పార్టీ ఆవిర్భావ దినో త్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి చొక్కావు లక్ష్మణరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పై వైఎస్ఆర్ పార్టీ పోరాటం చేస్తుందని, పూర్తిస్థాయిలో సూపర్ సిక్స్ వ ధకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హులైనవారందరికి పెన్షన్లు మంజూరు చేయాలని, నిరుద్యోగుల ఉపాధికోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, వైసీపీ యువజన అధ్యక్షుడు పత్తిగుళ్ల ఏకానాధ్,చింతల సింహ సల్నాయుడు రాయలు, పెంకి శేఖర్,బాబు కనిమెరక గణేష్, వైకుంఠం విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేసిన ఏకైక పార్టీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ

– మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు.– స్థానిక ప్రగతి భవన్ వద్ద ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం.– కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపిన డాక్టర్ అప్పలరాజు.– పార్టీ కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరికీ సముచిత స్థానం.



**పలాస, మార్చి 12, మేజర్ న్యూస్:**ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేసిన ఏకైక పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పేర్కొన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకొని 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గురువారం పలాస నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తో కలిసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలాసలో గల ప్రగతి భవన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రాంగణంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం పార్టీ నాయకులు,కార్యకర్తలతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత 15 సంవత్సరాలుగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోందన్నారు.ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయని పేర్కొన్నారు.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులు,మహిళలు,విద్యార్థులు ,వృద్ధులు,పేదలు అన్న తేడా లేకుండా ప్రతి వర్గానికి సంక్షేమ పథకాలు అందించారని అన్నారు.గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చారని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కోవడంలో పూర్తిగా విఫలమైందని ఆయన తీవ్రంగా విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు,కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం,వేధింపులకు గురిచేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై పోరాడుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలపై దాడులు చేయడం ద్వారా ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయినప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజల పక్షాన ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం,అభివృద్ధి కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మూడు మండలాలు మరియు మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా విభాగం నాయకులు మరియు పార్టీ క్యాడర్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నిరంతరం ప్రజలతోనే వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ



**ఆమదాలవలస, మార్చి 12, మేజర్ న్యూస్** :వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజలతోనే ఉంటుందని ఆమదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో పార్టీ కార్యాలయంలో అవిర్బావ వేడుకలను గురువారం నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ జంక్షన్ వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వైయస్సార్‌సీపీ ప్రయాణంలో మొదటి రోజు నుంచి, ఈ పార్టీ పుట్టింది కష్టాల్లో నుంచి ప్రజల కష్టాలను వైయస్సార్‌సీపీ తమ కష్టాలుగా భావించిందన్నారు. ప్రజల తరపున వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్ కింద ప్రతి అడుగులోనూ పోరాటం చేస్తూ వస్తోందన్నారు. వైయస్సార్‌సీపీ ఎప్పుడు కూడా ప్రజలకు తోడుగా ఉంటుందని, వారికి ఎప్పుడు కూడా అండగా నిలబడుతుందన్నారు. ప్రజల తరపున ఎప్పుడూ గొంతుకై, వారికి అండగా ఉంటుందని అన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీలో ప్రతి నాయకుడు, కార్యకర్తకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతీ కార్యకర్త కష్టపడాలని సూచించారు. వైయస్సార్సీపి పరిపాలనలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించడం జరిగిందన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజల మనసుల్లో జగనన్న సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. మరలా జగనన్న ప్రభుత్వం వచ్చే ప్రజలకు మంచి చేకూరేలా పరిపాలన అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతిపై కత్తితో దాడి.

-అర్ధరాత్రి అమానుషం.- పోలీసులు అదుపులో నిందితులు - ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాదితురాలు.



**పలాస, మార్చి 12, మేజర్ న్యూస్:**పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి కాశీబుగ్గ డెంకివీధిలో నివాసం ఉంటున్న గంధం కామేశ్వరరావు,ఆయన కుమారులు గంధం సాయి,గంధం సాగర్ గృహానికి ప్రక్కనే డొక్కరి దేవిక(మౌనిక) కు బుధవారం రాత్రి కత్తితో దాడి చేశాడు. దేవిక ను తీవ్ర రక్తస్రావంతో ఉండటంతో పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు.క్షతగాత్రులు,పోలీసులు కథనం మేరకు వివరాలిలావున్నాయి.కాశీబుగ్గ డెంకి వీధిలో గందం కామేశ్వరరావు, ఇద్దరు కుమారులు సాయి,సాగర్ నివాసం ఉంటున్నారు.వాళ్ళ ఇంటి ప్రక్కనే డొక్కరి దేవిక నివాసం ఉంటోంది. ఇరువురు ప్రక్కప్రక్క ఇళ్లల్లో నివాసం ఉండడంతో గంధం సాయి అక్క..అక్క అంటూ సంబోధిస్తుంటాడు.అక్క అని పిలవడంతో తమ్ముడు సంబంధంగానే పరిగణిస్తోంది.ఈ క్రమంలో సాయి కొద్ది రోజుల క్రితం అక్కకు బదులు డార్లింగ్ అంటూ సంబోధించడం ప్రారంభించాడు. చివరకు ప్రేమిస్తున్నాను అంటూ ప్రతిపాదన చేసాడు.దీంతో ఆమె ఈ ప్రతిపాదనకు తిరస్కరించింది.ఈ క్రమంలో ఇరువర్గాల మధ్యా గొడవ జరుగుతుంది.దీంతో పాటు ఇంటిగోడ సమస్య కూడా ఉంది.డార్లింగ్ వ్యవహారం దేవిక ఇంటిలో కూడా తెలియడంతో బుధవారం రాత్రి గంధం కామేసు కుటుంబంతో గొడవకు దిగారు.ఇది కాస్త పెద్దది కావడంతో బూతు పురాణాలు అందుకున్నారు.గొడవ కొనసాగుతుండగా కామేష్ రెండో కుమారుడు గంధం సాగర్ ఇంటిలో ఉన్న కత్తిని తీసుకొని దేవికపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు.ఆమె కడుపులో కత్తి దూసుకుపోయి తీవ్ర రక్తస్రావమైంది. హుటాహుటిన ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందజేశారు.పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. ప్రస్తుతం ఆమె వెంటిలేటర్ పై చికిత్స పొందుతోంది.కాశీబుగ్గ సిఐ రామకృష్ణ తోపాటు తమ సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకొని గంధం కామేశ్వరరావుతో పాటు ఆయన కుమారులు సాయి,సాగర్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ తెలిపారు.

# మెట్టూరు లోనే ఇండ్ల స్థలాలు మంజూరు చేయండి

– ఆన్ లైన్లో తప్పులను సరిదిద్దండి.– తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన మెట్టూరు పేదలు.




**కొత్తూరు మార్చి 13(మేజర్ న్యూస్ ):**నివాసనికి ఇండ్లు లేని మెట్టూరు కు చెందిన నిరు పేదలు ఇరవై మంది దేశం నేత గడ్డవలస కమలాకర రావు ఆధ్వర్యంలో తహసీల్దార్ వై జోగారావు కు వినతి పత్రం అందజేశారు. మెట్టూరు లో నివాసం ఉంటున్న వీరికి, వైసీపీ ప్రభుత్వం హయాం లో మెట్టూరు లో ఇండ్లు స్థలాలు ఇవ్వకుండా ఇరపాడు పరిధిలో స్థలాలు కేటాయించారని ,అక్కడకు వెళ్లి ఇండ్లు కట్టుకోవాలని ప్రయత్నించగా, మేము సర్వం కోల్పోయిన నిర్వాసితులగా ఇక్కడకు వచ్చామని, ఇచ్చట స్థలం ఇచ్చుటకు వీలుపడదని గ్రామపెద్దలు అడ్డుకొన్నారని వారు తహసీల్దార్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన వెంటనే ఇండ్ల కోసం ధరకాస్తు చేస్తే ఆన్లైన్లో ఇండ్ల స్థలాలు ఉన్నట్లు చూపించడం వల్ల ధరకాస్తులు చేయలేక పోతున్నారని తహసీల్దార్ కు కమలాకరరావు వివరించారు. ఆన్లైన్లో వారి పేర్లు తొలగించి, కొత్తగా ధరకాస్తు చేసుకునేందుకు చర్యలు చేపట్టాలని కమలాకరరావు విజ్ఞప్తి చేశారు. ఈ విషయం లో బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కమలాకరరావు తో సహా మెట్టూరు బాధితులు పాల్గొన్నారు.

# బూర్లె ను అభినందించిన ఎమ్మెల్సీ నాగబాబు



**మార్చి 13(మేజర్ న్యూస్ )** :ఇటీవల జనసేన పార్టీలో చేరిన బూర్లెశ్రీనివాసరావు ను శాసన మండలి సభ్యులు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు అభినందించారు. పాతపట్నం నియోజకవర్గం లో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కొత్తూరు మండలం లో అత్యధికంగా 400 లకు పైగా సభ్యత్వం నమోదు చేసిన సందర్బంగా నాగబాబు ముఖ్య అతిధి గా హాజరైన సమావేశం లో బూర్లెను అభినందించారు. పార్టీ లో చేరిన కొద్దీ రోజులకే మండలంలో భారీ ఎత్తున సభ్యులను చేర్పించడం బూర్లె చేసిన కృషికి నాగబాబు కొనియాడారు. ప్రతి జన సైనికుడు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. శ్రీనివాసరావు కృషికి సుడా చైర్మన్ మరియు పార్లమెంట్ నియోజకవర్గం జనసేన సభ్యత్వ నమోదు ఇంచార్జ్ కోరికాన రవికుమార్, ఆయన సతీమణి పాతపట్నం ఇంచార్జి భవానీ అభినందించారు.

# బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మామిడి



**కొత్తూరు ,మార్చి 13(,మేజర్ న్యూస్ ):** కొత్తూరు మండలంలో పలువురు బాదితులను పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గురువారం పరామర్శించారు. కొత్తూరు కు చెందిన దేశం కార్యకర్త చోడవరపు రాము మాతృమూర్తి చనిపోవడం తో వారి ఇంటికి వెళ్లి మృతురాలు కుటుంబస్తులను పరామర్శించారు. ఉపాధికోసం హైదరాబాద్ వెళ్లి కుటుంబ పోషణ చేసుకొంటున్న గోడ కూలి మృతి చెందిన దోమాన అప్పన్న ఇంటికి వెళ్లి మృతుడు కుటుంబ స్తులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసు కొన్నారు. హైదరాబాద్ లో కూలి పనులు చేస్తున్న మచ్చ తిరుపతిరావుపై , గోడ కూలిన సంఘటన లో తిరుపతి రావు మృతి చెందారు. విషయం తెలుసు కొన్న ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించి అన్నివిధాల ఆదుకొంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్ధిక సహాయం అందేలా చూస్తానని అన్నారు.ఆయన వెంటెం యల్ తులసీ వర ప్రసాదరావు , వై గోవిందరావు,మాతల గాంధీ , యల్ లక్ష్మీనారాయణ నాయుడు సర్పంచ్ శ్రీనివాసరావు , వాలిపల్లి వెంకటరమణ, పడాల వెంకటకృష్ణ , వడమ శ్రీనివాసరావు, బోర శ్రీరాములు జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆగతముడి అరుణ్ కుమార్ , సర్పంచ్ పుచ్చ అప్పారావు తదితరులు ఉన్నారు.

# మహనీయుడు బొడ్డేపల్లి



– కళింగ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి.

**నరసన్నపేట మార్చి 12 మేజర్ న్యూస్:** నరసన్నపేట కాళింగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ బొడ్డేపల్లి రాజగోపాలరావు 103 వ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు, ప్రముఖ వైద్యులు బలగ మురళి, కాళింగా సంక్షేమ సంఘం ప్రతినిధులు బొడ్డేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆరుసార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై జిల్లా ప్రజల ఆశల వాణిని, ఖ్యాతిని ఢిల్లీలో ఇనుమడింపజేసిన మహనీయుడు బొడ్డేపల్లి అని కృష్ణ నాయుడు అన్నారు. పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు జిల్లా ప్రజల సేవకి ఆయన జీవితం అంకితమైందని, జిల్లా ప్రజలకు జీవనాడి అయిన వంశధార ప్రాజెక్ట్ రావడానికి బొడ్డేపల్లి కృషి ఎనలేనిదని ఆయన అన్నారు. రాజగోపాలరావు ఆశయాలు ఉన్నతమైనవని, శ్రీకాకుళం జిల్లా నేడు ప్రగతి పథంలో ఉండడానికి కారణం ఆయన వేసిన పునాదులు అని , ఆయన భావి తరాలకు ఆదర్శమూర్తి అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి కోసం స్వార్థం, స్వంత ప్రయోజనాలు విడనాడి ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని, ఆదర్శవంతమైన రాజకీయాలు చేసిన బొడ్డేపల్లి తరతరాలకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట కళింగ సంక్షేమ సంఘం అధ్యక్షులు, సంక్షేమ సంఘం ప్రతినిధులు సభ్యులు, పాల్గొన్నారు

# కొత్తూరు లో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



**కొత్తూరు, మార్చి 13, మేజర్న్యూస్ :** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల ప్రధాన కేంద్రంలో వైసీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనం గా నిర్వహించారు. శ్రీకాకుళం రోడ్ లో గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. పేదబడుగు వర్గాల ప్రజలు అభ్యున్నతికి గతం లో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావు, కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పేరుతో అధికారం లోనికి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేసిందని అన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఒక్క సిలండరు ఇచ్చిన ప్రజలకు మొండి చేయి చూపిందన్నారు. ఎన్నికల లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడ సంపూర్ణంగా నెరవేర్చలేదని అన్నారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి మంగళం పాడేందుకు సిద్ధం ఉన్నారని అన్నారు. కార్యక్రమం లో చింతాడ సూర్యనారాయణ, గండివలస ఆనందరావు, జడ్పిటి సి కామక భాగ్యవతి, యంపిపి సవర సావిత్రి , గుడబండి పోలయ్య, సర్పంచ్ లు పెదకోట సాదుబాబు, యర్లంకి ధర్మారావు , ఆగతముడి రంజిత్ , నాసు బాలకృష్ణ, ఆగతముడి నాగేశ్వరరావు, యంపిటిసి గార రాజుల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన పలాస ఎమ్మెల్యే శిరీష



**పలాస, మార్చి 12, మేజర్ న్యూస్:**పలాస మండలం రెంటికోట గ్రామంలో స్వచ్ఛ రథాన్ని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్యమే దైవారాధన అని, స్వచ్ఛమైన గ్రామమే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని అన్నారు. పారిశుధ్య నిర్వహణలో ఒక నూతన అధ్యాయం మొదలైందనీ స్వచ్ఛ రథం – ప్రగతికి మార్గం అనిస్వచ్ఛ రథం అనేది కేవలం చెత్తను సేకరించే వాహనం కాదు అని,ఇది మన గ్రామాన్ని పరిశు భ్రంగా,ఆరోగ్యంగా మార్చే ఒక ఉద్యమానికి చిహ్నం అని అన్నారు.ఈ ప్రత్యేక వాహనం ప్రతిరోజూ ఇంటింటికి వచ్చి తడి,పొడి చెత్తను వేరు వేరుగా సేకరిస్తుందని వీధుల్లో,ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయడాన్ని అరికట్టి, వ్యర్థాల నిర్వహణను ఒక క్రమ పద్ధతిలో చేపట్టడం,తడి చెత్తను సేంద్రియ ఎరువుగా,పొడి చెత్తను పునర్వినియోగం (రీసైక్లింగ్) కోసం పంపడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటమే దీని ప్రధాన లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాసనపురి తిరుమలరావు,పీరికట్ల విటల్,ఒరియా మోహన్ రావు, కుత్తుమ లక్షణ కుమార్, దువ్వాడ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



**దేవరాపల్లి, మార్చి12, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం పలు అభివృద్ధి పనులను మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించనున్నట్లు టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు తెలిపారు. వి ఎం ఆర్ డి ఏ నిధులతో నిర్మించిన పార్కు, యోగ సెంటర్ తో పాటు స్థానిక సచివాలయం వద్ద నూతనంగా నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలోని కూటమి శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని కిలపర్తి భాస్కరరావు కోరారు

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**దేవరాపల్లి, మార్చి 12, మేజర్ న్యూస్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం కె కోటపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి లలిత కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి పాల్గొని మాట్లాడారు. స్త్రీలు పురుషులతో సమానంగా గుర్తింపు పొందినప్పుడే మహిళలకు అత్యధిక గౌరవం లభిస్తుందని అన్నారు. నేటి సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు అన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పలువురు మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్. కిరణ్ వరప్రసాద్, జడ్పిటిసి కర్రీ సత్యం, డాక్టర్ ఈ పూజ్య మేఘన, డాక్టర్ వనిజ, కార్యాలయం పరిపాలన అధికారి డి. వి లక్ష్మీనారాయణ, వెలుగు ఏపీఎం ఎస్. ప్రభాకరరావు, అంగన్వాడి సూపర్వైజర్లు ఎన్. కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ఏ కొత్తపల్లిలో ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దేవరాపల్లి, మార్చి12, మేజర్ న్యూస్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయడంకా మోగిస్తుందని ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, జడ్పిటిసి కర్రీ సత్యం అన్నారు. మండలంలోని ఏ కొత్తపల్లి గ్రామంలో గురువారం వైయస్సార్సీపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేసి భారీ కేక్ కట్ చేశారు. అంతకుముందు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ 15 ఏళ్ల కిందట ప్రారంభమై ఆవిర్భావం నుంచి నేటి వరకు దేశ చరిత్రలోనే పెను సంచలనం రేపేందన్నారు. అలాగే ప్రాంతీయ, జాతీయ పార్టీల ప్రజా వ్యతిరేక పాలనకు దీటుగా పోరాడి వైఎస్ఆర్సిపి జెండాను ప్రజల గుండెల్లో ముద్ర వేసుకుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అనేక సంక్షేమ పథకాలను పొందిన ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటూనే ఉన్నారన్నారు. గతంలో ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా వైసిపి పాలన సాగించిందన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్టీ శ్రేణులు స్వీట్లు పంచి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఉగ్రుకుల గంగాభవాని, పంచాడ సింహాచలం నాయుడు, డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, వరదపురెడ్డి లలితా నాయుడు, కె. వి రమణ, మండల యువజన విభాగం అధ్యక్షులు కర్రీ సూరి నాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు దాడి జగన్నాథ రావు (జగన్ ), గంధం రామకృష్ణ, రొంగలి వెంకట్రావు (నీలిమా), నాగిరెడ్డి షట్టర్ నాయుడు, దాసరి సంతోష్ కుమార్, ఉప సర్పంచులు కొండూరు సర్వనాయుడు, కాటిపాము పెదనాయుడు, ఎంపీటీసీ పోతల వెంకట రావు, పోలిపురెడ్డి వెంకటరమణ, జామి గోవింద, చల్లా నాయుడు, తమటపు నాయుడు, గొర్లి రామ కొండలరావు, మహిళ నాయకురాలు రొంగలి నారాయణమ్మ, రమాదేవి, వేచలపు వాణి, బండారు దేముడు నాయుడు, దాసరి గోపి, గేదెల నరసింహమూర్తి, బండారు ప్రసాదు, లెక్కల తాతం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్



**మునగపాక, మార్చి 12, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో హెచ్. పి. వి. వ్యాక్సిన్ లాంచ్ కార్యక్రమం గురువారం ప్రారంభించారు, ఈ కార్యక్రమం లో మునగపాక వైద్యాధికారి డా. ఎన్.విమల గిరి మాట్లాడుతూ 14 సం.ల వయస్సు ఉన్న బాలికలందరికీ ప్రభుత్వం ఉచితముగా వేస్తుందని, ఈ వ్యాక్సిన్ ద్వారా స్త్రీలకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ అనే ప్రాణాంతక క్యాన్సర్ రాకుండా నియంత్రించవచ్చని తెలియజేశారు. మునగపాక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.ఉషా రాణి మాట్లాడుతూ 14 సం.ల బాలికలు అందరూ ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలని, తద్వారా జీవితకాలం క్యాన్సర్ బారిన పడకుండా నియంత్రించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మునగపాక మండల పరిషత్ అధ్యక్షులు ఎం.జయలక్ష్మి, మునగపాక గ్రామ సర్పంచ్ దిమ్మల .అప్పారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్ . దేవకాంత, బాలికలు, తల్లిదండ్రులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**నర్సీపట్నం మార్చి 12 మేజర్‌న్యూస్:** గురువారం డాన్ బోస్కో ప్రాంగణం నందు కొయ్యూరు మరియు చింతపల్లి మహిళ పరస్పర సహాయ సహకార సంఘాలు "అంతర్జాతీయ మహిళా దినోత్సవ "ఉత్సవాలు జరుపుకున్న సందర్భంగా ముఖ్య అతిథులుగా గనిశెట్టి సూరిమణి గారు అదనపు ప్రోగ్రాం అధికారి , గొలిగొండ మండలం, మరియు నర్సీపట్నం, గ్రంథాలయ అధికారిణి . దమయంతి, గ్రేడ్ -1 లైబ్రేరియన్, డాన్ బోస్కో మిషన్ అధినేత, మరియు మహిళా సంఘాలకు సీఈవో గారైన బాలశౌర్ రెడ్డి వైస్ రెక్టర్ మరియు అడ్మినిస్ట్రేటర్ . మరియదాసు సుపీరియర్ సిస్టర్. మోనిక , కోఆర్డినేటర్ సిస్టర్. పద్మ , మరియు ఫీల్డ్ కోఆర్డినేటర్స్ చింతపల్లి మరియు లోతుగెడ్డ జంక్షన్ గ్రామాలనుంచి, కొయ్యూరు మండలం డౌనూరు, రేల్లలపాలెం, మరియు మర్రిపాలెం గ్రామాల నుంచి సుమారు 60 మంది మహిళలు ఈ సమావేశమునకు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులు మహిళలను వారి బాధ్యతలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. మహిళలు ధైర్యం,సహనం ప్రేమ సమాజంలో అందరికీ ప్రేరణగా నిలుస్తాయి. అదేవిధంగా మహిళలు సాధికారతతోనే సమాజం ముందుకు సాగుతుందని చెప్పారు.

## శ్రీ ముసలి తల్లి అమ్మవారి ఫంక్షన్ హాల్ కి స్లాబ్ నిర్మాణం



**మునగపాక మార్చి 12 మేజర్ న్యూస్:** మండలంలో అరబుపాలెం గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ ముసిరి తల్లి అమ్మవారి ఫంక్షన్ హాల్ సెకండ్ ఫ్లోర్ స్లాబ్ ముహూర్తము గురువారం సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ కోయిలాడ మోహన్ గంగాధర్, తదితరులు పూజా కార్యక్రమం తో ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్రకి ప్రసిద్ధి చెందిన శ్రీ ముసలి తల్లి అమ్మవారి ఆలయం ఫంక్షన్ హాలుకు గ్రామస్తులు, పెద్దలు, ఇతర గ్రామాలలో స్థిరపడిన వారి ఆర్థిక సహాయంతో సెకండ్ ఫ్లోర్ స్లాబ్ ఈరోజు వేయడం జరిగిందని, శ్రీ ముసలి తల్లి అమ్మవారి ఆలయ నిర్మాణంలో ఎవరైనా విరాళాలు ఇవ్వదలుచుకుంటే ఆలయ కమిటీ వారిని సంప్రదించాలని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొడ్డి బుజ్జి, కోరుమిల్లి లీలా కృష్ణ, బొడ్డేడ మోహన్,బొ డ్డేడ గంగాధర్, సరగడం లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు

## మునగపాక లో వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మునగపాక, మార్చి 12, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం అనకాపల్లి జిల్లా వైకాపా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, వైయస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం కేక్ కట్ చేసి , ప్రసాద్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా కార్యకర్తలు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, మాజీ సీఎం, వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి అమలు చేసేవారని, ఇప్పుడున్న ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని, ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి వైసిపి కార్యకర్త ప్రజలలోనికి విధిగా తీసుకువెళ్లి రానున్న స్థానిక ఎన్నికలలో వైసీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బొడ్డేడ ప్రసాద్ అన్నారు,ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెంటకోట స్వామి సత్యనారాయణ, దిమ్మల అప్పారావు, ఆడారి త్రిమూర్తులు,బొడ్డేడ శ్రీనివాసరావు, బి శెట్టి గంగ అప్పలనాయుడు, ఆడారి కాశి బాబు,దాసరి అప్పారావు,సుందరపు తాతాజీ,మద్దాల వీరు నాయుడు,పెతకం శెట్టి రామ జోగినాయుడు, మొల్లేటి నారాయణరావు ,కాండ్రేగుల నూకరాజు, మల్ల కనుమ నాయుడు, ఇందల సింహాచలం నాయుడు, పిట్ట మంగారెడ్డి, కర్రీ పెద్దబ్బాయి, దొడ్డివరహా,దొడ్డి బుజ్జి, మల్ల కాశి సురేష్,కాండ్రేగుల కిరణ్, కర్రీ మురళి,శ్రీపతి రామకృష్ణ,కాండ్రేగుల జగన్, బీసెట్టి ఈశ్వరరావు, చీర రమణమ్మ, మొల్లేటి అచ్చయ్య నాయుడు,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## నర్సీపట్నంలో అంగరంగ వైభవంగా శ్రీ నూకాలమ్మ అమ్మవారి పునఃప్రతిష్ఠా మహోత్సవం





**నర్సీపట్నం మార్చి 12 మేజర్ న్యూస్:** నర్సీపట్నంలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం నూతన ఆలయ ప్రారంభోత్సవం మరియు విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవాలు మూడు రోజుల పాటు కన్నుల పండువగా జరిగాయి. గురువారం నాడు జరిగిన ఈ ముగింపు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా సాగాయి. దాండియా, డప్పు చప్పుళ్లు, కోలాటాల నడుమ యాగశాల నుండి అమ్మవారి నూతన ఆలయం వద్దకు జరిగిన ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు , వారి సతీమణి శ్రీమతి పద్మావతి దంపతులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ , డాక్టర్ సువర్ణ, చింతకాయల రాజేష్, దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఉదయం 9.14 నిమిషాలకు యంత్ర విగ్రహ ప్రతిష్ఠ, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం తదితర కార్యక్రమాలు వేదమంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా పూర్తయ్యాయి, అనంతరం భారీ అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ..నర్సీపట్నానికి నూకాలమ్మ ఇలవేల్పు అని, పది, పదకొండు, పన్నెండు తేదీల్లో నిష్ణాతులైన పండితులతో మూడు రోజుల పాటు హోమాలు ఎంతో ఘనంగా నిర్వహించామని తెలిపారు. అలాగే ముందురోజు వేలాది మంది మహిళలు కలశాలతో పసుపు నీళ్లు తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించిన ఘట్టం అత్యంత వైభవంగా జరిగిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నేటి నుంచే జాగారాలు మొదలవుతున్నాయని, రాబోయే అమావాస్య నూకాలమ్మ పండుగకు భక్తులంతా తరలివచ్చి ప్రతిరోజూ అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. అంతేకాకుండా, ఏప్రిల్ 1వ తేదీన నర్సీపట్నంలో మరిడమ్మ పండుగ కూడా ఉండనుందని, ఈ వేడుకకు ఎక్కడెక్కడో ఉన్న బంధువులు, చుట్టాలు, అన్నదమ్ములను ఆహ్వానించి పిల్లపాపలతో కలసి ఎంతో ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇంతటి భారీ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తనకు పూర్తిగా సహకరించిన ప్రతి ఒక్కరికీ అయ్యన్నపాత్రుడు ఈ సందర్భంగా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూకాంబికను దర్శించిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాధ్



**అనకాపల్లి, మార్చి 12, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు రాష్ట్ర పండగగా గుర్తింపు పొందిన అనకాపల్లి గరపాలెంలో వెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో గురువారం మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం హయంలో గుడి నిర్మాణం ప్రారంభించబడి నేటి ప్రభుత్వ హయాంలో పూర్తి అయ్యి నేడు భక్తులకు అందుబాటులోకి రావడం సంతోషకరం అని అన్నారు. 10 కోట్ల రూపాయల నిధులతో నేడు విశాలంగా నిర్మాణం కావడం చాలా ఆనందం అని అన్నారు. నూకాలమ్మ వారి ఆశీస్సులు అందరిపై వుండాలని అన్నారు. 2023లో వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో నూకాంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మానానికి శ్రీకారం చుట్టడమే కాకుండా, తన హయాంలో అప్పటి ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, పాలకవర్గ సభ్యుల పర్యవేక్షణలో 60% పనులు పూర్తిచేసుకోవడం జరిగిందని, ఈ మధ్యకాలంలో మిగిలిన నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంబింపబడిన శ్రీ నూకాంబిక పునర్నిర్మాణ ఆలయాన్ని ప్రారంబించారని అన్నారు. మాజీ ఎంపీ బీశెట్టి వెంకట సత్యవతి, జిల్లా వైసీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, పార్లమెంట్ పరిశీలకులు శోభ హైమావతి, అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ మలసాల భరత్ కుమార్, వైసీపీ నాయకులు మందపాటి జానకిరామరాజు, జాజుల రమేష్, కేఎం నాయుడు, బొడ్డేడ శివ, కోరుకొండ రాఘవ, ఎంపీపీ గొర్లి సూరిబాబు, గొల్లవిల్లి శ్రీను, మలసాల కిషోర్, పెద్దిశెట్టి గోవింద ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి ప్రస్తుత ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను, మాజీ దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ధర్మకర్తలు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు,కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్, మాజీ ధర్మకర్తల తదితరులు పాల్గొన్నారు.

## హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో రేపు ఇఫ్తార్ విందు



**నక్కపల్లి, మార్చి 12, మేజర్‌న్యూస్:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పాయకరావుపేట నియోజకవర్గంలో ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నక్కపల్లి మండలంలో మంత్రిగారి నివాసం వద్ద ఈ ఇఫ్తార్ విందు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన ముస్లిం సోదరులు సుమారు వెయ్యి మంది హాజరుకానున్నారు. రంజాన్ మాసం పవిత్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నారు. ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హోం మంత్రి అనిత స్వయంగా హాజరుకానున్నారు. పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు నక్కపల్లిలోని మంత్రిగారి నివాసం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమము లో పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు,ముస్లిం సోదరులు ఉన్నారు.

## శరవేగంగా సంపతిపురంలో భూముల రీ సర్వే



**అనకాపల్లి, మార్చి 12, మేజర్ న్యూస్:** మండలంలోని సంపతిపురం రెవెన్యూ పరిధిలో భూముల రీసర్వే పనులు శరవేగంగా నిర్వహిస్తున్నామని గ్రామ సచివాలయ సర్వేయర్ హారిక, వీఆర్వో సురేష్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు, సరిహద్దు రైతుల సమక్షంలో భూములను సర్వేచేస్తున్నామన్నారు. రీ సర్వే సందర్భంగా రైతులకు (9)(2) నోటీసులు జారీ చేసి సర్వేచేస్తున్నామని, ఎవరైనా రైతులు నోటీసులు అందకపోతే తప్పనిసరిగా తీసుకోవాలని, నోటీసులు అందని రైతులు గ్రామ సర్వేయర్ లేదా వీఆర్వోను నేరుగా గాని లేదా ఫోన్లో గాని సంప్రదించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## పాటిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు విజ్ఞాన యాత్ర




మునగపాక మార్చి 12 మేజర్ న్యూస్ మండలంలో పాటపల్లి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు గురువారం పి యం శ్రీ యాక్టివిటీస్ లో భాగంగా చదువుతోపాటు విజ్ఞానం, ఆహ్లాదం పెంపొందించాలని విధంగా 320 మంది విద్యార్థులను విశాఖపట్నం జూ కు విజ్ఞాన్ యాత్రకు తీసుకువెళ్లామని ప్రిన్సిపాల్ ఎస్ ఎస్ శ్రీలక్ష్మి తెలిపారు, మన మోడల్ స్కూల్ నుంచి ఎన్ఎంఎంఎస్ కు 65 మంది విద్యార్థులు ఎగ్జామ్ వ్రాయుగా షార్ట్ లిస్ట్ కు 20 మంది ఎంపిక అయ్యారని, అలాగే ఆరవ తరగతి ప్రవేశాలకు ఈనెల 31వ తేదీ లోపు విద్యార్థులు ఆన్లైన్ చేయించుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్ఎస్ శ్రీలక్ష్మి తెలిపారు

## భూమి పూజకు ముందు నిర్వాసితులకు న్యాయం చేయాలి



**నక్కపల్లి, మార్చి 12, మేజర్‌న్యూస్:** వైజాగ్-చెన్నై పారిశ్రామిక కారిడార్ పరిధిలో ఏర్పాటు చేయనున్న అర్సెల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్కు భూమి పూజ నిర్వహించే ముందు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు వినతిపత్రం పంపారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, అమలాపురం, డి. ఎల్. పురం పంచాయతీల పరిధిలోని 11 గ్రామాల నుంచి సుమారు 5,500 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించినట్లు పేర్కొన్నారు. అయితే 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఇవ్వాల్సిన పూర్తి పరిహారం, పునరావాసం ప్యాకేజీలు ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. నిర్వాసితులకు పూర్తి ప్యాకేజీ, పునరావాసం కల్పించడంతో పాటు శాశ్వత ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు ప్రస్తుతం ప్రకటించిన రూ. 8.98 లక్షల ప్యాకేజీ సరిపోదని, దాన్ని రూ. 25 లక్షలకు పెంచాలని కోరారు. నిర్వాసిత కాలనీల్లో మౌలిక సదుపాయాలు పూర్తిగా కల్పించే వరకు ప్రజలను బలవంతంగా ఖాళీ చేయించకూడదని పేర్కొన్నారు. ఈ వినతిపత్రాన్ని నక్కపల్లి సీపీఎం కార్యాలయంలో సీపీఎం జిల్లా నాయకులు ఎం. అప్పలరాజు, ఎం. రాజేష్, మండల నాయకులు ఎం.మహేష్ బాబు, కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు పంచాయతీలకు తోపుడుబండ్లు పంపిణీ




**రావికమతం మార్చి 12 మేజర్ న్యూస్:** మండలంలో నాలుగు పంచాయతీలకు ఎంపీపీ పైలరాజు గురువారం తోపుడు బళ్ళు పంపిణీ చేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛందర కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను సేకరించేందుకు తోపుడు బళ్ళు , బకెట్లు ప్రభుత్వం సమకూర్చింది. వీటిని ఎంపీపీ పంపిణీ చేశారు. రావికమతం, చినపాచిల, మేడివాడ చీమలపాడు పంచాయతీల సర్పంచులకు తోపుడు బళ్ళు అందజేశారు . సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ప్రతి ఒక్క పంచాయతీ వినియోగంలో ఉంచాలన్నారు. ఈ కేంద్రంలో వర్మి కంపోస్ట్ తయారుచేసి పంచాయతీలకు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని సూచించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ పంచాయతీలకు గతంలో వచ్చిన ట్రై సైకిల్స్ మరమతుకు గురి కావడంతో ప్రభుత్వం తాజాగా తోపుడు బండ్లు ఇచ్చిందని తెలిపారు. అన్ని పంచాయతీలలో పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను వేరుగా సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడివాడ సూపర్ సర్పంచ్ మూర్తి, రావికమతం సూపర్ సర్పంచి మోది నాయుడు, చీమలపాడు సర్పంచ్ గంగరాజు మండల పరిషత్ సిబ్బంది లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా వైఎస్ఆర్సిపి పార్టీ



**రావికమతం మార్చి 12 మేజర్ న్యూస్ :** కార్యకర్తలకు వైయస్సార్ సిపి పార్టీ అండగా ఉంటుందని మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు కంచిపాటి జగన్నాధ రావు తెలిపారు. పార్టీ 16వ ఆవిర్భావ వేడుకలు గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ను జగన్నాథరావు ముక్కా మహాలక్ష్మి నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికార పార్టీ దాడులకు అక్రమ కేసులకు భయపడవద్దని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికలకు పార్టీ బలపడ్డానికి అవసరమైన కృషి చేయాలని కోరారు.

## మరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం



**విమాడుగుల మార్చి 12 మేజర్ న్యూస్:** మాడుగులలో మరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఉదయం నుండి భక్తులు అభిషేకాలతో అమ్మవారిని దర్శించుకుని మధ్యాహ్నం మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అమ్మవారిని దర్శించుకుని కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు కోలాటాల తో చిటికెల భజనలతో తప్పుడు గుల్ల తో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఎడ్ల పందాలు జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు భీమశెట్టి పైడి నాయుడు టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు మరువాడ ఈశ్వరరావు అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ ప్రెసిడెంట్ కమిటీ మెంబర్స్ గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలకు ఐరన్ స్టోరేజ్ అల్మిరా అందజేత



**నక్కపల్లి మార్చి 12 మేజర్ న్యూస్** :మండలం లో న్యాయంపూడి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పి 4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శి మరియు గ్రామ సర్పంచ్ రెడ్డి వరహాల బాబు ఐరన్ స్టోరేజ్ అల్మిరాను అందజేశారు. ఈ సందర్భంగా నియోజక సమన్వయ కర్త కొప్పిశెట్టి వెంకటేష్ , నక్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ స్టోరేజ్ అల్మిరా ద్వారా పాఠశాలలో పుస్తకాలు, విద్యాసామగ్రి, రికార్డులు మరియు ఇతర అవసరమైన వస్తువులను సురక్షితంగా భద్రపరచుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. దీని వల్ల పాఠశాలలో సామగ్రి సక్రమంగా నిర్వహించబడటంతో పాటు విద్యార్థులకు అవసరమైన వస్తువులు సులభంగా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

# కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 12, మేజర్‌న్యూస్**:రాష్ట్ర రాజధాని అమరావతిలో రెండు రోజులు పాటు నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణ న్. ఈ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ సంక్షేమ వసతి గృహాల్లో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడం ద్వారా సంపద తయారీ కేంద్రాలుగా తీర్చిదిద్దడం పై ప్రత్యేకంగా అభినందించారు. అనకాపల్లి జిల్లాను ఆదర్శంగా తీసుకుని రాష్ట్రమంతటా కూడా ఈ పథకాలను అమలుపరచాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో తనకు మంచి పేరు రావడంతో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ వాటికి కారకులైన పంచాయతీరాజ్ శాఖ అధికారులకు కాకుండా విద్యాశాఖ ఎన్‌ఆర్‌ఈజీఎస్ శాఖ అధికారులకు అభినందనలు తెలపడం ఆశ్చర్యం కలిగించింది.కాగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టిన, వాటికి మూల కారకులైన పంచాయతీరాజ్ శాఖ అధికారులను మాత్రం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ కనీస అభినందనలు తెలపకుండా సంక్షేమ వసతి గృహాలలో తడి చెత్త, పొడి చెత్త ఏర్పాటుకు విద్యాశాఖ ,ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులే చేసినట్లు వారికి అభినందనలు తెలపడంతో కష్టం మాది



అభినందనలు వారికి అంటూ పంచాయతీరాజ్ శాఖ అధికారులు మదనపడ్డారు. జిల్లాలో స్వచ్ఛభారత్ అమలు పూర్తిస్థాయిలో పంచాయతీరాజ్ శాఖ నుండి చేస్తున్నప్పటికిని మిగిలిన శాఖలు సహాయక సహకారాలు అందిస్తూన్నాయి .గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు కృషి చేస్తున్న పంచాయతీ పారిశుధ్య కార్మికులనుండి జిల్లా అధికారుల వరకు చేస్తున్న కృషి, వారి సేవలను ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గుర్తించాలని కోరుకుందాం.

# విద్యార్థులకు మాదక ద్రవ్యాల ముప్పుపై అవగాహన సదస్సు



**పరవాడ , మార్చి 12, మేజర్ న్యూస్**:స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్. మల్లికార్జున రావు ఆధ్వర్యంలో “వజ్ర ప్రహార్ కార్యక్రమంలో భాగంగా గురువారం జీవీఎంసీ పరిధిలోగల దేశపాత్రునిపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎస్ఐ కృష్ణారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ మరియు గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు ఎలా నాశనం అవుతుందో తెలిపారు. విద్యార్థులకు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని, కుటుంబాలను మరియు సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని తెలియజేశారు. అలాగే డ్రగ్స్ అలవాటు పడితే విద్య, ఉద్యోగ అవకాశాలు మరియు జీవిత లక్ష్యాలు దెబ్బతింటాయని సూచించారు.ఈ సందర్భంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యలపై అవగాహన కల్పించే వీడియోలను విద్యార్థులకు ప్రదర్శించారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, సైబర్ మోసాల నుంచి జాగ్రత్తలు తీసుకోవడం, మహిళల భద్రత వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ వైవి రమణ, 10 మంది ఉపాధ్యాయులు మరియు సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోలీసులు విద్యార్థులకు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని సూచించారు.

# పట్టణంలో ‘ఆపరేషన్ వజ్రప్రహార్’.





**అనకాపల్లి, మార్చి 12, మేజర్ న్యూస్** : అనకాపల్లిలోని పలు ప్రాంతాల్లో గురువారం పోలీసులు ఆపరేషన్ వజ్రప్రహార్ నిర్వహించారు. ఆపరేషన్ “వజ్రప్రహార” లో భాగంగా అనకాపల్లి సబ్-డివిజన్ లో డీఎస్పీ శ్రావణి ఆద్వర్యంలో మెగా కార్డన్ అండ్ సర్చ్ ను పట్టణంలో ఏఎంసీ కాలనీ, చేపల బజార్, విజయరామరాజుపేట ప్రాంతాల్లో చేపట్టారు. ఏఎంసీ కాలనీ లోగల గృహ సముదాయాలు, పాడుబడిన ఇల్లు, ఇతర ప్రదేశాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. గతంలో గంజాయి కేసులలో ప్రమేయం ఉన్నటువంటి ముద్దాయిల ఇళ్లల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 14 మంది పోలీసు అధికారులు, 90 మంది సిబ్బంది పాల్గొని కాలనీలో ఇళ్లులను, వ్యక్తులను తనిఖీలు నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేసి రికార్డ్స్ లేని 9 మోటార్ సైకిళ్ళు ను స్వాధీన పరచుకున్నారు. నిమ్మకాయల జ్యోతి సూర్య ప్రభాకర్ ఇంటి వద్ద నుండి మూడు కేజీల గంజాయి మూటను, దొడ్డి తిమోతి ఇంటి వద్ద 4 కేజిల గంజాయిని, అదే విధముగా మల్లంపర్తి గణేష్ అలియాస్ రామ్స్ సన్ ఆఫ్ చిన్నారావు ఇంటి వద్ద డ్రగ్ ఇన్స్పెక్టర్ సమక్షమంలో 165 ఇంజెక్షన్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 , 100 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి “ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ” నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ, రూరల్ సీఐ అశోక్ కుమార్, ఈగల్ టీం, స్పెషల్ పార్టీ మొత్తం 115 మందితో ఈ కార్యక్రమం చేపట్టారు.

# ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయండి



**నక్కపల్లి:దేవవరం మార్చి12**:విద్యార్థులందరూ ఆత్మస్థైర్యంతో చదివిన అంశాలను అర్థమయ్యేలా పరీక్షలు వ్రాయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. అప్పారావు నాయుడు తెలిపారు. గురువారం దేవవరం ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. వంద రోజుల ప్రణాళిక అమలవుతున్న తీరు పరిశీలించారు వారు చెప్పిన సమాధానాలతో ఆయన సంతృప్తి చెందారు. రైజింగ్ స్టార్స్ తో ఆయన ప్రత్యక్షంగా మాట్లాడి వారికి ధైర్యాన్ని అందజేశారు. చదివిన అంశాలను స్పష్టంగా అర్థమయ్యేలా రాస్తే మంచి మార్కులు సాధించడానికి అవకాశం ఉందన్నారు పరీక్షలు పూర్తయ్యే వరకు టీవీలు బంద్ చేయాలని, ఎవరూ కూడా సెల్ ఫోన్లు జోలికి పోవద్దని, ఆయన అన్నారు. పరీక్షల పూర్తయ్యే వరకు జంక్ ఫుడ్స్ కి దూరంగా ఉండాలని ఆహార నియమాలను పాటించాలని, ఆయన అన్నారు. ప్రిపరేటరీ పరీక్షలు గ్రాండ్ టెస్ట్ పరీక్షలలో వచ్చిన మార్కులను ఆయన పరిశీలించారు విద్యార్థుల యొక్క ప్రగతిని చూసి ఆయన అభినందించారు. ఈయన వెంట హై స్కూల్ హెచ్ఎం వేమగిరి నూకరాజు ఉపాధ్యాయులు ప్రభావతి, లచ్చ బాబు, నాగా చారి తదితరులు ఉన్నారు

## రావికమతం సబ్ స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాల్లో
# విద్యుత్ సరఫరా నిలిపివేత



**రావికమతం మార్చి 12 మేజర్ న్యూస్** :రావికమతం సబ్ స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని నర్సీపట్నం ఈపీడీసీఎల్ రామకృష్ణారావు తెలిపారు . 24 గంటల విద్యుత్ సరఫరాకు సంబంధించి పనులు చేయాల్సి ఉన్నందున మేడివాడ అప్పలంపాలెం, కానాడ, పి. పొన్నవోలు జిజిడిపల్లి గ్రామాలలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విచ్చేసర నిలిపిస్తున్నామని వివరించారు.

# 120 కేజీల గంజాయి స్వాదీనం



**మాకవరపాలెం,మార్చి12, మేజర్ న్యూస్**:అక్రమంగా తరలిస్తున్న 120 కేజీల గంజాయిని స్వాదీనం చేసుకున్నామని నర్సీపటత్నం డీఎస్పీ పీ.శ్రీనివాసరావు తెలిపారు. మాకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడుకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు గురువారం ఉదయం పైడిపాల జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారన్నారు. ఈ నేపధ్యంలో మహీంద్ర మినీ ట్రక్కు తనిఖీ చేయగా ఐదు తెలుపు రంగు గోనె సంచుల్లో 120 కేజీల గంజాయి లభ్యమైందన్నారు. ఈ నేపధ్యంలో కొప్పి సత్తిబాబు, పైల సురేష్, పరవాడ శ్రీనివాస్, కర్రి కృష్ణ అనే నలుగురు నిందితులను అరెస్టు చేశామని, ముగ్గురు పరారీలో ఉన్నారన్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.60లక్షలు ఉంటుందని చెప్పారు. ఒక మహీంద్ర ట్రక్తో పాటు ఒక ద్విచక్ర వాహనం, నాలుగు సెల్ ఫోన్లను స్వాదీనం చేసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, ఎస్సై దామోదర్ నాయుడు, సిబ్బంది పాల్గన్నారు.

# అట్టహాసంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అరకులోయ, మార్చి 12, మేజర్‌న్యూస్:** అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో అట్టహాసంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా, ఉల్లాసంగా16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ముందుగా స్థానిక పార్టీ కార్యాలయంలో వైయస్సార్సీపి శ్రేణులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం పార్టీ జెండాను ఆవిష్కరించి స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఎమ్మెల్యే పాలు, రొట్టెలు,పండ్లు తదితర వంటివి పంపిణీ చేసి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయాలను సాధించడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సూచించారు.2029వ సంవత్సరంలోజరిగే ఎన్నికల్లో మళ్ళీ మనమే విజయం సాధించేలా కృషి చేయాలని ఆయన కోరారు.గడప గడపకు సంక్షేమం,అభివృద్ధి అందించిన గొప్ప ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని,ఇలాంటి పార్టీలో మనందరం పనిచేయటం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిందేమీ లేదని,ప్రజలకు చెప్పుకోవడానికి ఏమీ లేక దేవుడిని అడ్డం పెట్టుకొని రెండేళు గడిపేసారని ఆయన విమర్శించారు.సమిష్టి కృషితో వైఎస్సార్ ఆశయాలను



సాధించడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం ఆయన పాదాల చెంత 2011వ సంవత్సరం మార్చి 12వ తేదీన పురుడు పోసుకున్న ప్రజల పార్టీయే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ఆయన వివరించారు.16 సంవత్సరాల ఈ పోరాటంలో అనేక పోరాటాలు,అనేక విజయాలన్నారు. పోరాటాల మధ్య పుట్టి ప్రజల ఆశీర్వాదాలతో అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నట్టు ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం చెప్పారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి, ఉపాధ్యక్షుడు రేగం.

## మైనర్ వివాహానికి సంబందించి ప్రధాన చట్టం బాల్య వివాహాల నిరోధక చట్టం 2006...

**– భారతీయ హ్యూమన్ రైట్స్ కమిషన్.. ఆల్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్.. పుల్లెల నాగేశ్వరరావు..**



**హుకుంపేట, మార్చి 12, మేజర్‌న్యూస్:** ప్రోహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, 2006.ఇది అమ్మాయిలకు 18,అబ్బాయిలకు 21 సంవత్సరాల లోపు వివాహాలను నిషేదిస్తుందని వీటిని చెల్లనివిగా పరిగణించి, ఉల్లాంఘించిన వారికి శిక్షలు విధిస్తుందని ఈ చట్టం భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల (ఆర్టికల్ 14,15,19,21)స్ఫూర్తితో, బాలికల విద్య, సమాన హక్కులను కాపాడడం, వారి బాల్యాన్ని పరిరక్షించడం లక్ష్యంగా పనిచేస్తుందని అయినప్పటికి చట్టం అమలులో సవాళ్లు ఉన్నాయని భారతీయ హ్యూమన్ రైట్స్ కమిషన్. ఆల్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ పుల్లెల నాగేశ్వరావు తెలిపారు. గురువారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ప్రధాన చట్టం (ప్రోహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006) నిర్వచనం :18 సంవత్సరాల లోపు అమ్మాయిలు. 21 సంవత్సరాల లోపు అబ్బాయిల వివాహాలను బాల్య వివాహంగా పరిగణిస్తుంది. నిషేధం :ఈ చట్టం బాల్య వివాహాలను నిషేదిస్తుంది. మరియు వాటిని చెల్లనివిగా చేస్తుంది. శిక్షలు :మైనర్లను వివాహం చేసుకున్న వారికి వివాహానికి సహాయపడిన వారికి జైలు శిక్ష (2సంవత్సరాలు). జరిమానా లేదా రెండూ విధించబడతాయి (సెక్షన్ 9ప్రకారం). రద్దు:మైనర్ గా వివాహం చేసుకున్న వ్యక్తి. 18ఏళ్ళు నిండిన రెండేళ్ల లోపు ఆ వివాహాన్ని రద్దు చేసుకోవడానికి కోర్టును ఆశ్రయించవచ్చు. రాజ్యాంగం మరియు ఇతర చట్టమైన అంశాలు:లిరాజ్యాంగ ఆర్టికల్:సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం, ఆర్టికల్ 14(సమానత్వం), 15(వివక్ష లేకపోవడం), 19(స్వేచ్ఛ), 21(జీవించే హక్కు)వంటివి బాల్య వివాహాలను నిరోదించడంలో ముఖ్యమైనవి. ఉద్దేశం:బాలికల విద్య, ఆరోగ్యం, సమాన అవకాశాలను ప్రోత్సహించడం, లింగ సమాన త్యాన్ని సాధించడం ఈ చట్టాల వెనుక ఉన్న ప్రధాన లక్ష్యాలు. సవాళ్లు ఒప్రస్తుత స్థితి :చట్టం ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు ఇంకా కొనసాగుతున్నాయి. దీనిపై అవగాహన, అమలు అవసరం. మహిళల వివాహ వయస్సును 21కి పెంచే ప్రతిపాదనలు, బిల్లులు కూడా చర్చలో ఉన్నాయి. ఇది లింగ సమానత్వాన్ని మరింత పెంచుతుందని భావిస్తున్నారని భారతీయ హ్యూమన్ రైట్స్ కమిషన్..ఆల్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ పుల్లెల. నాగేశ్వరరావు అన్నారు.

## జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారిణి కమలకుమారికి సత్కారం

**అరకులోయ, మార్చి 12, మేజర్‌న్యూస్:** వైద్యరంగంలో ఉన్నత విద్యాభ్యాసం కోసం పయనమవుతున్న అల్లూరి సీతారామరాజు జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ చట్టు.కమలకుమారిని అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి. కృష్ణమూర్తి నాయక్, వైద్యాధికారులు,వైద్య సిబ్బంది గురువారం ఘనంగా సత్కరించారు.గిరిజన ప్రాంతంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారిణిగా పనిచేసి విశేష సేవలు అందించిన అల్లూరి జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ చట్టు. కమలకుమారి పీజీ కోర్సులు పూర్తిచేసేందుకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఆమె గిరిజన రోగులకు చేసిన సేవలను గుర్తు చేస్తూ, ఆమెను అభినందిస్తూ శాలువా కప్పి సన్మానించారు. ఈ గిరిజన వైద్యాధికారిణి చట్టు.కమలకుమారి 2018వ సంవత్సరంలో డుంబ్రిగుడ మండలంలోని



కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు రెండున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించారు.2019-2020 వ సంవత్సరంలో కరోనా మహమ్మారిని ధైర్యంగా ఎదుర్కొని రోగులకు సేవలు అందించారు.కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ విశిష్ట సేవలు అందించినందుకు గాను వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఆమె సర్వీసును క్రమబద్ధీకరించారు.సర్వీసు క్రమబద్ధీకరణ అనంతరం అరకులోయ మండలంలోని గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ వైద్యాధికారిణిగా నియమింపబడ్డారు.గిరిజన మహిళ డాక్టర్ రోగుల పట్ల చూపిన ప్రేమాభిమానాలు, వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలతో అతి తక్కువ సమయంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారిణిగా పదోన్నతి పొంది ఉన్నత శిఖరాన్ని అధిరోహించి నేడు ఉన్నత విద్య పీజీ కోర్సుకు ఎంపికయ్యారు.పీజీ కోర్సు కు ఎంపికైన కమల కుమారికి ఆల్ ది బెస్ట అంటూ అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి.కృష్ణమూర్తి నాయక్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఏజెన్సీ సీనియర్ వైద్యాధికారి విశ్వేశ్వర నాయుడు,డాక్టర్ కిరణ్,పలువురు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న హుకుంపేటలో సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో ప్రజా వేదిక (గ్రీవెన్స్)



**హుకుంపేట, మార్చి 12, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ మానవ వనరులు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు శుక్రవారం హుకుంపేట ఎంపీడీవో కార్యాలయంలోని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, టీడిపి అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటలకు ప్రజా వేదిక (గ్రీవెన్స్ ) ప్రారంభం కానున్నది. ప్రజలు వారి సమస్యలను తెలియజేయవచ్చు. గ్రీవెన్స్ కు వచ్చే వారంతా మీ మీ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావలసిందిగా వినతి. కార్యకర్తల సమావేశం అదేరోజు మధ్యాహ్నం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో దొన్ను దొర సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. క్యాంపు కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..



**డుంబ్రిగుడ, మార్చి 12, మేజర్‌న్యూస్:** మండలంలోని తూటంగి పంచాయితీ లా సేరు గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదుర ప్రాంతాల గ్రామాల గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించడమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఏ. ఎస్ స్వామి, హెచ్ వి. పద్మ, హెచ్ ఓ రోషిని. హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్‌పీలో నేడు మహిళా జన్ సున్వాయి

**విశాఖసిటీ, మార్చి 13, మేజర్‌న్యూస్:** మహిళలకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మహిళా జన్ సున్వాయి కార్యక్రమం నేడు నిర్వహించనున్నారు. విశాఖపట్నంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ పబ్లిక్ హియరింగ్ జరుగుతుందని ఐసీడీఎస్ పీడీ కె.వి. రామలక్ష్మి తెలిపారు. ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు పాల్గొని మహిళల నుంచి వచ్చిన పెండింగ్ ఫిర్యాదులు, అలాగే వాక్-ఇన్ ఫిర్యాదులను స్వీకరించి విచారణ చేపడతారు. విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు చెందిన మహిళలు తమ సమస్యలను నేరుగా కమిషన్ ముందు ఉంచుకునే అవకాశం కల్పించారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# మారుతున్న కాలానిగుణంగా విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి

**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 12, మేజర్‌న్యూస్:** మన సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులు అవలంభించుకోవాలని, మారుతున్న కాలానిగుణంగా విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలని ముఖ్యఅతిథిగా హాజరైన విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ కళాభారతి కార్యదర్శి శ్రీరామదాసగా ప్రసిద్ధి వహించిన డాక్టర్ జి.ఆర్.కె. ప్రసాద్ అన్నారు. గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ పీజీకళాశాల అటానమస్ ఎంవీపీ ద్వారకానగర్ శాఖల వార్షికోత్సవం ఋషికొండ ఆరుబయలు రంగస్థలం ప్రాంగణంలో ఘణంగా గురువారం జరిగింది. ఈనందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం, నైతిక విలువలతో మర్యాథా పురుషోత్తములు అయిన ఆదర్శ నాయకులను లక్ష్యంగా వ్యక్తిత్వాన్ని నిర్మించుకొని ఉత్తమ నమాజనిర్మాతలు కావాలని విద్యార్థులకు నూచించారు. అజిని మో టోబయోఫార్మా సర్వీసెస్ ఇండియా సంస్థ మేనిజింగ్ డైరెక్టర్ కె.వి. రాజ మరో అతిథిగా హాజరై విద్యార్థులు తాము చదిన పాఠ్యాంశంలో నేకాకుండా ఇతర రంగాల్లో కూడా నైపుణ్యం పెంచుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు మారాలన్నారు. బావిజీవితాలకు బాట కళాశాలలోనే నిర్ణయం అవుతుందన్నారు. ఈసందర్భంగా పలుసాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సాహంగా ఉన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కె.యస్.వి. బోస్ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలను అభినందించి జాతీయ విద్యా విధానంలో వస్తున్న మార్పులకు అనుకూలంగా అన్ని రంగాలలో ప్రావీణ్యం సాదించాలన్నారు. ఆచార్య పి. సోమరాజు మాట్లాడుతూ జీవీపీ విద్యార్థులు ప్రపంచ విజ్ఞాన రంగంలో బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలన్నారు. యుజి కోర్సుల కళాశాల డైరెక్టర్ డి. గిరిధర్ కళాశాల నివేదికను సమర్పించి విద్యార్థులు, అధ్యాపకులు, సాధించిన విజయాలు ఎన్నిసి ఎన్ఎస్ఎస్ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతిభను వివరించారు. అనంతరం ప్రతిభగల విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆచార్య దక్షిణామూర్తి,, ఆచార్య ప్రగడరాజగణపతి, ఆచార్య వి.ఎస్.ఆర్. కృష్ణప్రసాద్, ఆచార్య పి.వి. మోహిని, డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి



**భీమిలి, మార్చి 12, మేజర్‌న్యూస్:** ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూషన్ అఫ్ మెడికల్ సైన్సెస్, సంగివలస వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులకు గురువారం కళాశాల ప్రాంగణం లో డా.ఎన్టిఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈఏఎస్ఈ (ఎమోషనల్ అసెస్మెంట్ అఫ్ స్టూడెంట్స్ బై ఎడ్యుకేటర్స్) - ఏపీ ట్రైనర్లు ఆత్మ హత్యల నివారణ అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి చిన్న చిన్న విషయాలకు ఆందోళన చెందకుండ ధైర్యంగా ఒత్తిడిని ఎదుర్కోవాలని మరియు వైద్య విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా ఉండాలి అని సూచించారు . ఈఏఎస్ఈ (ఎమోషనల్ అసెస్మెంట్ అఫ్ స్టూడెంట్స్ బై ఎడ్యుకేటర్స్) - ఏపీ ట్రైనింగ్ డైరెక్టర్ నెల్సన్ వినోద్ మోజెస్ మరియు సంగీత మాట్లాడుతూ వైద్య విద్యలో చేరిన ప్రతి విద్యార్థి ఒత్తిడిని సున్నితంగా ఎదుర్కొని, వారి వైద్య విద్యని విజయవంతంగా పూర్తి చేసి సమాజానికి సేవలు అందిచాలని వివరించారు. ఈ ట్రైనింగ్ కోసం ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూషన్ అఫ్ మెడికల్ సైన్సెస్, సంగివలస వైద్య కళాశాల ని ఎంచుకున్నందుకు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. భాగ్యలక్ష్మి ఈ ఈఏఎస్ఈ డైరెక్టర్ డా. అపర్ణ ఉప్పలకు ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో డా. కే. నరేష్, డా. ఎస్.ఎస్.కే. ప్రకాష్, డా. కే. విజయ, డా. రేఖా దత్, డా. పి. హిమకర్ మరియు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోర్స్ ట్రైనర్లు నెల్సన్ మరియు సైకాలజిస్ట్ డా. సంగీత లను డా. ఏ. భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ పుష్పగుచ్చం మరియు శాలువా తో సత్కరించారు.

# ఎముకల పటిష్టతకు ప్రాధాన్యత ఇవ్వండి

### - నాణ్యమైన ఆహారం తీసుకోవడంలో శ్రద్ధ వహించండి - లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి



**విశాఖపట్నం, మార్చ్ 12, మేజర్‌న్యూస్:** మానవ శరీరంలో ఎముకలు ప్రధానమైనవని వాటిని సంరక్షించుకోవడం,ఆరోగ్యంగా ఉంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పెర్కొన్నారు. లీ ఫార్మా మరియు లీ హెల్త్ డొమైన్ సంయుక్తంగా ఆర్.ఎస్. బ్రదర్స్ షాపింగ్ మాల్‌తో కలిసి గురువారం ఉద్యోగుల కోసం ఉచిత ఎముకలు మరియు కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ వైద్య శిబిరం ద్వారా 150 మందికి మేలు జరిగింది.వీరికి హ్యాండ్ గ్రిప్, బి.ఎమ్.ఐ, హెచ్.బి, ఆర్.బి.ఎస్, బి.పి, ఎముక ఖనిజ సాంద్రత మరియు బాడీ కంపోజిషన్ వంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం డాక్టర్ మరియు న్యూట్రిషనిస్ట్ నివేదికలను పరిశీలించి, ఆహారపు అలవాట్లు మరియు జీవనశైలిలో చేసుకోవాల్సిన మార్పుల గురించి ప్రతిఒక్కరికీ ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ ప్రజలు ప్రతిరోజు తీసుకునే అహారంలో కచ్చితంగా నాణ్యమైన,ప్రోటీన్లతో కూడిన పదార్థాలు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖులు సరోజిని మరియు జయలక్ష్మి (క్యాంప్ కోఆర్డినేటర్లు) డాక్టర్ రావు బాబు మాధురి మరియు క్రాంతి (న్యూట్రిషనిస్టు) భాగ్యలత (జి.ఎన్.ఎమ్) నవీన్ (సౌత్ ఇండియా షాపింగ్ మాల్ రీజనల్ మేనేజర్ మరియు లీ ఫార్మా లిమిటెడ్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు

# గీతం దంత కళాశాలలో "బాసల్ ఇంప్లాంటాలజీ"పై వర్క్‌షాప్



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 12, మేజర్‌న్యూస్:** గీతం దంత కళాశాల మరియు ఆసుపత్రి లోని ఓరల్ అండ్ మాక్సిలోఫేషియల్ సర్జరీ, పెరియోడాంటిక్స్ మరియు ప్రోస్టోడాంటిక్స్ విభాగాలు సంయుక్తంగా మార్చి 10 నుంచి 12వ తేదీ వరకు "బాసల్ ఇంప్లాంటాలజీ" పై మూడు రోజులగా నిర్వహిస్తున్న వర్క్‌షాప్ విజయవంతంగా గురువారం ముగిసింది. బాసల్ ఇంప్లాంటాలజీ అనేది దంత వైద్యశాస్త్రంలో ఒక వినూత్న పద్ధతి. దవడ ఎముక బాగా తక్కువగా ఉన్నవారికి ఇది ఒక వరప్రసాదం వంటిది. సాధారణ ఇంప్లాంట్స్ వేయడానికి దవడ ఎముక బలంగా, మందంగా ఉండాలి, కాని బాసల్ ఇంప్లాంట్స్ దవడలోని అత్యంత లోతైన మరియు గట్టిగా ఉండే "బాసల్ బోన" లో అమర్చబడతాయి. దీనివల్ల ఎముక తక్కువగా ఉన్నా ఈ చికిత్స సాధ్యమవుతుంది. దవడ ఎముక బాగా అరిగిపోయిన వారికి, వయస్సు పైబడిన వారికి, ఇది సురక్షితంగా పనిచేస్తుంది. చికిత్స త్వరగా పూర్తిఅవుతుంది కాబట్టి రోగికి శ్రమ మరియు ఖర్చు కూడా తగ్గుతాయి. ఈ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమానికి డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (డిసిఐ) మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత రాష్ట్ర డెంటల్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. వైద్యులకు, వైద్య విద్యార్థులకు కీనికల్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఈ తరహా వర్క్‌షాప్‌లు అవసరమని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో గీతం దంత వైద్యులు,పిజీ విద్యార్థులు మరియు అధ్యాపకులు కలిపి సుమారు 70 మంది ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాసల్ ఇంప్లాంటాలజీలో మెళకువలు మరియు ప్రయోగాత్మక శిక్షణ పొందడం ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశ్యం అని గీతం దంత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహరావు తెలిపారు. కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, సింప్లాడెంట్ సంస్థకు చెందిన ప్రముఖ ఇంప్లాంటాలజిస్టులు డాక్టర్ వివేక్ గౌర్, డాక్టర్ లీలా కృష్ణ రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. గీతం దంత వైద్యులు డాక్టర్ ఎమ్.సతీష్, డాక్టర్ కె.రాజా వెంకటేష్ మూర్తి, డాక్టర్ కరుణాకర్ షెట్టి తదితరలు పాల్గొన్నారు.

# ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం



**ఆరిలోవ, మార్చి 12, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 10 వ వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో వార్డు పరిధిలోగల ఆదర్శనగర్ , అరుణోదయ స్కూల్ దరి లో పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు వార్డు కార్యకర్తలతో కలసి పార్టీ జండా ఎగురవేసి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. వైఎస్సార్ సీపీ పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకుని 16 వ వసంతంలోకి అడుగుపెడుతున్నటువంటి శుభ సందర్భంగా వైఎస్ఆర్సీపీ నాయకులకు, కష్టకాలంలో పార్టీ వెన్నంటి ఉంటూ, పార్టీ పిలుపు మేరకు అనేక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తూర్పు నియోజకవర్గ మున్సిపల్ విభాగం అధ్యక్షులు వైదా నారాయణరావు, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి పతివాడ వెంకటలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ గంగుల ఆనంద్, జిల్లా ట్రేడ్ యూనియన్ సెక్రటరీ పఠ్రి వరదరాజు, జిల్లా బీసీ సెక్రెటరీ కె.ఎస్.చలం, వార్డు జనరల్ సెక్రటరీలు ఒమ్మి శ్రీను, వార్డు యువజన అధ్యక్షులు కంటుబోతు తులసీరావు, పార్టీ సీనియర్ కార్యకర్తలు సత్యనారాయణ, కోరాడ గురువులు, ముద్ధం కృష్ణ వివిధ అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు , పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఏయూ ఈఈటి - 2026 అడ్మిషన్ షెడ్యూల్ విడుదల

### - ఏప్రియల్ 30 వరకు దరఖాస్తుల స్వీకరణ

**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 12, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్‌లో బి.టెక్ డిగ్రీ కోర్సులలో (సెల్ఫ్-సపోర్టింగ్ విధానం) ప్రవేశానికి ఏయూఈఈటి-2026 నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు తెలిపారు.ఏ యూ ఈ ఈ టీ -2026 కోసం దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రాసెసింగ్ ఫీజుగా 1,200 రూపాయలు చెల్లించాలి. ఎస్ సి, ఎస్ టీ, పి డ్వయూ అభ్యర్థులు వెయ్యి రూపాయలు, పరీక్ష రుసుముగా చెల్లించాలని, ఏప్రియల్ 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షను ఆఫ్‌లైన్ మోడ్‌లో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, తిరుపతి ఏడు నగరాలలో పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తారు. ప్రవేశ పరీక్షను మే 10వ తేదీన నిర్వహిస్తారు, హాల్ టికెట్లను మే 7వ తేదీ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. కోర్సుల వివరాలు, కోర్సు ఫీజు ఇతర వివరాలతో కూడిచ బ్రోచర్‌ను వెబ్‌సైట్‌లో ఉంచారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు ఏ యూ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. దరఖాస్తుకు సంబంధించిన ముఖ్య తేదీల వివరాలు ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ ప్రారంభం 13 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు ఈ నెల చివరి తేదీ 30 వరకు 750 రూపాయలు ఆలస్య రుసుముతో ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ మే 5,వెబ్‌సైట్ నుండి హాల్-టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకో వచ్చున్నారు.

# ఘనంగా వైయస్సార్సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం



**డుంబ్రిగుడ, మార్చి 12, మేజర్‌న్యూస్:** మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావదినోత్సవ కార్యక్రమని మండల పార్టీ అధ్యక్షుడు పి. పరశురామ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. 16వసంతాలు పూర్తి చేసుకున్నా సందర్భంగా కేక్కు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ శెట్టి. ఆనంద్రావు, సర్పంచ్లు నాగేశ్వరారవు, సుబ్బారావు, నాయకులు బాకా సింహాచలం, పాంగి నరసింగరావు, రాంప్రసాద్, మురళీ మోహన్, వినోద్, మండల కార్యదర్శులు మఠం శంకర్, హెచ్చి రామునాయుడు, దశమి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమస్యల పట్ల సానుకూల దృక్పథం అవసరం

**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 12, మేజర్‌న్యూస్:** మహిళల సమస్యల పట్ల, హక్కుల పట్ల మగవారికి సానుకూల దృక్పథం ఉండాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్. విజయ్ మోహన్ అన్నారు. స్థానిక ఆంధ్రవిశ్వవిద్యాలయ జాతీయ సేవాపథక సెమినార్ హాలులో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు "సానుకూల పురుషత్వం " (పాజిటివ్ మాస్క్యులేని అనే అంశంపై నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ మగవారు తమ శారీరక బలాన్ని మహిళలపై ఆధిపత్యం చెలాయించడాన్కి కాకుండా మహిళలకు రక్షణ కలిగించడానికి ఉపయోగించాలని అన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన యూనివర్శిటి విద్యార్థి సంక్షేమ కార్యక్రమాల డీన్ ఆచార్య ఎస్. హరనాథ్ మాట్లాడుతూ ప్రతి యువకుడు స్త్రీలను గౌరవించాలని, వీరి భావాలకు విలువ ఇవ్వాలని, సమానత్వాన్ని ఆచరణలో చూపాలని అన్నారు. సదస్సులో జండర్ సమానత్వం స్త్రీలపై కొనసాగుతున్న వివక్షత ను తొలగించడానికి తీసుకోవలసిన చర్యలు మొదలైన అంశాలపై జాతీయ సేలా పథకం జిల్లా నోడల్ అధికా8 ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా పానిటి మహిళల పట్ల సానుకూల దృకృదాన్ని కలిగి ఉంటారని, తద్వారా కుటుంబ, సమాజ,దేశ సుఖ శాంతులకు తోట్పడతో మని అందరూ ప్రతిజ్ఞ చేసారు. కార్యక్రమాన్ని జాతీయసేనా పథకం ప్రోగ్రాం కో-ఆర్టినేటర్ డాక్టర్ డి. సింహాచలం సమన్వయం చేసి, అద్యక్ష ఉపన్యాసం చేసారు. సదస్సులో పెద్ద సంఖ్యలత యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కొనసాగుతున్న నారాయణ సేవ



**ఆరిలోవ, మార్చి 12, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13 వ వార్డు లో పరిధి గల అరిలోవకాలనీ. సెక్టార్- 4 వేర్నిదుర్గానగర్ శ్రీ విఘ్నేశ్వర సీతారామలక్ష్మణాంజనేయ సాయి సహిత ఆలయం వద్ద ప్రతీ లక్ష్మీవారం నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా గ్రామ ప్రెసిడెంట్ పి. ఐ బాలరాజు మాట్లాడుతూ వీలైనంతసేవాభావం కల్గి జీవితానికి. తగు సర్దకతపొందగలమన్నారు. సేవాభావంతో ముందుకొస్తున్నదాతలకు ధన్యవాదాలుతెలుపారు. ఈనారాయణసేవకు వీలైనంతమంది సహాయ సహకారాలు అందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భారతీయ జ్ఞాన వ్యవస్థల ద్వారా భావోద్వేగ మేధస్సు అభివృద్ధికి అవగాహన ఒప్పందం

**విశాఖఎడ్యుకేషన్, మార్చ్ 12, మేజర్‌న్యూస్:** భారతీయ జ్ఞాన వ్యవస్థల ఆధారంగా భావోద్వేగ మేధస్సు ను అభివృద్ధి చేయడానికి సనాతన సింధు సత్సంగ్ (గీతా విజన్), ఈ క్యూ ఫర్ పీస్ (అమెరికా) మరియు నియంత్ ఎడ్యువర్సిటీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీ లో ఉన్న సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ సొసైటీలో జరిగిన సమావేశంలో చేయబడింది. ఈ ఒప్పందానికి సనాతన సింధు సత్సంగ్ (గీతా విజన్) తరఫున స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి, ఈ క్యూ ఫర్ పీస్ తరపున ప్రొఫెసర్ మ్యాట్ పెరెల్స్టీన్, మరియు నియంత్ ఎడ్యువర్సిటీ ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్ డా. చల్లా కృష్ణవీర్ అభిషేక్ సంతకాలు చేశారు. ఈ భాగస్వామ్యం ద్వారా భారతీయ జ్ఞాన వ్యవస్థలలోని సాంప్రదాయ బోధనలు, శాస్త్రగ్రంథాలు మరియు ఆధ్యాత్మిక సాధనల జ్ఞానాన్ని భావోద్వేగ మేధస్సుతో సమన్వయం చేస్తూ విద్యా కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు మరియు పరిశోధన కార్యక్రమాలు నిర్వహించాలనే లక్ష్యంతో ముందుకు సాగనున్నారు. ఈ భాగస్వామ్య సంస్థలు సంభాషణ, శిక్షణ మరియు విద్యా చర్చలకు వేదికలను సృష్టించడం ద్వారా వ్యక్తుల్లో భావోద్వేగ సమతుల్యత, నైతిక నాయకత్వం మరియు సమగ్ర సంక్షేమాన్ని పెంపొందించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రపంచ దృక్పథాలను మరియు భారతీయ పురాతన జ్ఞాన సంపదను కలిపి ఆధునిక కాలంలో ఉన్న మానసిక ఆరోగ్యం, విద్య మరియు నాయకత్వ అభివృద్ధి వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు ఈ కార్యక్రమం సహాయపడుతుందని తెలిపారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా ఆధ్యాత్మిక అవగాహన, భావోద్వేగ విద్య మరియు అంతర్జాతీయ విద్యా నెట్‌వర్క్‌లను కలిపే సహకార వాతావరణాన్ని నిర్మించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు పడింది. ఈ కార్యక్రమాలతో విశాఖపట్నం ఇటువంటి అంతరశాఖా కార్యక్రమాలకు ఒక ముఖ్య కేంద్రంగా ఎదగనుంది.




# నగరంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్..

**- ఎయిర్‌పోర్ట్, పద్మనాభం పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు - ధృవపత్రాలు లేని 10 వాహనాలు స్వాధీనం**





**విశాఖ క్రైం, మేజర్‌న్యూస్:** నగరంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ దృష్ట్యా విశాఖ నగర పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి ఆదేశాల మేరకు ఎయిర్‌పోర్ట్ మరియు పద్మనాభం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు అనుమానాస్పద ప్రాంతాలను చుట్టుముట్టి ప్రతి ఇంటిని నిశితంగా తనిఖీ చేశారు. అలాగే ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న వ్యక్తుల వివరాలను సేకరించి, అనుమానాస్పద వ్యక్తులపై విచారణ చేపట్టారు. అదేవిధంగా వాహనాలపై కూడా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సరైన ధృవపత్రాలు లేని 10 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నగరంలో నేరాలను అరికట్టడం మరియు ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకు ఇలాంటి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు తరచుగా నిర్వహిస్తామని పోలీసులు తెలిపారు.

# ఐటీ పార్కుల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు మాస్టర్ ప్లాన్

**- వీఈఆర్ అభివృద్ధిపై విశాఖలో రాష్ట్ర ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ సమీక్ష**

**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ పరిధిలో ఐటీ పార్కుల అభివృద్ధి కోసం, మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని రాష్ట్ర ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ వివిధ శాఖల అధికారులను, నిప్పన్ కోయి కన్సల్టెన్స్ ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. ఇరు వర్గాలతో విశాఖపట్టణం కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం ఉదయం ప్రత్యేకంగా సమావేశమైన ఆయన ఐటీ రంగ అభివృద్ధిపై చర్చించారు. ఐటీ పార్కులు, డేటా సెంటర్లు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు ఏర్పాటులో భాగంగా ఐటీ కంపెనీలను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఉన్న ఐటీ క్లస్టర్లను మరింత విస్తరించడంతో పాటు కొత్తగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. ఐటీ సంస్థలు పెట్టుబడులు పెట్టేలా రోడ్డు కనెక్టివిటీ, కమర్షియల్ స్పేస్, ఎంటర్‌టైన్‌మెంట్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలన్నారు. అదే విధంగా వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, నిప్పన్ కోయి కన్సల్టెన్స్ ఏజెన్సీ ప్రతినిధులు సంయుక్తంగా పనిచేసి ప్రాక్టికల్ రిపోర్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రాంతంలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి 60 రోజుల్లో ఐటీ రంగ అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సింహాచలం, పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, జీవీఎంసీ ఏడీసీ వర్మ, ఇతర విభాగాల అధికారులు, వీఈఆర్ పరిధిలోని జిల్లాల జాయింట్ కలెక్టర్లు వర్చ్యువల్ గా పాల్గొన్నారు.






## 13 వ వార్డు లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**ఆరిలోవ, మార్చి 12, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13 వ వార్డు వైసిపి అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఆరిలోవ కాలనీలో వైయస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. 15 ఏళు పూర్తి చేసుకొని సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలు, రాష్ట్ర స్థాయి , జిల్లా స్థాయి , నియోజకవర్గ స్థాయి నాయకులు, వార్డు పార్టీ సభ్యులు మధ్య పార్టీ జెండా ఎగరవేసి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో 13 వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్, పార్టీ సీనియర్ నాయకులు అల్లంపల్లి రాజబాబు, విక్టర్ ,శిరీష ,శ్రీనివాస్ పాత్ర, జగదీష్ ,దుర్గారావు ,వాసు, కృష్ణంరాజు, బేగం, విమల, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నైట్ షెల్టర్ల నిర్వహణలో లోపాలను సరిదిద్దండి

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** నైట్ షెల్టర్లలో నిరాశ్రయులకు కల్పించే అన్ని వసతులు అందేలా చూడాలని నిర్వాహకులకు,వారికి అందించే సదుపాయాల్లో లోపాలు లేకుండా చూడాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడుకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం ఆయన సౌత్ జోన్ పరిధిలోని టి ఎస్ ఆర్ కాంప్లెక్స్ లో ఉన్న నైట్ షెల్టర్ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నైట్ షెల్టర్ లో ఎంతమంది నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారని, వారికి కల్పించే వసతులు ,భోజనం, వారికి అందించే సేవలు, దాతల వివరాలు మొదలైన వాటిపై కమిషనర్ ఆరా తీశారు. అనంతరం నైట్ షెల్టర్ లో ఆశ్రయం పొందుతున్న వారితో మాట్లాడుతూ వసతులు, భోజనం, మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. జీవీఎంసీ ప్రతిష్టాత్మకంగా నిరాశ్రయుల కొరకు నైట్ షెల్టర్లను నిర్వహిస్తుందని, వాటి నిర్వహణలో ఎక్కడ లోపాలు లేకుండా చూడాలని, నిరాశ్రయులకు అన్ని వసతులతో పాటు భోజనం , పడక తదితర సేవలను అందించేలా పర్యవేక్షణ జరపాలని జోనల్ కమిషనర్ ఎం మల్లయ్య నాయుడుకు కమిషనర్ ఆదేశించారు. తదుపరి నైట్ షెల్టర్ లోని ఉన్న బి. సత్యవతి అనే మహిళ విశాలాక్షి నగర్ లో శ్రీ వాసవి రిటైర్మెంట్ హోమ్స్ ఒ ఓల్డ్ ఏజ్ హోమ్ లో కేర్ టేకర్ గా విధులు విధులు నిర్వహించానని , ఆ నిర్వహకులు నాకు ఎటువంటి జీతభత్యాలు లేకుండా నన్ను అక్కడి నుంచి తరిమేసారని అందుకే ఈ నైట్ సెంటర్లో ఆశ్రయం పొందుతున్నానని తగు న్యాయం చేయాలని కమిషనర్ కు తెలుపగా..., కమిషనర్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి, శ్రీ వాసవి రిటైర్మెంట్ హోమ్స్ నిర్వాహకులు ఆమె జీతం ఎందుకు ఇవ్వలేదని పర్యవేక్షణ చేసి విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ కు , రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి ద్వారా సంప్రదించి ఆ సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ యు సి డి ప్రాజెక్ట్ డైరెక్టర్ సరోజిని ను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు వెల్ఫేర్ , శానిటేషన్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## పోర్ట్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (వీపీఏ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం సాగర్‌మాల కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.ఎస్. శోభిక,వైస్ చైర్‌పర్సన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార సంస్థ లిమిటెడ్ హాజరయ్యారు. గౌరవ అతిథులుగా శ్రీమతి కె. రోష్ని అపరంజి,డిప్యూటీ చైర్‌పర్సన్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ మరియు టి. అరుణ్ ప్రసాద్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, వీపీఏ ఒ డీసీఐ పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా దివ్య హరేరీంద్ర ప్రసాద్ అడ్వకేట్ మరియు లక్ష్మీ ప్రసాద్ హాజరయ్యారు. వీపీఏ చీఫ్ మెడికల్ ఆఫీసర్ మరియు మహిళా విభాగం కన్వీనర్ డా. ఉషా దేవి, అలాగే విభాగాధిపతులు, మహిళా అధికారులు మరియు మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన డా. ఎం. అంగముత్తు చైర్‌పర్సన్ పోర్ట్ మహిళా విభాగం చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. పోర్ట్ అభివృద్ధిలో మహిళా ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటూ, తమ కృషితో సంస్థకు మరిన్ని విజయాలు తీసుకురావాలని ప్రోత్సహించారు. అలాగే శ్రీమతి కె. రోష్ని అపరంజి డిప్యూటీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వావలంబన ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళలు సంపాదించడమే కాకుండా తమ ఆదాయాన్ని పొదుపు చేసి, సరైన విధంగా పెట్టుబడి పెట్టే అలవాటు కూడా పెంపొందించుకోవాలని సూచించారు. కుటుంబ బాధ్యతలు పూర్తిగా మహిళలపైనే ఉండటం వారి వృత్తి పురోగతిపై ప్రభావం చూపవచ్చని, అందువల్ల కుటుంబంలో బాధ్యతలను అందరూ పంచుకోవడం అవసరమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మహిళలు అన్ని రంగాల్లో చేస్తున్న సేవలను కొనియాడుతూ, ఉద్యోగ ప్రదేశంలో మరియు ఇంటి వద్ద. సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ముందుకు సాగుతున్న మహిళలను అభినందించారు. ఈ వేడుకల సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ మహిళా విభాగం ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. త్వరలో పదవీ విరమణ పొందనున్న సీనియర్ మహిళా ఉద్యోగులను డిప్యూటీ చైర్‌పర్సన్ మరియు ఇతర అతిథులు సన్మానించారు. మహిళా విభాగం నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు కూడా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా ఉద్యోగుల కృషిని గుర్తించి, వారిని ప్రోత్సహించాలన్న వీపీఏ సంకల్పం మరొక్కసారి స్పష్టమైంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పోర్ట్ కార్యదర్శి ఎం. శంకర్ బాబు, మరియు వారి బృందాన్ని డిప్యూటీ చైర్‌పర్సన్ ప్రత్యేకంగా అభినందించారు.

## బీచ్ కోత నివారణ పనులు ప్రారంభం



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** బీచ్ కోత నివారణకు విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (వీపీఏ) న్యూ సాండ్ ట్రాప్ దాని అప్రోచెస్ మరియు పోర్ట్ పరిధిలోని ఇతర ప్రాంతాలు వద్ద వార్షిక నిర్వహణ డ్రెడ్జింగ్ పనులను ప్రారంభించింది. మొత్తం రూ. 82.98 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు మూడు సంవత్సరాల పాటు (2025-26, 2026-27, 2027-28) అమలు చేయబడుతుంది. ఈ డ్రెడ్జింగ్ కార్యక్రమంలో ప్రతి సంవత్సరం 2.50 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించి, ఆ ఇసుకను తీర ప్రాంతానికి పంపింగ్ చేయడం ద్వారా తీర ప్రాంతంలో కోత నివారించవచ్చు. ప్రతి సంవత్సరం ఈ పనులు 45 వాతావరణ అనుకూల పనిదినాలలో పూర్తి చేయడానికి ప్రణాళిక రూపొందించారు. ఈ మూడు సంవత్సరాల ప్రాజెక్టులో భాగంగా 2025-26 సంవత్సరానికి సంబంధించిన డ్రెడ్జింగ్ పనులు 10 మార్చి 2026న డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నౌక “డ్రెడ్జ్ ఙఙ×” ద్వారా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పోర్ట్ చైర్మన్ అంగముత్తు మాట్లాడుతూ, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ రామకృష్ణ బీచ్ వద్ద తీర క్షీణతను నియంత్రించేందుకు ఔటర్ హార్బర్‌లోని సాండ్ ట్రాప్‌లో లభించే ఇసుకను తరచుగా తీరానికి తరలిస్తూ బీచ్ నరిష్మెంట్ కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. విశాఖ బీచ్‌ను పరిరక్షించడానికి మరియు బలోపేతం చేయడానికి అవసరమైన ముఖ్యమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. విశాఖ నగరంలోని బీచ్‌ల ను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## పద్మనాభంలో తహశీల్దార్ లేక ప్రజలకు తీవ్ర ఇబ్బంది

**- పదోన్నతి పొంది బదిలీ అయినా గత తహశీల్దార్ - తహశీల్దార్ లేకపోవడంతో ఎక్కడ ఫైళ్లు అక్కడే పెండింగ్**



**పద్మనాభం, మార్చి 12, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో తహశీల్దార్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. గతంలో ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ కాకర ఆనందరావు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొంది ఇటీవల కాలంలో అమరావతికి వెళ్లడం జరిగింది. గత తహశీల్దార్ పదోన్నతి పొంది వెళ్లి చాలా రోజులు అవుతున్నప్పటికీ, ఆయన స్థానంలో ఇప్పటివరకు ఎవరిని భర్తీ చేయకపోవడంతో ఎక్కడి ఫైళ్ళు అక్కడే పెండింగ్ లో ఉండిపోయే పరిస్థితి నెలకొంది. తహశీల్దార్ లేక విద్యార్థులకు కావలసిన సర్టిఫికెట్స్ గానీ , ప్రజలకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్స్ గానీ సకాలంలో అందక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరి కొంతమంది తహశీల్దార్ లేకపోవడంతో చెట్ల కింద కూర్చుని పడి గాపులు కాస్తున్నారు.మరీ ముఖ్యంగా ప్రతి సోమవారం నిర్వహించవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ను నిర్వహించకపోవడంతో తహశీల్దార్ కార్యాలయానికి దరఖాస్తులతో వస్తున్న ప్రజలు తహశీల్దార్ లేకపోవడంతో తీవ్ర నిరాశతో వెన్నుతిరుగుతున్నారు. అంతేకాకుండా తహశీల్దార్ లేనటువంటి కార్యాలయానికి సిబ్బంది కూడా సమయానికి రావడం లేదని స్థానికులు వాపోతున్నారు. సిబ్బంది సమయానికి రాక చిన్న చిన్న దరఖాస్తులు కూడా పెండింగ్ లో ఉండిపోతున్నాయని స్థానిక ప్రజానీకం తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. మండలంలో తహశీల్దార్ లేని లోటును కూటమి నేతలైనా స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకుని వెళ్లి, పద్మనాభంలో తహశీల్దార్ లేని లోటును భర్తీ చేయాలని కూటమి నేతలకు స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు. అంతేకాకుండా దీనిపై జిల్లా యంత్రాంగం కూడా దృష్టి సారించాలని పద్మనాభం ప్రాంత ప్రజలు అధికారులను కోరుతున్నారు.



# దేశంలోనే విశాఖకు మొదటి పరిశుభ్ర నగర స్థాయి లక్ష్యంగా కృషి చేయండి

**: జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** దేశంలోనే విశాఖకు మొదటి పరిశుభ్ర నగర స్థాయి లక్ష్యంగా కృషి చేయాలని, 2025 - 26స్వచ్ఛ సర్వేక్షన్లో అన్ని పారామితులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టి విధులు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఉన్నతాధికారులను , జోనల్ కమిషనర్లను ఆదేశించారు. గురువారం ఆయన వివింఆర్డిఏ హెరీనా చిల్డ్రన్ థియేటర్లో జీవీఎంసీ అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, ఎస్ఎస్ వర్మ, పి. నల్లనయ్య, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, సిసిపి ఏ ప్రభాకర్ రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ ఇతర అధికారులతో కలిసి స్వచ్ఛ సర్వేక్షన్ లో చేపట్టవలసిన పారామితులు, కార్యాచరణ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణలో జీవీఎంసీ కి మొదటి ర్యాంకు లక్ష్య సాధనకు అన్ని విభాగ అధికారులు సంయుక్తంగా పనిచేయాలని ఆదేశించారు. మరి కొద్ది రోజుల్లో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం విశాఖ నగరానికి వస్తున్నందున అన్ని స్థాయి అధికారులు వారి విధులు పట్ల విశాఖ నగర స్వచ్ఛతకు అన్ని పారామితులను క్షుణ్ణంగా పరిశీలించి తగిన కార్యాచరణ చేపట్టి విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా డోర్ టు డోర్ కలెక్షన్, వ్యర్థాల విభజన, పౌరుల ఫీడ్బ్యాక్ పై అవగాహన కార్యక్రమాలు, ఎన్జీవోలు, సోషల్ ఆర్గనైజేషన్లు, నివాసిత సంక్షేమ సంఘాల సహకారం, సి అండ్ డి వేస్ట్, పింక్ టాయిలెట్స్, ప్రజా మరుగుదొడ్లు, పాఠశాల మరుగుదొడ్లు, గ్రీన్ బెల్ట్ , త్రిబుల్ ఆర్ సెంటర్ ల నిర్వహణపై నిత్య పర్యవేక్షణ, వ్యర్థాల విభజన, బహిరంగ మల,మూత్ర విసర్జన, మొదలైన అంశాలను పరిగణనలోనికి తీసుకొని పై స్థాయి అధికారుల నుండి సచివాలయం కార్యదర్శుల వరకు వారి వారి విధి విధానాలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో 12,500 మార్కులు ఉన్నాయని ఎటువంటి తప్పిదం జరిగిన మార్పులు కోల్పోవడంతో పాటు వ్యతిరేక మార్కులు పడతాయని అందుకు ప్రతి అధికారి విధుల్లో అలసత్వం వహించకుండా పనిచేయాలన్నారు. జీవీఎంసీలు అన్ని విభాగాలలో, జోనల్ కార్యాలయాలలో అధికారులు వారి వారి కార్యాలయాలలో గల మరుగుదొడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇప్పటివరకు విశాఖ నగరానికి జీవీఎంసీ యంత్రాంగం నిత్యం కృషి చేస్తూ సింగల్ డిజిట్ ర్యాంకులను స్వచ్ఛ సర్వేక్షన్ లో సాధిస్తుందని ఆదిశగా 2025 26 స్వచ్ఛ సర్వేక్షన్ లో కూడా విశాఖ నగరానికి ప్రథమ స్థానమే లక్ష్యంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం అధికారులు పారామితులకు అనుగుణంగా విధులు ఏ విధంగా నిర్వహించాలో తెలపాలని కమిషనర్ కోరగా, ప్రతి అధికారి వారి చేయబోయే విధులను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అందరు జోనల్ కమిషనర్లు, సహాయక వైద్యాధికారులు, సానిటరీ సూపర్వైజరు లు, ఇన్స్పెక్టర్ లు,సచివాలయం కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు

# మెగాస్టార్ చిరంజీవికి గంటా అభినందన



**బివిశాఖపట్నం, మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని ప్రకటించిన నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. గురువారం హైదరాబాద్ లో చిరంజీవిని ఆయన నివాసంలో కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో తెలుగు పరిశ్రమకు తన స్టామినా ఆవిష్కరించిన చిరంజీవి త్వరలో విడుదల కానున్న 'విశ్వంభర'తో కొత్త రికార్డులు అందుకుంటారని పేర్కొన్నారు. భవిష్యత్ లో చిరంజీవి మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# వార్డులలో మౌలిక వసతుల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** నగర పరిధిలో అన్ని వార్డుల లో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన ఉత్తర నియోజకవర్గం పరిధిలోని 25, 26 వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ్యులు పి. విష్ణు కుమార్ రాజు, వార్డు కార్పొరేటర్లు సారిపల్లి గోవింద, ముక్కా శ్రావణి లతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, నగర అభివృద్ధి దిశగా పనిచేస్తుందని తెలిపారు. ఉత్తర నియోజకవర్గం అభివృద్ధికి శాసనసభ్యులు, వార్డ్ కార్పొరేటర్లు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. 25వ వార్డులో సుమారు రూ.109.26 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అందులో భాగంగా సామాజిక భవనం ప్రారంభోత్సవం చేసామని అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశామన్నారు. 26వ వార్డు రామకృష్ణ నగర్ లో సుమారు రూ. 78.45 లక్షల వ్యయంతో వి .ఆర్ .సి .సి గెడ్డవాలు, కాలువలు పనులకు శంకుస్థాపన చేసామన్నారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు కల్పనకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 25, 26 వార్డులలో పలు అభివృద్ధి పనులు చేపట్టి ప్రారంభించామని, మరికొన్ని అభివృద్ధి పనులు కొరకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ , బిజెపి నాయకురాలు శ్యామల దీపిక,టిడిపి వార్డ్ ప్రెసిడెంట్లు వాసు, కిషోర్, జీవీఎంసీ అధికారులు, కుటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** వి ఎం ఆర్ డి ఎ కి చెందిన ప్రధాన కళాక్షేత్రాలు, వాణిజ్య సముదాయాలు, కళా వేదికల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. గురువారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ చిల్డ్రన్ థియేటర్, గురజాడ కళాక్షేత్రం పరిసరాలను వి ఎం ఆర్ డి ఎ కార్యదర్శి మురళీ కృష్ణ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా కళా వేదికల్లో ప్రభుత్వ కార్యక్రమాలు ఎక్కువగా జరుగుతున్న సమయంలో పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరాన్ని బట్టి పరిశుభ్రత కోసం సిబ్బందిని పెంచాలని కోరారు. కార్యక్రమంలో వి ఎంఆర్ డిఎ కు చెందిన సిబ్బంది పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పాలనలో దేశం సుభిక్షం

**- బీజేపీ ప్రభుత్వానికి ఆయుధాలపై ఉన్న శ్రద్ధ పాలనపై లేదు - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షోభంలో ఉందని చింతామోహన్ విమర్శ**




**విశాఖపట్నం, మార్చి 12, మేజర్‌న్యూస్:** జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు కాంగ్రెస్ పార్టీ పాలనలో దేశంలో సంక్షేమ పాలన కొనసాగిందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతామోహన్ పేర్కొన్నారు. గురువారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పాలన ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో గుర్తింపు పొందిందని ఆయన తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండేదన్నారు. దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారం కంటే ఆయుధాల కొనుగోలుపై ఎక్కువ శ్రద్ధ ఉందని ఆయన విమర్శించారు. అభివృద్ధి అంటే కేవలం ఆయుధాలు కొనుగోలు చేయడం కాదని, ప్రజలకు ఉపాధి, విద్య, వైద్యం, సంక్షేమ కార్యక్రమాలు అందించడం ముఖ్యమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం పలు సమస్యలతో సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని చెప్పారు.దేశ అభివృద్ధి ప్రజా సంక్షేమంతోనే సాధ్యమని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని చింతామోహన్ అన్నారు.



తెలంగాణ రాష్ట్ర. గద్దర్. సినీ అవార్డ్స్ లో భాగంగా తండేల్ చిత్రంలో హీరోగా నటించి నా మా మత్స్యకార. బిడ్డ. అక్కినేని నాగచైతన్యకు ఉత్తమ నటుడు అవార్డు ప్రకటించినందుకు. ఈరోజు అక్కినేని వంశభిమానులు. మరియు మత్యకార పెద్దల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది జాలారి ఎండాడ. మత్స్యకార గ్రామంలో ఉత్తరాంధ్ర అక్కినేని అధ్యక్షులు మీసాల రాము గారు మత్స్యకార నాయకులు తెడ్డు గురునాథ్. ఉమ్మడి కళ్యాణ్.దాసు శంకర్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఐక్యూ జెడ్11ఎక్స్ ఆవిష్కరణ

**విశాఖపట్నం, మార్చి 12, మేజర్‌న్యూస్:** హై-పర్‌ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ భారత్‌లో ఐక్యూ జెడ్11ఎక్స్ను ఆవిష్కరించింది. చదువు, వినోదం, తమ లక్ష్యాలను సమతుల్యం చేసుకునే విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ ఫోన్, సెగ్మెంట్‌లో ముందంజలో ఉన్న బ్యాటరీ, శక్తివంతమైన ప్రాసెసింగ్ సామర్థ్యాలు, సాఫీగా మల్టీటాస్కింగ్ చేయడానికి అనువైన పనితీరుతో పాటు మెరుగైన దృఢత్వాన్ని అందిస్తుంది. ఈ రోజుల్లో విద్యార్థుల వేగవంతమైన జీవనశైలికి అనుగుణంగా రూపొందించిన ఈ డివైస్, రోజంతా వారికి ఉత్పాదకత, వినోదం, కనెక్టివిటీని అందిస్తుంది. ఐక్యూ జెడ్-సిరీస్‌ను మరింత బలపరిచే ఈ సెగ్మెంట్‌లో అత్యంత వేగవంతమైన స్మార్ట్‌ఫోన్ అయిన ఐక్యూ జెడ్11ఎక్స్ మీడియా టెక్ డైమన్సిటీ 7400-టర్బో ప్రాసెసర్‌తో పని చేస్తుంది. ఇది అనుటుటులో 10 లక్షలకు పైగా స్కోర్ సాధిస్తుంది.